సంపుటి-1, సంచిక-3
15వ శాసనసభ
12వ సమావేశము

వెల : రూ.17-00
ఫిబ్రవరి 7, 2024
బుధవారం
(శక సంవత్సరము-1945
పుష్య బహుళ-12)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు
ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

విషయసూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ.9.00గం.లకు) (COMMENCEMENT OF THE HOUSE)	.....	1
2.	సభా సమక్షంలో ఉంచిన పత్రాలు (PAPERS LAID ON THE TABLE)	.....	1 – 3
3.	ప్రభుత్వ బిల్లులు (GOVERNMENT BILLS)	.....	3 – 10
4.	ప్రతిపక్ష పార్టీ సభ్యుల సస్పెన్షన్ (SUSPENSION OF OPPOSITION PARTY MEMBERS)	.....	10 – 12
5.	శూన్య గంట (ZERO HOUR)	.....	12 – 31
6.	2024-2025 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు) (ఓట్ ఆన్ అకౌంటు) సమర్పణ (PRESENTATION OF ANNUAL FINANCIAL STATEMENT (BUDGET)(VOTE ON ACCOUNT) FOR 2024-2025)	.....	31 – 71
7.	సభ వాయిదా (మ.01.05గం.లకు) (ADJOURNMENT OF THE HOUSE)	.....	71

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రిసైడింగ్ ఆఫీసర్స్

గౌరవ సభాపతి	:	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	:	శ్రీ కోలగట్ల వీరభద్ర స్వామి

శాసనమండలి సచివాలయ అధికారులు

సెక్రటరీ జనరల్	:	డా.పి.పి.కె.రామాచార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎం.విజయరాజు
		శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీ కె.రాజ కుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి కె.భారతి
		శ్రీమతి డి.విజయ కుమారి
		శ్రీమతి జి.భారతలక్ష్మి
		శ్రీ ఆర్.శ్రీనివాసరావు
		శ్రీమతి వై.వి.రజని
		శ్రీ వి.విశ్వనాధం
		శ్రీ ఎం.ఈశ్వరరావు
		శ్రీమతి ఎన్.ఇందిరా కుమారి
		శ్రీ డి.వి.రమణయ్య
		శ్రీ వి.బిక్షం
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ బబ్బూరి వెంకటకృష్ణ

***

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

బుధవారం, ఫిబ్రవరి 7, 2024

(సభ ఉదయం 09.00గం. లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

****

శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) (రాజమండ్రి గ్రామీణం): (మైకు లేకుండా) అధ్యక్షా, సభలో మీ పార్టీ పని అయిపోయింది.

వాయిదా తీర్మానం:

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరల గురించి శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి తదితరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి (DR.DOLA SRIBALA VEERANJANEYA SWAMY)(కొండేపి): (మైకు లేకుండా) అధ్యక్షా, సభ వాయిదా తీర్మానాన్ని తిరస్కరించకుండా చర్చ జరపవలసిందిగా కోరుతున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు తమ స్థానాల నుంచి ప్లకార్డులను తీసుకొని పోడియం వద్దకు వచ్చారు)

సభా సమక్షంలో ఉంచిన పత్రాలు (PAPERS LAID ON THE TABLE)

MR.SPEAKER: All Papers in the Agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID:

1. Dr. Peddireddi Ramachandra Reddy, Minster for Energy, Forest, Environment, Science & Technology, Mines and Geology to lay on the Table of the House the Copies of following Annual Reports, as required under section 395 of the Companies Act, 2013:

    a. 23rd Annual Report of Eastern Power Distribution Company of Andhra Pradesh Limited for the Year 2022-2023.

    b. 23rd Annual Report of Andhra Pradesh Power Finance Corporation Limited for the Year 2022-2023.

    c. Annual Report of Andhra Pradesh Power Generation Corporation Limited for the Year 2022-2023.

d. Annual Report of Andhra Pradesh Power Development Company Limited for the Year 2022-2023.

e. 23rd Annual Report of Southern Power Distribution Company of Andhra Pradesh Limited for the Year 2022-2023.

f. 4th, 5th, 6th & 7th Annual Reports of Andhra Pradesh State Energy Efficiency Development Corporation Limited for the Years 2019-20, 2020-21, 2021-22 & 2022-23.

g. 4th Annual Report of Andhra Pradesh Central Power Distribution Corporation Limited for the Year 2022-2023.

2. Dr. Peddireddi Ramachandra Reddy, Minister for Energy, Forest, Environment, Science & Technology, Mines and Geology to lay on the Table of the House the copies of Notifications issued in G.O.Rt.No.110, Energy (OP.A3) Department, dated 26.10.2023, G.O.Rt.No.12, Engery (OP.A3) Department, dated 29.01.2024, as required under section 2(2) of the Andhra Pradesh Essential Services Maintenance Act, 1971.

3. Sri Gudivada Amarnath, Minister for Industries, Infrastructure, Investment & Commerce & Information Technology to lay on the Table of the House the copies of the following reports:

a. 42nd, 43rd, 44th, 45th , 46th, 47th & 48th Annual Reports of Andhra Pradesh Industrial Infrastructure Corporation Limited for the Years 2014-2015, 2015-2016, 2016-2017, 2017-2018, 2018-2019, 2019-2020 & 2020-2021, along with reasons for delay, as required under sections 394 and 395 of the Companies Act, 2013.

b. 49th Annual Report of Andhra Pradesh Trade Promotion Corporation Limited for the Year 2017-2018 along with reasons for delay, as required under section 394(1) of the Companies Act, 2013.

c. 33rd and 34th Annual Reports of Andhra Pradesh Technology Services Limited for the Year 2018-2019 & 2019-2020, as required under section 395 of the Companies Act, 2013.

d. Audit Report on the Accounts of Andhra Pradesh State Financial Corporation for the year 2021-2022, as required under section 37 of the State Financial Corporation Act, 1951.

4. Sri Peedika Rajanna Dora, Deputy Chief Minister (Tribal Welfare) to lay on the table of the House the copies of 15th, 16th, 17th, 18th, 19th & 20th Annual Reports of Andhra Pradesh Tribal Power Company Limited for the years 2016-2017, 2017-2018, 2018-2019, 2019-2020, 2020-2021 & 2021-2022, along with reasons for delay, as required under section 394 of the Companies Act, 2013.

5. Smt. K.V. Usha Shricharan, Minister for Women, Children, Differently Abled and Senior Citizens Welfare to lay on the Table of the House a copy of the Notification issued in G.O.Ms.No.13, Women, Children, Differently Abled and Senior Citizens (Prog.II) Department, dated 19.04.2023, as required under section 101(3) of the Rights of Persons with Disabilities Act, 2016.

6. Dr.Audimulapu Suresh, Minister for Minicipal Administration & Urban Development to lay on the Table of the House the copies of 7th and 8th Annual Reports of the Andhra Pradesh Metro Rail Corporation Limited for the Year 2021-2022 & 2022-2023, as required under section 395 of the Companies Act, 2013.

7. Sri Dadisetti Raja, Minister for Roads & Buildings to lay on the Table of the House a copy of 26th Annual Report of Andhra Pradesh Road Development Corporation for the Year 2021-2022, as required under section 39(4) of the Andhra Pradesh Road Development Corporation Act, 1998.

ప్రభుత్వ బిల్లులు (GOVERNMENT BILLS)

1. ANDHRA PRADESH (REGULATION OF APPOINTMENTS TO PUBLIC SERVICES AND RATIONALIZATION OF STAFF PATTERN AND PAY STRUCTURE) (AMENDMENT) BILL, 2023

MR SPEAKER: I Shall now request the Minister for Finance, Planning, Commercial Taxes to move the motion for leave to introduce the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2024.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING): I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2024.

MR SPEAKER: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh (Regulation of Appointment to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2024 be introduced."

Those who are for the motion, please say 'Aye'

Those who were against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried, and the Bill is Introduced.

MR. SPEAKER: I shall now request the Minister for Finance, Planning and Commercial Taxes to move the motion for taking into consideration about Andhra

Pradesh (Regulation of appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2024.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING): I beg to move:

"That the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2024 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, the Minister shall explain the salient features of the Bill.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, గతంలో వివిధ సందర్భాల్లో ఎన్నో ప్రభుత్వ విభాగాల్లో కాంట్రాక్ట్ బేసిస్ మీద లేదా ఇతర మార్గాలలో రెగ్యులర్ ఉద్యోగులను కాకుండా ఇతరులను గవర్నమెంట్ సర్వీసుకు తీసుకొని, రెండు సందర్భాల్లో వారిని రెగ్యులర్ ఉద్యోగులుగా పరిగణించారు. ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేసినప్పుడు కోర్టు నియమాలను, నిబంధనలను పాటించడం జరిగింది. ఎప్పుడైతే రెగ్యులరైజేషన్ జరిగిందో ఏ సర్వీసు అయితే అంతకు ముందు ఆ ఉద్యోగికి ప్రభుత్వం ఇవ్వడం జరిగిందో ఆ సర్వీసును కోర్టు రూల్ ప్రకారం they cannot be considered as permanent service కాబట్టి దానికి సంబంధించిన పెన్షన్ బెనిఫిట్స్, ఇతర బెనిఫిట్స్ retrospective effectగా తీసుకోడానికి వీలుపడదని కోర్టు నిబంధనలు ఉన్నాయి ఈ బిల్లు ద్వారా ఈ Amendment తీసుకురావడం జరిగింది.

MR.SPEAKER: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2024 be taken into consideration."

Those who are for the motion, please say 'Aye'

Those who were against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried, and the Bill is Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clause 2, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clause 2, Clause 1, Enacting Formula and Long Title

Please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it,

The motion is carried and Clause 2, Clause 1, Enacting Formula and Long Title form part of the Bill".

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning and Commercial Taxes to move the motion for passing the Bill.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING): I beg to move:

"That the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2024 be passed."

MR.SPEAKER: Motion moved**.** The question is:

"That the Andhra Pradesh (Regulation of Appointments to Public Services and Rationalisation of Staff Pattern and Pay Structure) (Amendment) Bill, 2024 be passed."

Those who are for the motion, please say 'Aye'

Those who were against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried, and the Bill is Passed.

(కౌలు రైతులను మరచిపోయిన ప్రభుత్వం నశించాలి, పోలవరం కట్టలేని అసమర్థ ప్రభుత్వం నశించాలి, రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి, వ్యవసాయ యాంత్రీకరణ మరచిపోయిన ప్రభుత్వం నశించాలి, రైతులను దగా చేసిన ప్రభుత్వం నశించాలి, ఇన్‌పుట్ సబ్సిడీ మరచిపోయిన ప్రభుత్వం నశించాలి, క్రాప్ ఇన్సూరెన్స్ మరచిపోయిన ప్రభుత్వం నశించాలి, కాలువల్లో మట్టితీయలేని ప్రభుత్వం నశించాలి, ధాన్యం కోనుగోలు చేయని ప్రభుత్వం నశించాలి, ఆక్వా రంగానికి సంబంధించిన రైతులకు రూపాయిన్నరకే ఒక యూనిట్ కరెంటు సబ్సిడీని ఎత్తివేసిన ప్రభుత్వం నశించాలి, బై బై జగన్ అంటు ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు పోడియం మీదకు వెళ్లి నిలబడి నిరసన చేస్తూ సభకు అంతాయం కలిగించారు)

ఉ.9.10

(కౌలు రైతులను మరచిపోయిన ప్రభుత్వం నశించాలి, పోలవరం కట్టలేని అసమర్థ ప్రభుత్వం నశించాలి, రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి, వ్యవసాయ యాంత్రీకరణ మరచిపోయిన ప్రభుత్వం నశించాలి, రైతులను దగా చేసిన ప్రభుత్వం నశించాలి, ఇన్‌పుట్ సబ్సిడీ మరచిపోయిన ప్రభుత్వం నశించాలి, క్రాప్ ఇన్సూరెన్స్ మరచిపోయిన ప్రభుత్వం నశించాలి, కాలువల్లో మట్టితీయలేని ప్రభుత్వం నశించాలి, ధాన్యం కొనుగోలు చేయని ప్రభుత్వం నశించాలి, ఆక్వా రైతులకు రూపాయిన్నరకే ఒక

యూనిట్ కరెంటు సబ్సిడీ ఎత్తివేసిన ప్రభుత్వం నశించాలి అని తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్ద నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

2. **THE RAJIV GANDHI UNIVERISTY OF KNOWLEDGE TECHNOLOGIES (AMENDMENT) BILL, 2024.**

MR SPEAKER: I request the Minister for Education to move the motion for leave to introduce The Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2024.

SRI BOTCHA SATYANARAYA(MINISTER FOR EDUCATION): Hon'ble Speaker Sir, I beg to move to introduce The Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2024.

MR SPEAKER: Motion moved. Now the question is:

"That the Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2024 be introduced."

Those who are for the motion, please say 'Aye'

Those who were against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried, and the Bill is Introduced.

MR. SPEAKER: I request the Minister for Education to move the motion for taking into consideration of The Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2024.

SRI BOTCHA SATYANARAYA (MINISTER FOR EDUCATION): Hon'ble Speaker Sir, I move that The Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2024 to be taken into consideration.

MR.SPEAKER: Motion moved. I request the Minister for Education to explain the salient features of the Bill.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులకు IIIT లో విద్య కలగా మిగలకూడదనే ఉద్దేశంతో ఆనాటి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు ఈ యూనివర్సిటీలను ఉమ్మడి రాష్ట్రంలో నెలకొల్పడం జరిగింది. దేశవ్యాప్తంగా IIIT యూనివర్సిటీలు ఏ విధంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయో అదే విధంగా మన ఆంధ్ర రాష్ట్రంలోని IIIT యూనివర్సిటీలకు ఇప్పటివరకు మంచి ప్రాధాన్యత ఉంది.

గ్రామీణ ప్రాంతాల్లో పదో తరగతిలో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు సీట్లు కేటాయించడం జరుగుతుంది. రాష్ట్రంలో నాలుగు క్యాంపస్‌లున్నాయి. నూజీవీడు, ఆర్.కె.వ్యాలీ, ఒంగోలు, శ్రీకాకుళంలలో నాలుగు క్యాంపస్‌లున్నాయి. ఒక్కొక్క క్యాంపస్‌లో 6000 మంది

విద్యార్థులుంటారు. మొత్తం 24,000 మంది విద్యార్థులతో ఈ క్యాంపస్‌లు నడుస్తున్నాయి. ఈ బిల్లులో ఛాన్సలర్, వైస్‌ఛాన్సలర్, రిజిస్ట్రార్ల నియామకాల్లో ఉన్న నిబంధనలను మార్చాం. గతంలో ఛాన్సలర్‌ని సెర్చ్ కమిటీ ద్వారా అపాయింట్ చేశాము. గౌరవ ముఖ్యమంత్రి గారే ఈ యూనివర్సిటీలకు ఛాన్సలర్‌గా ఉండాలనేది ఇందులో ప్రధానమైన భూమిక. దీనిని ఈ విధంగా మార్పు చేస్తున్నాం. వైస్‌ఛాన్సలర్, రిజిస్ట్రార్‌లని ఈ చట్టంలోని నిబంధనల ప్రకారం సెర్చ్ కమిటీ ద్వారా నియమిస్తామని తమరి ద్వారా గౌరవ సభకి తెలియచేస్తున్నాను. ఇది ప్రాధాన్యత కలిగిన బిల్లు కాబట్టి దీనిని ఆమోదించాలని కోరుతున్నాను.

MR.SPEAKER: Now the question is:

“That The Rajiv Gandhi University of Knowledge Technologies (Amendment) Bill, 2024 be taken into consideration.

Those who are for the motion, please say ‘Aye’

Those who were against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried, and the Bill is Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 to 28, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

Those who are for Clauses 2, Clause 1, Enacting Formula and Long Title

Please say ‘Aye’

Those who are against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it,

The motion is carried and Clauses 2 to 28, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill”.

MR.SPEAKER: I shall now request the Minister for Education to move the motion for passing the Bill.

SRI BOTCHA SATYANARAYANA (MINISTER FOR EDUCATION): Hon’ble Speaker Sir, I beg to move that the bill be passed.

MR.SPEAKER: The question is that the Bill be passed.

Those who are for the motion, please say ‘Aye’

Those who were against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried, and the Bill is Passed.

3. THE ANDHRA PRADESH ASSIGNED LANDS (PROHIBITION OF TRANSFERS)(AMENDMENT) BILL, 2024

MR.SPEAKER: I request the Minister for Revenue, Registrations & Stamps to move the motion for leave to introduce the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2024.

SRI DHARMANA PRASADARAO (MINISTER FOR REVENUE, REGISTRATION & STAMPS): Sir, I beg to move for leave to introduce The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill. 2024.

MR.SPEAKER: The Question is that The Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2024 be introduced.

Those who are for the motion, please say 'Aye'

Those who were against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried, and the Bill is Introduced.

MR.SPEAKER: I request the Minister for Revenue, Registrations & Stamps to move the motion for taking into consideration of the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2024.

SRI DHARMANA PRASADARAO (MINISTER FOR REVENUE, REGISTRATION & STAMPS): Sir, I beg to move that the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2024 be taken into consideration.

MR.SPEAKER: Motion moved. I request the Minister for Education to explain the salient features of the Bill.

శ్రీ ధర్మాన ప్రసాదరావు (SRI DHARMANA PRASADARAO): అధ్యక్షా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక చట్టం ఉండేది. ప్రిన్సిపల్ యాక్ట్ 1977లో అమలులోకి వచ్చింది. భూమిలేని నిరుపేదలకు ఇచ్చిన ప్రభుత్వ భూమిని అమ్ముకోడానికి గానీ, బదిలీ చేయడానికి గానీ వీలు లేకుండా దానిమీద నిషేధం ఉండేది. దానిని Prohibition of Transfer Act అంటాము. రాష్ట్రం విడిపోయిన తరవాత ఈ రాష్ట్రంలో ఇళ్లులేని నిరుపేదలందర్నీ గుర్తించి 32 లక్షల ఇళ్ల స్థలాలను మనం పేదవారికి ఇచ్చాం. గడచిన కాలంలో కొన్ని ప్రభుత్వాలు కొద్దో గొప్పో ఇళ్లస్థలాలు సమకూర్చినా ప్రభుత్వ భూమి మాత్రమే ఇచ్చే సందర్భం ఉండేది. కానీ ఈ ప్రభుత్వం 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలివ్వడానికి పెద్దయెత్తున బడ్జెట్ కేటాయించి రైతుల వద్దనుంచి భూమిని సేకరించి వాళ్ళందరికీ లేఔట్లు వేసి ఇళ్ల స్థలాలివ్వడం జరిగింది.

ఉ.9.20

అయితే, ఈ చట్టం ద్వారా అమ్ముకోవడానికి అవకాశం లేదు. అంతకుముందు మా ప్రభుత్వం తీసుకువచ్చిన అమెండ్‌మెంట్ ద్వారా 20 సంవత్సరాల తరవాత అమ్ముకునే హక్కు ఇచ్చినప్పటికీ,

ప్రస్తుత పరిస్థితులకు తగ్గట్టుగా 10 సంవత్సరాలకే అమ్ముకునే హక్కు ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించినందున ఈ చట్ట సవరణ అవసరమైంది. లబ్ధిదారునికి ఇంటిస్థలం పట్టా లభించి, నిర్మాణం పూర్తయిన 10 సంవత్సరాల తరవాత అతనికి salable rights వస్తాయి. అతను ఎవరికైనా ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు. మన రాష్ట్రంలో మహిళలకు ఇళ్ల స్థలాలు ఇచ్చాము. మహిళలను శక్తిమంతులను చేయాలని, కుటుంబంలో మహిళ శక్తిమంతంగా చేయడం ద్వారా కుటుంబాన్ని నాయకురాలిగా అభివృద్ధి చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అవసరమనే సిద్ధాంతంతో ఈ ప్రభుత్వం మహిళలకు పెద్ద ఎత్తున ఇళ్ల స్థలాలను ఇచ్చింది. నేను ఈ శాసనసభ ద్వారా రాష్ట్రంలో ఇళ్ల స్థలాలు పొందిన మహిళలందరికీ అప్పీలు చేస్తున్నాను. ఈ ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మహిళల పేరుమీదనే ఇచ్చింది. వారిని కుటుంబంలో శక్తిమంతులుగా చేసే ప్రక్రియలో భాగంగా ఈ చట్టాన్ని సవరించి 10 సంవత్సరాలకు alienable rights ఇచ్చాము. మహిళలు ఈ స్థలాలను, ఇంటిని జాగ్రత్తగా ఉంచుకుని అభివృద్ధి చెందాలని ఈ ప్రభుత్వం భావిస్తున్నది. జగన్మోహన్‌రెడ్డి గారి ఆశలను, ఆశయాలను నెరవేర్చేందుకు మహిళలు కృషిచేయాలని కోరుతూ, వారికి చట్ట ప్రయోజనం పూర్తిగా సమకూరుతుందని, ఆస్తిపరులుగా మారతారని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

MR.SPEAKER: The question is that the Andhra Pradesh Assigned Lands (Prohibition of Transfers) (Amendment) Bill, 2024 be taken into consideration.

Those who are for the motion, please say ‘Aye’

Those who were against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

The motion is carried, and the Bill is Considered

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are no amendments to Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

“Those who are for Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title”

Those who are for the motion, please say ‘Aye’

Those who were against, please say ‘No’

‘Ayes’ have it, ‘Ayes’ have it

Clauses 2 and 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Revenue, Registrations & Stamps to move the motion for passing the Bill.

SRI DHARMANA PRASADA RAO (MINISTER FOR REVENUE, REGISTRATION & STAMPS): Sir, I beg to move the Bill be passed.

MR.SPEAKER: The question is that the Bill be passed.

Those who are for the motion, please say 'Aye'

Those who were against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried, and the Bill is Passed.

(రైతు వ్యతిరేక ప్రభుత్వం – బై బై జగన్, పోలవరం కట్టలేని ప్రభుత్వం – బై బై జగన్, క్రాప్ ఇన్సూరెన్స్ మరిచిపోయిన ప్రభుత్వం , ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేని ప్రభుత్వం, వ్యవసాయ యాంత్రీకరణ ఇవ్వని ప్రభుత్వం, ధాన్యం కొనలేని ప్రభుత్వం, ఆక్వా రైతులకు కరెంటు సబ్సిడీ ఎత్తేసిన ప్రభుత్వం, కాల్వల్లో పూడికతీయని ప్రభుత్వం– బై బై జగన్ అంటూ పోడియం మీద ఉన్న ప్రతిపక్ష పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ప్రతిపక్షపార్టీ వారు సభలో కొత్త విధానాన్ని సృష్టించారు. 2004లో అధికారం కోల్పోయిన తరవాత అప్పటినుండి తెలుగుదేశం పార్టీ ప్రతిరోజు వాయిదా తీర్మానం పేరుతో ఈ విధంగా చేస్తున్నారు. అసలు వాయిదా తీర్మానం ప్రొవిజన్ ఎందుకు ఇస్తారు? ప్రతిరోజు కేవలం సభను జరగనివ్వకుండా చేయాలనేది వారి వ్యూహం. అందరూ టి.వి.లద్వారా ప్రజలకు కనబడాలని చీప్ మెథడ్స్ చేస్తున్నారు. పేపర్లు చింపి వేస్తున్నారు. Unruly cheap methods. పక్క రాష్ట్రాలనుండి చూసి నేర్చుకోవాలి. అక్కడ ప్రతిపక్షం వారు ఏవిధంగా బిహేవ్ చేస్తున్నారు, ఎంత బాధ్యతగా వ్యవహరిస్తున్నారో చూడాలి. కేవలం సభ జరగకుండా చేయాలనేది వారి ఉద్దేశం. తద్వారా వారు చేతిలో పట్టుకున్న ప్లకార్డుల ద్వారా టి.వి.లలో టెలికాస్ట్ జరిగి ప్రజలకు సందేశం పంపాలని ప్రయత్నం చేస్తున్నారు. సభ ఏవిధంగా జరుగుతోందో కూడా ప్రజలు చూస్తున్నారు. అందులోనూ కాపీ కొట్టడమనేది ప్రతిపక్షపార్టీ వారి కాపీరైట్ అయిపోయింది. బైబై బాబు అనే ఒక స్లోగన్ మొదలుపెట్టారు. అదీ కాపీనే. బయట పాంప్లెట్స్ పట్టుకుని తిరుగుతున్నారు. అవి కూడా కాపీనే. పక్కరాష్ట్రం నుండి రెండు స్కీములు, ఈ రాష్ట్రం నుండి రెండు స్కీములు కాపీ కొట్టారు. కాపీ కొట్టడం వాళ్ల పేటెంట్ రైట్ అయిపోయింది. బాధాకరమేమంటే వారిలో కొంతమందిని బలవంతంగా పైకి ఎక్కిస్తున్నారు. కింద ఉన్నవారిని కూడా వస్తావా లేదా అని పోడియం పైకి లాగుతున్నారు. మేము గమనిస్తూనే ఉన్నాము. ముఖ్యమైన బడ్జెట్ సెషన్ కాబట్టి ఈవిధమైన అంతరాయాలు కలిగితే ప్రజలకు మంచిది కాదు.

ప్రతిపక్ష పార్టీ సభ్యుల సస్పెన్షన్ (SUSPENSION OF OPPOSITION PARTY MEMBERS)

MR.SPEAKER: Minister garu, please move the motion.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES, LEGISLATIVE AFFAIRS, SKILL DEVELOPMENT & TRAINING): Sir, with your permission, I beg to move:

"That Under Sub Rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following

Members may be suspended from the service of the House for today i.e. 7th February, 2024".

1) Dr. Bendalam Ashok
2) Sri Nandamuri Balakrishna
3) Sri Gorantla Butchaiah Chowdary
4) Sri Nimmakayala China Rajappa
5) Sri P.G.V.R.Naidu (Gana Babu)
6) Dr. Nimmala Ramanaidu
7) Sri Velagapudi Ramakrishna Babu
8) Sri Mantena Ramaraju
9) Sri Yeluri Sambasiva Rao
10) Dr. Dola SriBala Veeranjaneya Swamy
11) Sri K. Atchannaidu

MR.SPEAKER: Motion moved. Now, the question is.

"That Under Sub Rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following Members may be suspended from the service of the House for today i.e. 7th February, 2024"

1) Dr. Bendalam Ashok
2) Sri Nandamuri Balakrishna
3) Sri Gorantla Butchaiah Chowdary
4) Sri Nimmakayala China Rajappa
5) Sri P.G.V.R.Naidu (Gana Babu)
6) Dr. Nimmala Ramanaidu
7) Sri Velagapudi Ramakrishna Babu
8) Sri Mantena Ramaraju
9) Sri Yeluri Sambasiva Rao
10) Dr. Dola SriBala Veeranjaneya Swamy
11) Sri K. Atchannaidu

Those who are for the motion, please say 'Aye'

Those who are against, please say 'No'

'Ayes' have it, 'Ayes' have it

The motion is carried and the Members are suspended from the Service of the House for today i.e. 7th February, 2024.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు వయసులో పెద్దవారు, అనుభవం ఉన్న వ్యక్తి ఈవిధంగా తమ పక్కన కూర్చుని అరుస్తూ, పేపర్లు పట్టుకుని కూర్చుంటే నాకే బాధగా ఉన్నది. నిమ్మకాయల చినరాజప్ప గారు మాజీ డెప్యూటీ చీఫ్ మినిస్టర్. హోం మంత్రిగా గతంలో పనిచేశారు. వారికి ఇష్టం లేకున్నా పైకి లాగుతారు. గణ వెంకటరెడ్డి నాయుడుగారు కూడా కిందనే ఉన్నారు. ఆయన్ని పైకి లాగుతున్నారు.

(రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలి, ఆక్వా రైతులకు కరెంటు సబ్సిడీని ఎత్తేసిన ప్రభుత్వం డౌన్ డౌన్, పోలవరం కట్టలేని ప్రభుత్వం డౌన్ డౌన్, ధాన్యం కొనుగోలు చేయని ప్రభుత్వం–డౌన్ డౌన్, క్రాప్ ఇన్సూరెన్స్ మరచిపోయిన ప్రభుత్వం–డౌన్ డౌన్, రైతు దగా ప్రభుత్వం నశించాలి, కాల్వలకు, లాకులకు పూడిక, మరమ్మత్తులు చేయించని ప్రభుత్వం డౌన్, డౌన్, కొట్టుకుపోయిన గేట్లు కూడా పెట్టలేని ప్రభుత్వం డౌన్–డౌన్ అంటూ పోడియం మీద ఉన్న సభ్యులు నినాదాలు చేయసాగారు, గౌరవ సభాపతిపై పేపర్లు చింపి వేశారు)

శూన్య గంట (ZERO HOUR):

MR.SPEAKER: Now, zero hour.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు సభనుండి బయటకు వెళ్లారు)

శ్రీమతి విశ్వాసరాయి కళావతి (SMT.VISWASARAYI KALAVATHI) (పాలకొండ): అధ్యక్షా ధన్యవాదాలు. నా నియోజకవర్గంలో రైతులు పూర్తిగా పంటల మీద ఆధారపడి ఉన్నాము. ముఖ్యంగా భామిని మండలం, సీతంపేట మండలంలోని రైతులు పూర్తిగా మైనర్ ఇరిగేషన్ మీద ఆధారపడి ఉన్నారు.

ఉ.9.30

తమరు ఈసారి బడ్జెట్‌లో చిన్న సన్న కారు రైతుల కోసం మైనర్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ద్వారా కొంత మేరకు నిధులు కేటాయింపులు జరిపించి నా నియోజకవర్గ రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. తద్వారా రైతులు పంటలు పండించుకునేందుకు అవకాశం కలుగుతుంది. అదే విధంగా నియోజకవర్గ పరిధిలో ముఖ్యంగా రోడ్లు, కల్వర్టులు, స్లాబ్ కల్వర్టులు, చెరువులు అనేకం ఉన్నాయి. వాటిని నింపుకునే విధంగా స్లూయిస్‌లు, ఓపెన్ ఛానల్స్‌ను ఆధునీకరించుకోవడానికి అవసరమైన నిధులు మైనర్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ద్వారా కేటాయింపులు జరపాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తద్వారా రైతులకు న్యాయం జరుగుతుందని నేను భావిస్తున్నాను.

నా నియోజకవర్గంలోని సీతంపేట మండలంలో పూర్తిగా గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి. అక్కడ పంటలు పండించుకునే గిరిజన కుటుంబాలకు ఉపాధి హామీ పథకం క్రింద పని కల్పించాలి. తద్వారా జీడి, మామిడి మొక్కల నర్సరీల్లో ఉపాధి హామీ పథకం క్రింద పనులు చేసుకునేందుకు అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను. అలాగే గిరిజన ప్రాంతాల్లో ఉండే రోడ్లకు ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్‌ను ఉపాధి హామీ పథకం ద్వారా పనిని కల్పించి ఆయా ప్రాంతాల్లో పంటలకు అనుసంధానించే విధంగా ఉపాధి హామీ పథకాన్ని అమలుచేయాలి. ముఖ్యంగా రోడ్డు సౌకర్యాన్ని మెరుగుపర్చి, కల్వర్టులకు అవసరమైన స్లాబ్, ప్రొటెక్షన్ వాల్ నిర్మించేందుకు అవసరమైన నిధులు కేటాయించి గిరిజన రైతాంగాన్ని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, నా నియోజకవర్గంలో రెండు వేలకు పైగా మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్ ఉన్నాయి. వాటిని ఉపాధి హామీ పథకం క్రింద లేదా మైనర్ ఇరిగేషన్ క్రిందైనా నిధులు కేటాయిస్తే మా ప్రాంత గిరిజన రైతాంగానికి న్యాయం జరుగుతుందని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నాలుగు మాసాల పాటు పంటలకు నీళ్లు అందిస్తే తద్వారా రైతాంగంతో పాటు పాడి పశువులకు నీటి లభ్యత ఉంటుంది. మా ప్రాంతంలో గ్రౌండ్ వాటర్ లెవెల్ పెరిగే అవకాశం కూడా ఉంటుంది. మైనర్ ఇరిగేషన్ ట్యాంక్స్ మరమ్మత్తులు పూర్తైతే మా ప్రాంతానికి అన్ని విధాలుగా దోహదపడుతుందనే విషయాన్ని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నా నియోజకవర్గంలోని భామిని మండలంలో గత సంవత్సరంలో పంటలు పండినప్పటికీ చివరి పంటకు నీళ్లు అందించని కారణంగా పంట నష్టం జరిగింది. అందు నిమిత్తం భామిని మండలాన్ని కరవు మండలంగా ప్రకటించమని ఆ ప్రాంత రైతాంగం ప్రభుత్వాన్ని కోరింది. అందుకు కారణం డైరెక్ట్‌గా వంశధార కాలువ నిర్మాణం జరుగుతుండటంతోపాటు మా ప్రాంతంలోని తోటపల్లి ఆధునీకరణ పనుల నిమిత్తం నిర్మాణాలు జరుగుతున్నాయి. కానీ పిల్లకాలువల ఆధునీకరణ కోసం మైనర్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ ద్వారా రానున్న బడ్జెట్‌లో కొంత నిధులు కేటాయిస్తే రైతాంగానికి ప్రయోజనం చేకూరుతుంది. తద్వారా చంపరకోట రిజర్వాయర్‌తో పాటు కొండవెలగడ రిజర్వాయర్ మాత్రమే కాకుండా అనేక లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద నిర్మాణ పనులు పూర్తిచేసుకోవచ్చు. ముఖ్యంగా భామిని మండలంలో వంద ఎకరాల విస్తీర్ణంలో చెరువులు కూడా ఉన్నాయి. వాటికి కూడా లిఫ్ట్ ఇరిగేషన్ సౌకర్యాన్ని కల్పించే నిమిత్తం ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తద్వారా మా ప్రాంత రైతాంగానికి ప్రయోజనం చేకూరుతుంది. అవకాశం కల్పించిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పెట్ల ఉమాశంకర గణేశ్ (SRI PETLA UMASANKAR GANESH) (నర్సీపట్నం): అధ్యక్షా, నర్సీపట్నం నియోజకవర్గానికి సంబంధించి నాతవరం మండలంలో తాండవ ఇరిగేషన్ ప్రాజెక్టు ఉంది. అయితే తాండవ ఇరిగేషన్ ప్రాజెక్టు ఉమ్మడి విశాఖపట్టణం జిల్లాలోనే భారీ నీటి ప్రాజెక్టుగా పేరుగాంచింది. తాండవ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా నర్సీపట్నం, పాయకరావుపేట, తుని, ప్రత్తిపాడు నియోజకవర్గాలలో సుమారు 51,465 ఎకరాలకు సాగునీరు అందుతుంది. కానీ జలాశయానికి చేరుకోవాలంటే నర్సీపట్నం నియోజకవర్గ కేంద్రం నుంచి తాండవ జంక్షన్ నుంచి చివరన ఉన్న జలాశయానికి మధ్య దూరం 16కిలోమీటర్లు ఉంది. ముఖ్యంగా తాండవ జంక్షన్ నుంచి నాతవరం గ్రామానికి ఉన్న 7 కిలోమీటర్ల రోడ్డును వేసేందుకు రహదారులు, భవనాల శాఖ ముందుకు వచ్చింది. కానీ నాతవరం గ్రామం నుంచి తాండవ రిజర్వాయర్ వరకు ఉన్న రోడ్డును కూడా రహదారులు, భవనాల శాఖ పరిధిలోకి తెచ్చే నిమిత్తం ఇరిగేషన్ శాఖాధికారులు గతంలో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపారు. కానీ, నేటివరకు రహదారులు, భవనాల శాఖాధికారులు దానిపై ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కావున నాతవరం నుంచి తాండవ జలాశయంవరకు ఉన్న 7 కిలోమీటర్ల దూరాన్ని

రహదారులు, భవనాల శాఖ పరిధిలోకి తెచ్చే విధంగా నిర్ణయం తీసుకోవలసిందిగా తమరి ద్వారా సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను. ప్రస్తుతం ఆ రోడ్డు పూర్తిగా పాడైపోయింది. అందుకే రహదారులు, భవనాల శాఖ ద్వారా ఆ రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టవలసిందిగా తమరి ద్వారా సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను. ఇప్పటికే ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ పరిధిలో మిగిలిపోయిన పనులు చాలా ఉన్నాయి. వాటితో పాటు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టవలసిందిగా తమరి ద్వారా గౌరవ ఇరిగేషన్ శాఖ మంత్రిని కోరుతున్నాను.

అలాగే ఏలేరు నుండి తాండవ కాలువకు ఎత్తిపోతల పథకం ద్వారా తాగునీరు, సాగునీరు అందించే నిమిత్తం గౌరవ ముఖ్యమంత్రి సుమారు ₹470కోట్లు ఇప్పటికే నిధులు మంజూరు చేశారు. టెండర్ ప్రక్రియ కూడా పూర్తైంది. ఆ ప్రాంతంలో ల్యాండ్ అక్విజిషన్ పనులు కూడా జరుగుతున్నాయి. దాన్ని త్వరితగతిన పూర్తిచేసి మా ప్రాంత ప్రజలకు సాగునీటిని, తాగునీటిని అందుబాటులో తీసుకువచ్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టవలసిందిగా తమరి ద్వారా గౌరవ ఇరిగేషన్ శాఖ మంత్రిని కోరుతున్నాను.

శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి (SRI KAKANI GOVARDHAN REDDY): గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియజేయడం జరుగుతుంది.

శ్రీమతి రెడ్డి శాంతి (SMT.REDDY SANTHI) (పాతపట్నం): అధ్యక్షా, ప్రజాస్వామ్యంలాంటి ఆలయంలో సహచర గౌరవ సభ్యులందరికీ ముందుగా ధన్యవాదాలు, నమస్కారాలు తెలియజేస్తున్నాను.

గత 75 సంవత్సరాలుగా శ్రీకాకుళం జిల్లాలోని పాతపట్నం నియోజకవర్గం ఆంధ్రా–ఒడిశా రాష్ట్రాల సరిహద్దులో ఉంది. 2011సంవత్సరం తలసరి ఆదాయం లెక్కల ప్రకారంగా ఆర్థిక పరిస్థితి, జీడీపీ గ్రోత్‌లో అత్యంత వెనుకబడిన నియోజకవర్గంగా పేరుగాంచడమే కాకుండా 175వ స్థానంలో పాతపట్నం నియోజకవర్గం ఉంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి పాలనలో గత ఐదేళ్లుగా ప్రతి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే దిశగా పయనిస్తున్నారు. శ్రీరామరాజ్యంగా జగన్మోహన్ రెడ్డి గారి పాలన ఉందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదు. వారు శ్రీరామచంద్రుడుగా రాష్ట్రంలోని ప్రతి మహిళను అత్యంత శక్తిమంతురాలిగా చేశారు. అంతేకాకుండా వారు ప్రతి రైతుకు భరోసా కల్పించారు. వారు రైతును రాజు చేసి, విద్యార్థులకు సంబంధించి విద్యా సంస్కరణలు తీసుకువచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుకునే విద్యార్థులను ప్రపంచస్థాయిలో చూపించాలనే తపనతో ముఖ్యమంత్రి గారు ముందుకు పోతున్నారు. అలాగే అన్ని సంఘాలకు, వర్గాలకు ఎటువంటి వివక్ష, పక్షపాతం లేకుండా జగన్మోహన్ రెడ్డిగారు ముఖ్యమంత్రిగా మంచి పరిపాలన చేస్తున్న సమయంలో పాతపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు జరుగుతున్నాయని తెలియజేస్తున్నాను. సుమారు ₹2వేల కోట్లకు పైబడి నిధులు మంజూరుచేసిన కారణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు

అమలు జరుగుతున్నాయి. అందుకుగాను జగనన్నకు మనస్ఫూర్తిగా ప్రజాస్వామ్య ఆలయంలో ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఈ సందర్భంగా మరో విషయాన్ని సభ దృష్టికి తీసుకురాదలిచాను. వంశధార ప్రాజెక్టు నిర్వాసితులకు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం చాలా అన్యాయం చేసింది. పరిహారం అడిగిన మహిళలను జుట్టుపట్టుకుని ఇళ్ళల్లో నుంచి బయటకు లాగారు. రైతులను లాఠీలతో రక్తం వచ్చేట్టుగా కొట్టారు. గత పాలకులు చాలా రకాలుగా నిర్వాసితులను హింసించారు. ఆ కాలంలో నష్టపరిహారం నిమిత్తం నిర్వాసితులకు ₹400కోట్ల పైచిలుకు నిధులు వచ్చినప్పటికీ అవినీతి, అక్రమాలకు పాల్పడి ఆ సొమ్ము దోచుకున్న ఘనత గత పాలకులకే దక్కుతుంది. జగనన్న తన సుదీర్ఘ పాదయాత్రలో వారి బాధలు చూశారు. ఆ కాలంలో ప్రతిపక్షనాయకుడి హోదాలో జగన్మోహన్ రెడ్డి గారు నిర్వాసితులను కలిసి వారికి హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తదుపరి అదనపు పరిహారం క్రింద ₹216.71కోట్లు అందించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి మనస్ఫూర్తిగా ప్రజాస్వామ్య ఆలయంలో ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు శ్రీకాకుళం జిల్లాను సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో వంశధార ప్రాజెక్టు క్రింద దాదాపు ₹175కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పూర్తిచేశారు. తద్వారా ఐదు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. అందుకుగాను ముఖ్యమంత్రి గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే పక్కనే ఉన్న పలాస నియోజకవర్గం, ఇచ్ఛాపురం నియోజకవర్గ ప్రజలు కిడ్నీ సమస్యలతో పిట్టల్లా రాలిపోతున్న తరుణంలో జగన్మోహన్ రెడ్డి గారు అక్కడి ప్రజలకు ధైర్యం నింపారు. మనుషుల ప్రాణం ఎంత విలువైనదో తెలిసిన వ్యక్తిగా ముఖ్యమంత్రి గారు ఉద్దానంలో జగనన్న కిడ్నీ ఆసుపత్రిని ఏర్పాటుచేశారు. ప్రజలకు ఎంతో ఉపయోగపడుతోందని తెలియజేస్తున్నాను. అదే విధంగా హీర మండలం రిజర్వాయర్ నుంచి మంచినీటిని సరఫరా చేసే నిమిత్తం ₹700కోట్లు ఖర్చు చేశారు. తద్వారా ఏడు మండలాల్లోని సుమారు 8 లక్షల మంది ప్రజలకు మంచినీటి సరఫరా జరుగుతోంది. అదే విధంగా మా నియోజకవర్గం పాతపట్నం పరిధిలోని ఎల్.ఎన్.పేట, హీర మండలం, కొత్తూరు, మెలియాపుట్టి ప్రాంత ప్రజలకు కూడా తాగునీటి సరఫరా నిమిత్తం ముఖ్యమంత్రి గారిని కోరగా వెంటనే స్పందించి జగన్మోహన్ రెడ్డి గారు ₹265కోట్లు తాగునీటి అవసరాల కోసం నిధులు కేటాయించి పనులు నిర్వహించినందుకు జగనన్నకు మనస్ఫూర్తిగా ఐదు మండలాల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఎప్పుడు లేని విధంగా పాతపట్నం మండలంలో కాగువాడ-రోమదల బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. గత 75 సంవత్సరాలుగా ప్రజలు కోరుతున్నప్పటికీ గత ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు. మండల కేంద్రానికి రావాలంటే ప్రజలు అనేక ఇబ్బందులు పడవలసి వచ్చేది. ప్రక్కనే ఉన్న పర్లాకిమిడి, ఒడిశా సరిహద్దు నుంచి ఆ బ్రిడ్జి మీదుగా పయనించవలసి వచ్చేది. కరోనా

మహమ్మారి సమయంలో కూడా ఆ బ్రిడ్జ్‌ను ఒడిశా ప్రభుత్వం పూర్తిగా సీజ్ చేసింది. ప్రజలు పడుతున్న తీవ్ర ఇబ్బందులను గమనించి జగన్మోహన్ రెడ్డి గారు ఆ బ్రిడ్జి నిర్మాణం నిమిత్తం ₹11కోట్లు మంజూరు చేసిన కారణంగా అక్కడ మంచి రోడ్ల నిర్మాణం పూర్తి అయింది. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా రికార్డ్ స్థాయిలో ఎనిమిది నెలల అనతి కాలంలో నిర్మాణం పూర్తిచేసిన కారణంగా సుమారు 30 గ్రామాలకు బ్రిడ్జి అనుసంధానమైందని తెలియజేసేందుకు సంతోషిస్తూ మనస్ఫూర్తిగా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అలాగే అత్యంత వెనుకబడిన మండలం కొత్తూరు. అక్కడ 132/33 కె.వి. విద్యుత్తు సబ్ స్టేషన్ ఏర్పాటు నిమిత్తం గౌరవ ముఖ్యమంత్రివర్యులు సుమారు ₹46కోట్లు మంజూరు చేశారు. ప్రక్కనే ఉన్న పాలకొండ నియోజకవర్గంలోని భామిని మండలం, గిరిజన ప్రాంతంలోని సీతంపేట మండలానికి కూడా విద్యుత్తు సరఫరాలో ఎటువంటి సమస్యలు లేకుండా చూశారు. తద్వారా గిరిజన, బడుగు, బలహీన వర్గాలు, జాతులు కూడా ప్రయోజనం పొందుతున్నారు. ముఖ్యంగా కరెంటు సదుపాయాన్ని కల్పించాలనే ఉద్దేశంతో 132/33 కె.వి. విద్యుత్తు సబ్ స్టేషన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఉ.09.40

గత 56 నెలల ఈ ప్రభుత్వ పరిపాలనా కాలంలో సుమారు మూడు వేల కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి పనులను అత్యంత వెనుకబడిన మా నియోజకవర్గంలో జరిపించారు. అందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి తమద్వారా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. జగనన్న మమ్మలందరినీ శక్తిమంతంగా తయారుచేశారు. నేను ఒక మహిళగా అందుకు చాలా సంతోషిస్తున్నాను. ఆయన శ్రీరామచంద్రుని వంటి మంచి మనస్తత్వం కలిగినవారు. ప్రతి ఒక్కరినీ గౌరవంతో ఆదరించి సంక్షేమాన్ని అందించారు. మహిళా శక్తే తన ధ్యేయంగా పనిచేశారు. మహిళలు తమ పిల్లలను చక్కగా చదివించుకోవడంలో కీలక పాత్ర వహించగలరని భావించారు. ఎనభై శాతం సంక్షేమ పథకాలు మహిళల పేరుతో చేపట్టారు. జగనన్న మహిళలను అత్యంత శక్తిమంతంగా తయారుచేశారు. ఇటీవల చేపట్టిన ఆసరా కార్యక్రమంలో నాలుగు విడతలుగా నా నియోజకవర్గంలో సుమారు యాభైవేలకు పైన ఉన్న అక్కచెల్లెమ్మలకు ₹126కోట్లు పైగా ఆసరా సొమ్ము అందించిన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి తమద్వారా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. మెలియాపుట్టి మండలం గిరిజనులు ఎక్కువగా నివసించే ప్రాంతం అని గిరిజన శాఖ మంత్రి, గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చాను. సీతంపేటలో ఉన్న ఐటీడీఏ మన్యం జిల్లా కిందకు వెళ్లింది. మెలియాపుట్టి నుండి 80 కిలోమీటర్ల దూరంలో సీతంపేట ఐటీడీఏ ఉంది. గిరిజనులకు సమీపంలో మెలియాపుట్టిలోనే మరో ఐటీడీఏను ఏర్పాటు చేయాలని మీద్వారా గౌరవ గిరిజన శాఖ మంత్రి, ముఖ్యమంత్రి గారిని ఈ ప్రజాస్వామ్య ఆలయం నుండి కోరుతున్నాను.

కొత్తూరులో ప్రభుత్వ కళాశాల మంజూరైనప్పటికీ ఇప్పటి వరకు ప్రభుత్వ కళాశాల ఏర్పడలేదు. కొత్తూరులో ప్రభుత్వ కళాశాల ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరుకుంటున్నాను. మా నియోజకవర్గానికి మంచి పనులు చేసిన గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నాకు అవకాశం ఇచ్చిన తమకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): శ్రీమతి కంగాటి శ్రీదేవి.

శ్రీమతి కంగాటి శ్రీదేవి (SMT.KANGATI SRIDEVI) (పత్తికొండ): అధ్యక్షా, ప్రతిపక్షం రైతుల గురించి మాట్లాడుతుంటే చాలా బాధాకరం అనిపిస్తోంది. గతంలో విత్తనాలు తీసుకోవాలంటే విత్తన సరఫరా కేంద్రాల్లో ముందురోజు నుంచే క్యూలైన్స్‌లో రైతులు నిలుచోవాల్సివచ్చేది. మండల విత్తన కేంద్రాల ద్వారా రైతులకు అరకొర విత్తనాలు పంపిణీచేసి చేతులు దులిపేసుకునే పరిస్థితి గత ప్రభుత్వంలో ఉండేది. సమయానికి రైతులకు విత్తనాలు పంపిణీ చేసే వారు కాదు. గత ప్రభుత్వంలో ఉచిత పంటల బీమా లేదు, సున్నా వడ్డీ రుణాలు లేవు, రైతు భరోసా లేదు, గ్రామ స్థాయి రైతులకు సేవలు లేవు. రైతు పక్షపాతి గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారని అందరికీ తెలుసు. రైతులు అవస్థలు పడకూడదని విత్తనాల సరఫరా నుండి పంట విక్రయం వరకు అనేక రకాల సేవలు రైతులకు అందిస్తున్నారు. అందుకు ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం మనందరం కళ్లారా చూస్తున్నాం. ప్రతి సంవత్సరం పంటల సీజన్ మొదలు కాక మునుపే రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయడం చూస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సందర్భంలో పంటల బీమా సొమ్ము రైతుకు చెల్లించడం, ముందుగానే పంటలకు ప్రభుత్వ మద్దతు ధర నిర్ణయించడం, బ్యాంకు సేవలు, రైతులకు కావల్సిన సలహాలు, సూచనలు అందుతున్నందుకు ప్రస్తుతం రైతులంతా సంతోషంగా ఉన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా పథకం ద్వారా సంవత్సరానికి ₹3500లతో పెట్టుబడి సాయాన్ని రైతులకు అందిస్తున్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలోనూ సాయాన్ని అందించడాన్ని మనం చూస్తున్నాం. గ్రామాలన్నింటిలో వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలు రంగవల్లులుగా మారడాన్ని కళ్లారా చూస్తున్నాం. ఇతర రాష్ట్రాలు, దేశాల ప్రజాప్రతినిధులు మన రాష్ట్రంలో పనిచేస్తున్న రైతు భరోసా కేంద్రాల పనితీరును చూసి ఆనందించడం మనం చూస్తున్నాం. మా పత్తికొండ నియోజకవర్గంలో పత్తికొండ, తుగ్గిలి, మద్దికేరి, వెల్దుర్తి, కృష్ణగిరి మండలాల్లో దాదాపు 2,21,000 ఎకరాల్లో ఖరీఫ్‌లో పంటలు సాగు చేయడం జరిగింది. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులపై పత్తికొండ, మద్దికేరి, వెల్దుర్తి, కృష్ణగిరి మండలాలను కరవు మండలాలుగా ప్రకటించడం కూడా జరిగింది కాబట్టి మా నియోజకవర్గంలోని రైతుల తరఫున గౌరవ ముఖ్యమంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

మా పత్తికొండ నియోజకవర్గంలో పంటల సాగుబడికి అవసరమైన నీటిపారుదల కాలువలు త్రవ్వలేదు. సుమారు 61వేల ఎకరాల్లో కంది, వేరుశనగ, పత్తి సాగు చేస్తారు. అవన్నీ పూర్తిగా వర్షాధారిత పంటలే. ఖరీఫ్ సీజన్‌లో కొన్ని చోట్ల పంటలు పండించడం జరిగింది. తుగ్గిలి మండలం అనంతపురం జిల్లాకు సమీపంలో ఉంటుంది. తక్కువ వర్షపాతం కారణంగా ఆ ప్రాంత రైతులు తమ పంటలను నష్టపోతున్నారు. తుగ్గిలి మండలాన్ని కూడా కరవు మండలంగా ప్రకటించి ఆ ప్రాంత రైతులను ఆదుకోవాలని తమ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఈ విషయాన్ని చాలా సార్లు గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాను. నా నియోజకవర్గంలోని తుగ్గిలి మండలాన్ని కూడా కరవు మండలంగా గుర్తించి ఆ ప్రాంత రైతుల్ని ఆదుకోవాలని తమద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుకుంటున్నాను.

శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి (SRI KAKANI GOVARDHAN REDDY): గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని తమద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): కిలారి వెంకట రోశయ్య గారు.

శ్రీ కిలారి వెంకట రోశయ్య (SRI KILARI VENAKATA ROSAIAH)(పొన్నూరు): ధన్యవాదాలు అధ్యక్షా, ఈ ఐదు సంవత్సరాలలో మా పొన్నూరు నియోజకవర్గంలో గౌరవ ముఖ్యమంత్రి గారి సహకారంతో ₹150 నుండి200 కోట్ల విలువగల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. సంక్షేమ కార్యక్రమాల ద్వారా దాదాపు ₹600 కోట్లు మా నియోజకవర్గంలోని లబ్ధిదారులకు అందాయి. గత 25 సంవత్సరాలుగా మా నియోజకవర్గం బాగా వెనుకబడి పోయింది. కానీ ఈ రోజు ఇతర నియోజకవర్గాల కన్నా మిన్నగా గ్రామాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణాలు జరిగాయి. మౌలికసదుపాయాలు కల్పించే విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారి సహకారంతో రోడ్ల విస్తరణతోపాటు మద్రాస్ కాలువ మీద బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టడం, మంచినీటి సరఫరా లైన్స్ నిర్మించడం జరిగింది. ఆటోనగర్ ఏర్పాటు పనులు కూడా త్వరితగతిన పూర్తి చేస్తాం.

మా నియోజకవర్గం చేబ్రోలు మండలం క్వారీ బాలకోటేశ్వర స్వామి గుడి దగ్గర జిల్లా పరిషత్‌కు సంబంధించిన భూమి కలదు. తెలుగుదేశం ప్రభుత్వ కాలంలో చేబ్రోలు మండలంలో పెద్దఎత్తున గ్రావెల్ మైనింగ్ జరిగింది. ఇటీవల కాలంలో చంద్రబాబు నాయుడు గారు చేబ్రోలు మండలంలో 700 ఎకరాల్లో పెద్ద ఎత్తున మైనింగ్ జరిగిందని మాట్లాడారు. అధ్యక్షా, అది వాస్తవమే. కానీ మైనింగ్ జరిగిన 700 ఎకరాల్లో 650 ఎకరాలకు పైగా తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులే గ్రావెల్ మైనింగ్ చేశారు. ఆ విషయాన్ని చేబ్రోలు మండలంలోని గ్రామాలకు వెళ్లి ఏ ఇంటి తలుపు తట్టి మైనింగ్ చేసింది ఎవరని అడిగినా ఆ శాసనసభ్యుని పేరు చెబుతారు. ఏదైతే జిల్లాపరిషత్ భూమి 45 ఎకరాల్లో గ్రావెల్ త్రవ్వేశారో ఆ భూమి నిరుపయోగంగా ఉంది. ఆ భూమికి కిలోమీటరు దూరంలో సంగం జాగర్లమూడి కాలువ కూడా

వెళుతోంది. ఆ నీటిని ఉపయోగించుకుంటూ నిరుపయోగంగా ఉన్న జిల్లాపరిషత్ భూమిలో ఇరిగేషన్ ట్యాంక్ ఏర్పాటుచేస్తే చుట్టుపక్కల ఉండే పది గ్రామాలకు త్రాగునీరు అందడంతోపాటు భూగర్భజలాలు అడుగంటకుండా ఉంటాయి. సాగుబడికి కూడా ఆ నీరు ఉపయోగించుకోవచ్చు.

45 ఎకరాల్లో నీటికుంటను ఏర్పాటు చేయడం అంటే సామాన్యమైన విషయం కాదు. అయినప్పటికీ ఆ భూమిలో ఇరిగేషన్ ట్యాంక్ ఏర్పాటు చేయాల్సిందిగా తమ ద్వారా జలవనరుల శాఖ మంత్రి గారిని కోరుతున్నాను. గత 35 సంవత్సరాలుగా పొన్నూరు పట్టణంలో పెండింగ్ ఉన్న రహదారుల విస్తరణ పనులను పెద్దఎత్తున చేపట్టి పూర్తి చేయబోతున్నాం. పొన్నూరు పట్టణం నుండి నిడుబ్రోలుకు బ్రిడ్జ్ నిర్మించాల్సిన అవసరం ఉంది. ఆ బ్రిడ్జ్‌ని నిర్మించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాష్ట్రంలోని పాల డెయిరీలను చంద్రబాబు నాయుడు గారు ఏవిధంగా నిర్వీర్యం చేశారో మనందరకు తెలుసు. హెరిటేజ్ ఏవిధంగా అభివృద్ధి చెందింది, మా నియోజకర్గంలో సంగం డెయిరీ ఏవిధంగా అభివృద్ధి చెందినది అందరకూ తెలుసు. సంగం డెయిరీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వాటాలతో 1972 సంవత్సంలో మొదలుపెట్టిన డెయిరీ. అక్కడున్న పెద్ద మనుషులంతా చుట్టుపక్కల పాడి రైతుల నుండి డబ్బులు వసూలుచేసి వారి సహకారంతో సుమారు 72 ఎకరాల భూమి కొనుగోలు చేసి పాడి రైతుల సహకార సంఘంగా ఏర్పాటుచేయడం జరిగింది. ఇది విజయవంతంగా ఏర్పడిన సమయంలో గతంలో తెలుగుదేశం శాసనసభ్యులుగా పనిచేసిన వ్యక్తి ఆ సంఘానికి చైర్మన్‌గా నియమించబడ్డారు. ఆ సంఘానికి ఒక పాడి రైతు చైర్మన్‌గా ఉండాల్సి ఉండగా ఒక దొంగ పాడి రైతు ముసుగులో వచ్చి చైర్మన్‌గా కొనసాగుతున్నారు.

ఉ.09.50

ప్రభుత్వం సహకార సంఘాల తరఫున రావాల్సింది పోయి, అక్కడున్న కోఆపరేటివ్ ఆఫీసర్ దొంగ సంతకంతో ఆ సహకార సంఘాన్ని కంపెనీ కింద మార్చుకుని, తనను తానే శాశ్వత చైర్మన్‌గా ప్రకటించుకుని లాభాలను పెద్దఎత్తున కొట్టేస్తున్నారు. డెయిరీలో ₹1600కోట్ల టర్నోవర్ జరుగుతుంటే, కేవలం ₹6కోట్ల లాభం మాత్రమే చూపిస్తున్నారు. అంటే డెయిరీని తన సొంత సంస్థగా భావిస్తూ, దాని లాభాలను దారుణంగా కొట్టేస్తున్నారు. మన ప్రభుత్వం హయాంలో దాని మీద ఎంక్వైరీ వేయగా, అతను జైలుకు వెళ్ళాడు. జైలు వ్యవస్థను మేనేజ్ చేసి బయటకు వచ్చి, ఇప్పుడు పెద్ద నిజాయతీపరుడుగా మాట్లాడుతున్నాడు. దీని గురించి ప్రభుత్వం దగ్గర ఉన్న రిపోర్టుని బహిర్గతం చేయవలసిందిగా కోరుతున్నాను. సహకార సంఘంలో ఉన్న 72ఎకరాల్లో పది ఎకరాలను ఒక ప్రైవేట్ ట్రస్ట్‌కి మార్చుకోవడం చట్ట విరుద్ధం. ఈ కారణంగానే అతను జైలుకు వెళ్ళాడు. కానీ ఆలస్యం అవ్వడం, అతను వ్యవస్థను మేనేజ్ చేసుకోవడం వల్ల ఇంకా కొనసాగుతున్నాడు. ఆ పది ఎకరాలను ప్రైవేటు ట్రస్ట్ అయిన డీవీసీ ట్రస్ట్‌కి మార్చుకొని, సహకార సంఘాల్లో వచ్చిన లాభాలన్నీ సొసైటీలకు ఇవ్వకుండా ఆ ట్రస్ట్‌కి మరలించుకుని, పెద్దఎత్తున డబ్బులు తీసుకొని, దాంతో హాస్పిటల్ కట్టడం కూడా చట్ట విరుద్ధం. సొసైటీలో పాల రైతులకు ఉపయోగించాల్సిన డబ్బుల్ని ఒక ట్రస్ట్‌కి మరల్చుకోవడం, దాంతో సొంతంగా

హాస్పిటల్ వ్యాపారం చేయడం చట్ట విరుద్ధం. దీని మీద తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. ఇలా పెద్దఎత్తున దోపిడీ చేస్తున్నాడు. పాల రైతులకు సంబంధించిన బోనస్‌లన్నీ కొట్టేయడమే కాకుండా, కంపెనీలో వచ్చే లాభాలలో కూడా పాల ప్యాకేజింగ్ ఫిలింలని, పెరుగు బక్కెట్లని ఇలా పెద్ద ఎత్తున ఖర్చులు రాసుకొని, కోట్లాది రూపాయలు వెనకేసుకొని, ఈరోజు పెద్ద మనిషిగా చలామణీ అవుతూ, మళ్ళీ మన మీదే బురదచల్లుతున్నాడు. గ్రావెల్ మైనింగ్‌లోనూ, పాల డెయిరీలోనూ పెద్దఎత్తున దోపిడీ చేశాడు. ప్రతి గ్రామంలో నీరు–చెట్టు క్రింద అక్కడున్న వ్యవస్థను దోపిడీ చేశాడు. వీటన్నింటి రిపోర్ట్‌ని బహిర్గతం చేస్తే ప్రజలు వాస్తవాలు తెలుసుకుంటారని మంత్రిగారిని కోరుతున్నాను. ఇరిగేషన్ ట్యాంకులు, బ్రిడ్జి ఈ రెండింటిని శాంక్షన్ చేయవలసినదిగా ఇరిగేషన్ మంత్రిగారిని కోరుతున్నాను. ధన్యవాదాలు.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్‌గారు, నోట్ చేసుకున్నారా?

SRI DHARMANA PRASADA RAO: Noted Sir.

శ్రీ అన్నంరెడ్డి అదీప్‌రాజ్ (SRI ANNAMREDDY ADEEPRAJ)(పెందుర్తి): అధ్యక్షా, ధన్యవాదాలు. ఈరోజు జీరో అవర్‌లో మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గతంలోనూ అనేక సందర్భాలలో దీని గురించి మాట్లాడాను. ముఖ్యంగా పరవాడ మండలంలోని తాడి గ్రామం అనేక ఫార్మా కంపెనీల మధ్యలో ఉంటుంది. ప్రజలు పొల్యూషన్ వల్ల చాలా ఇబ్బంది పడుతుండడంతో దాన్ని తరలించాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికలకు ముందు దాన్ని తరలించిన తరవాతే ఎన్నికలకు వెళ్తామని గౌరవ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డిగారు హామీ ఇచ్చారు. ప్రజలు కూడా అదే భరోసాతో ఉన్నారు. అంతవరకు అంతా బాగుంది. అయితే నూతనంగా ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రీజనల్ ఆఫీసు నుంచి అక్కడ ఒక ల్యాండ్‌ఫిల్ పెట్టాలనే ప్రపోజల్ వచ్చింది. ల్యాండ్‌ఫిల్ అంటే మొత్తం ఆరు జిల్లాల నుంచి హజార్డస్ వేస్ట్‌ను తెచ్చి అక్కడ ట్రీట్‌మెంట్ చేసే ప్రక్రియ. దాని వల్ల పొల్యూషన్ ఇంకా పెరుగుతుందనే ఆందోళనలో ప్రజలందరూ ఉన్నారు. దయచేసి తాడి గ్రామ తరలింపు అయ్యే వరకు ల్యాండ్‌ఫిల్ ప్రపోజల్‌ని ఆపాలని ప్రజలందరి డిమాండ్. ఇటీవల 30వ తారీఖున పబ్లిక్ హియరింగ్ జరిగింది. అందులో ప్రజలందరూ దాన్ని పూర్తిగా వ్యతిరేకించారు. కాబట్టి తాడి గ్రామ తరిలింపు అయ్యేవరకు ల్యాండ్‌ఫిల్ ప్రపోజల్‌ని ఆపితే మంచిదని గౌరవ ముఖ్యమంత్రివర్యులను, మంత్రివర్యులను ప్రజలందరి తరఫున కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ దూలం నాగేశ్వరరావు (SRI DOOLAM NAGESWARARAO)(కైకలూరు): అధ్యక్షా, బ్రిటిష్ కాలంలో జరిగిన సర్వే కార్యక్రమం తరవాత భూసమస్యల శాశ్వత పరిష్కారం కొరకు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు ప్రతిష్టాత్మకంగా ధైర్యంగా రాష్ట్రంలో అమలు చేసి, జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా కైకలూరు

నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని చాలా గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేశారు. ప్రస్తుతం రీ-సర్వే జరిగిన గ్రామాల్లోని రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో ఎక్కువగా చేపల చెరువులు ఉండటం వల్ల, ఒకటి కంటే ఎక్కువ మంది రైతులు కలిసి ఒక చేపల చెరువును ఏర్పాటు చేసుకుంటారు. అంటే రెండు, మూడు ఎకరాలు ఉన్న రైతులు ఎనిమిది, పది మంది కలిపి ఒక రైతుకు లీజుకిస్తారు. ఎంత పెద్ద చెరువు అయితే లీజు అంత ఎక్కువకిస్తారు. అలాంటి పరిస్థితుల్లో భూసర్వే జరిగిన తరవాత ఒక చెరువుకి సంబంధించి ఎంత మంది రైతులుంటే అందరికీ కలిపి ఒకే ఎల్‌పీఎం అంటే ల్యాండ్ పార్సిల్ మ్యాప్ ఇచ్చారు. ఎంత మంది రైతులున్నా అందరికీ కలిపి ఒకే జాయింట్ ఎల్‌పీఎం ఇవ్వడంవల్ల వారు దాన్ని అమ్ముకోవాలనుకున్నా, కొనుక్కోవాలనుకున్నా, మార్ట్‌గేజ్ చేయాలనుకున్నా, మ్యుటేషన్ చేయటకు జాయింట్ ఎల్‌పీఎంకి వీలు లేనందున రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పైన తెలిపిన సమస్యకు ఆన్‌లైన్‌లో సబ్‌డివిజన్‌కు అవకాశం ఇచ్చినా టెక్నికల్‌గా శాప్ ఫైల్ ఎక్స్‌టెంట్‌కు, భూరక్ష వెబ్‌సైట్లో ఉన్న ఎక్స్‌టెంట్‌కు వ్యత్యాసాలు ఉండటంవల్ల, సబ్-డివిజన్ చేసినా వెబ్‌ల్యాండ్‌లోని ఎల్‌పీఎంలో సబ్‌డివిజన్ జరగటంలేదు. దీనివల్ల చెరువు అమ్ముకోవాలనుకున్న పేద రైతులు, కొనుక్కోవాలనుకున్న వారు చాలా ఇబ్బందిపడుతున్నారు. అందరికీ ఒకే ఎల్‌పీఎం ఇవ్వడం వల్ల రైతులు అసలు మనకు పొలం ఉందా లేదా! పది మంది రైతులలో ఒక రైతు దాన్ని అమ్ముకోవాలంటే మిగిలినవారు కూడా రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కి వెళ్ళాలా అని భయపడుతున్నారు. ప్రతిపక్షంలో ఉన్నవారు వాళ్ళని భయపెడుతున్నారు. సమస్యను పరిష్కరించడానికి ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలని గౌరవ రెవెన్యూ మంత్రివర్యులు ధర్మాన ప్రసాదరావుగారికి ప్రత్యేకంగా విన్నవించుకుంటున్నాను. వ్యవసాయ భూములలో ఇలాంటి సమస్యలు ఉండవు కానీ చేపల చెరువులు ఎక్కువగా ఉన్న మా ప్రాంతంలో ఈ సమస్య బాగా తీవ్రంగా ఉంది. ప్రజలందరూ ఎక్కడికి వెళ్ళాలో, ఏం చేయాలో తెలియని పరిస్థితిలో అధికారుల దగ్గరికి వెళ్ళి అందరికీ కలిపి ఒకటే ఎల్‌పీఎం ఇవ్వటం ఏమిటని అడిగితే వారు మేము చేసేది ఏమీ లేదు, మీరు పై అధికారుల దగ్గరకు వెళ్ళండని చెబుతున్నారు. అంతే కాకుండా కైకలూరు నియోజకవర్గంలో పూర్వం మిలటరీ వారికి ఇచ్చిన భూములు చేతులు మారుతూ రిజిస్రేషన్లు జరుగుతూ వచ్చాయి. అదే కాకుండా 1952-1954 సంవత్సరాలలో మద్రాస్ గవర్నమెంట్ ఎకరానికి ఇంత రేటు చొప్పున భూమిని రైతులకు అమ్మారు. కొనుగోలు చేసిన రైతులకు అప్పటి ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసింది. ఈ రైతు మళ్ళీ అమ్మకాలు చేసి దాన్ని రిజిస్ట్రేషన్ చేశారు. వారికి పాస్ బుక్కులు ఉన్నాయి, రిజిస్ట్రేషన్‌లు జరుగుతున్నాయి. అన్నీ ఉండి కూడా 2017లో గత ప్రభుత్వంలో దాన్ని 22'ఏ'లో పెట్టారు. ఇటీవల ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిగారు 22'ఏ' నుంచి తొలగించి రైతులకు అవకాశం కల్పిస్తే, పాస్‌బుక్కులు ఉండి రిజిస్ట్రేషన్ జరుగుతున్న పరిస్థితిలో, ముఖ్యమంత్రిగారి ఆదేశాలు వచ్చినప్పటికీ మా కైకలూరు ప్రాంతంలో ఇది అమలుజరగక చాలా ఇబ్బందిగా ఉంది. కాబట్టి ఈ సమస్యను తప్పకుండా పరిష్కరించి రైతులకు అవకాశం కల్పించాలని గౌరవ మంత్రివర్యులు ధర్మాన ప్రసాదరావుగారికి ఇదివరకు చెప్పాను, ఈరోజు మీ ద్వారా మంత్రిగారికి ప్రత్యేకంగా విన్నవించుకుంటున్నాను. ఎందుకంటే రిజిస్ట్రేషన్ జరిగి,

పాస్‌బుక్కులు, పూర్తి హక్కులు ఉండి కూడా గత ప్రభుత్వం 22'ఏ'లో పెడితే ఈరోజు ముఖ్యమంత్రిగారి ఆదేశం ప్రకారం వాళ్ళందరికీ మంచి జరుగుతుందని భావిసున్నాను. ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

SRI DHARMANA PRASADA RAO: Noted Sir. I will take action.

ఉ.10.00

శ్రీ గొల్ల బాబూరావు (SRI GOLLA BABURAO) (పాయకరావుపేట): అధ్యక్షా, ధన్యవాదాలు. ముఖ్యంగా నేను హౌసింగ్ గురించి మాట్లాడతాను. గౌరవ ముఖ్యమంత్రిగారు రాష్ట్రంలో 32లక్షల గృహాలు మంజూరు చేసి సుమారు 25లక్షల గృహ నిర్మాణాలు పూర్తిచేశారు. జగన్మోహన్‌రెడ్డిగారు రాష్ట్రంలో అనేక కొత్త గ్రామాలను క్రియేట్ చేసి, విప్లవం తీసుకొచ్చి చరిత్రలో చిరస్థాయిగా నిలచిపోయిన గొప్ప రాజనీతిజ్ఞుడిగా, సంఘసంస్కర్తగా, కారణజన్ముడిగా ఉన్న విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, ముఖ్యంగా మా పాయకరావుపేట నియోజకవర్గంలో అందరితోపాటు మాకు 10,000 గృహాలు మంజూరైతే, మా నియోజకవర్గంలో ముందుగా గ్రామాలన్నీ తిరిగి చూసి అదనంగా సొంత స్థలాలు ఉన్నవారికి ఇంకో10,000 గృహాలు మంజూరు చేయించాము. అధికారులకు చిత్తశుద్ధి లేకపోవడం వలన కొన్ని చోట్ల అవి పూర్తిచేసే సమయానికి అనేక ఇబ్బందులు ఎదురయ్యాయి. కొన్ని చోట్ల పూర్తయిన వాటికి కూడా నిధులు విడుదల కాలేదు. కనీసం ఈ పదిహేను, ఇరవై రోజులలో వాటిపై దృష్టిపెట్టి ఆ సమస్యను పరిష్కరించాలని గృహనిర్మాణశాఖ మంత్రిగారిని తమరి ద్వారా కోరుతున్నాను.

డా. బాబాసాహెబ్ అంబేడ్కర్ స్టాట్యూని మన విజయవాడ నగరంలో సుమారు 206అడుగుల ఎత్తులో పెట్టడం మన రాష్ట్రం మాత్రమే కాకుండా దేశమంతా గర్వించదగిన విషయం. భారతదేశంలో రాజ్యాంగాన్ని, ప్రజాస్వామాన్ని నమ్మిన ప్రతిఒక్కరూ ఆ విగ్రహాన్ని చూసి సంతోషించి గర్వపడుతున్నారు. కోట్లు ఖర్చు చేసి స్టాట్యూ పెట్టారు కానీ అక్కడ లైటింగ్ లేకపోవడం వలన రాత్రిపూట ఆ స్టాట్యూ నల్లగా కనిపిస్తుంది. అందువలన ప్రత్యేకంగా డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ విగ్రహం వద్ద లైటింగ్ సుమారు 100కి.మీ కనపడేలా ఏర్పాటుచేయాలని గౌరవ సోషల్ వెల్ఫేర్ మంత్రిగారిని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారిని తమరి ద్వారా కోరుకుంటున్నాను.

తమరి కాలంలో శాసనసభ ఎంతో వికసించిందని, విలసిల్లిందని, గౌరవ ముఖ్యమంత్రిగారి పేరు సువర్ణాక్షరాలతో ఆంధ్రప్రదేశ్‌లో రాయడమే కాకుండా వచ్చే మూడు నెలల్లో ఈ శాసనసభకు ఎమ్మెల్యేలంతా రావాలని కోరుకుంటున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు నన్ను రాజ్యసభకు పంపించాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. ఈ సభ ద్వారా మన గౌరవ ముఖ్యమంత్రిగారికి మన శాసనసభలో ఉన్న అందరికీ నేను ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ, రాజ్యసభకు వెళితే మన రాష్ట్ర

సమగ్రతను కాపాడతానని, రాష్ట్ర సమస్యలను అక్కడ కచ్చితంగా నిలదీస్తానని, తప్పనిసరిగా గౌరవాన్ని కాపాడతానని తమరి ద్వారా మనస్ఫూర్తిగా నా నమస్కారాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ తోగూరు ఆర్థర్ (SRI THOGURU ARTHUR) (నందికొట్కూరు): అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. మా నందికొట్కూరు నియోజకవర్గంలో పోతిరెడ్డిపాడు, మల్యాల, ముచ్చుమర్రి, బనకచర్ల ప్రాజెక్టుల నిర్మాణానికి రైతులు కొన్ని వేల ఎకరాలు ఇచ్చారు. నందికొట్కూరు, పగిడ్యాల, జూపాడు బంగ్లా, పాములపాడు మండలాలలో రైతులు ఉద్యోగాల గురించి ధరఖాస్తు చేసుకున్నారు. వారిలో సగం మందికి ఉద్యోగాలు ఇచ్చారు. వారిలో ఇంకా దాదాపు 700 మందికి ఉద్యోగాలు రావాల్సి ఉంది. నేను గౌరవ ముఖ్యమంత్రిగారికి రెప్రజెంటేషన్ ఇచ్చి రిక్వెస్టు చేసినప్పుడు వారు సానుకూలంగా స్పందించి వారికి ప్యాకేజీగానీ, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలుగానీ ఇద్దామని ఎండార్స్‌మెంట్ వేసి సంబంధిత శాఖకు పంపించారు. ఆ ఫైల్‌కు సంబంధించినవన్నీ క్లియర్ అయిన తరవాత దాదాపు సంవత్సరకాలం నుండి ముఖ్యకార్యదర్శి శశిభూషణ్‌కుమార్‌గారి వద్ద పెండింగ్‌లో ఉంది. ఆ ఫైల్ క్లియర్ చేసి గౌరవ ముఖ్యమంత్రిగారికి పంపిస్తే వారు సానుకూలంగా స్పందిస్తారని అక్కడ రైతులకు ప్యాకేజీగానీ, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలుగానీ వస్తాయని 98జీవోకు సంబంధించిన వారంతా ఎదురుచూస్తున్నారు. ఆ ఫైల్‌ను త్వరగా క్లియర్ చేసి పంపిస్తే మా నియోజకవర్గంలో ఏంతో మందికి మేలు జరుగుతుందని తమరిద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, జూపాడు మండలంలో శ్రీశైలం రిజర్వాయర్ నుండి లిఫ్ట్ ఇరిగేషన్ గురించి అడిగారు. దాని గురించి కూడా ముఖ్యమంత్రిగారికి రెప్రజెంటేషన్ ఇచ్చాము. కొన్ని వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని దానిపై కూడా వారు సానుకూలంగా స్పందించి కర్నూలు సీఈ, ఈఎన్‌సీకి పంపించడం జరిగింది. అది కూడా ఈఎన్‌సీగారి వద్ద పెండింగ్‌లో ఉంది. ఈ సమస్య చాలా కాలం నుండి పెండింగ్‌లో ఉందని రైతులు నిరాహారదీక్ష చేస్తున్నారు. కాబట్టి దానిపై కూడా సానుకూలంగా స్పందించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, బుడగ జంగాల కులం గురించి ఇంతకు ముందు నేను విన్నవించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రిగారు దానిపై కమిటీ వేశారు. ఆ కమిటీ నివేదిక ఇస్తే వారికి ఇబ్బంది ఉండదని కోరుతున్నాను. నందికొట్కూరు నియోజకవర్గం, కర్నూలు జిల్లాలో వారి కులం నిర్ధారించకపోవడం వలన వారికి అమ్మఒడి, ఇతర ప్రభుత్వ పథకాలు, పిల్లలకు స్కాలర్‌షిప్స్ వంటివి కూడా రావడంలేదు. గడపగడపకూ వెళ్లినప్పుడు జీవో 98 గురించి, బుడగ జంగాలు కులధ్రువీకరణ పత్రాల గురించి అడుగుతున్నారు. వాటిని పరిష్కరిస్తే మా నియాజకవర్గంలో వారి జీవితాలు బాగుపడతాయని వారంతా ఎంతో ఎదురుచూస్తున్నారు. తమరి ద్వారా ఆ ఫైల్స్ క్లియర్ చేసి ముఖ్యమంత్రిగారికి పంపించవలసినదిగా కోరుతున్నాను. నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు(SRI DHARMANA PRASADARAO): నోట్ చేసుకున్నాను సార్. చర్య తీసుకుంటాము సార్.

ఉ.10.10

శ్రీ కాటసాని రాంభూపాల్ రెడ్డి (SRI KATASANI RAMBHUPAL REDDY) (పాణ్యం): అధ్యక్షా, మీద్వారా ఇరిగేషన్ మంత్రి గారి దృష్టికి రెండు, మూడు అంశాలు తీసుకురాదలిచాను. ప్రధానంగా మా ప్రాంతంలో అలగనూరు రిజర్వాయరు ఉంది. గత రెండు మూడు సంవత్సరాలుగా రిజర్వాయర్‌కు అవసరమైన మరమ్మత్తులు చేయవలసి ఉన్నప్పటికీ నేటివరకు ఎటువంటి మరమ్మత్తులకు నోచుకోలేదు. కాబట్టి అలగనూరు రిజర్వాయరుకు సత్వరమే నిధులు కేటాయించి మరమ్మత్తు పనులు నిర్వహించాలని కోరుతున్నాను. అందుకు సంబంధించిన అంచనాలను ఇప్పటికే శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్ అధికారులు ప్రభుత్వానికి పంపించారు. త్వరితగతిన నిధులు మంజూరు చేసి సత్వరమే అలగనూరు రిజర్వాయర్ పనులను ప్రారంభించవలసిందిగా ఇరిగేషన్ శాఖమంత్రిని తమరి ద్వారా కోరుతున్నాను.

అదేవిధంగా గోరకల్లు రిజర్వాయరుకు అవసరమైన మరమ్మత్తు పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాను.

అలాగే గడివేముల మండలంలోని వెలగమాను డ్యామ్ నిర్మాణం చాలా రోజుల నుండి పెండింగ్‌లో ఉంది. డ్యామ్‌కు సంబంధించిన అలైన్‌మెంట్ మార్చడం వల్ల జిందాల్ సిమెంట్ కంపెనీ యాజమాన్యం డ్యామ్ నిర్మాణం నిమిత్తం ₹5కోట్లు నిధులు ఇస్తామన్నారు. కాబట్టి త్వరగా టెండర్లు పిలవాలని కోరుతున్నాము.

మా నియోజకవర్గంలోని ఉలిందకొండ వద్ద జూనియర్ కళాశాల లేకపోవడం వలన బాలికలను తల్లిదండ్రులు 25కిలోమీటర్ల దూరంలో ఉన్న కర్నూలు జిల్లా కేంద్రానికి పంపేందుకు అంగీకరించడం లేదు. కావున ఉలిందకొండలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను అప్‌గ్రేడ్ చేసి ఇంటర్మీడియట్ కాలేజీగా మారిస్తే అక్కడ బాలికలు చదువును కొనసాగించే అవకాశం ఉంది. సత్వరమే ఉలిందకొండలోని ప్రభుత్వ పాఠశాలను అప్‌గ్రేడ్ చేసి జూనియర్ కళాశాలగా మార్చి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావలసిందిగా సంబంధిత మంత్రివర్యులను తమరి ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, కర్నూలు టౌన్‌లో మునిసిపల్ పరిధిలో మొత్తం 16 వార్డులు ఉన్నాయి. ప్రజలకు అవసరమైన త్రాగునీరు రోజు మార్చి రోజు ఇచ్చే పరిస్థితి ఉంది. ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. పైపులైన్ ఏర్పాటు నిమిత్తం ఇప్పటికే ప్రతిపాదనలు పంపాం. వెంటనే నిధులు మంజూరు చేసి రాబోయే వేసవి కాలంలోపు 16 వార్డుల్లో త్రాగునీటి సమస్య లేకుండా చేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

గాలేరు–నగరి కాలువ మీద గడివేముల మండలం బూజునూరు గ్రామం వద్ద బ్రిడ్జి నిర్మాణం జరగకపోవడం వల్ల ప్రజలు ముఖ్యంగా రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలంలో సమస్య మరింత జటిలంగా మారుతోంది. కావున తక్షణమే అక్కడ బ్రిడ్జిని నిర్మించాలని తమరి ద్వారా సంబంధిత ఇరిగేషన్ మంత్రిగారిని కోరుతున్నాను.

జీరో అవర్‌లో మాట్లాడే అవకాశం ఇచ్చిన మీకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

SRI DHARMANA PRASADA RAO: Noted sir, we will take care.

శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు (SRI SAMBANGI VENKATA CHINA APPALNAIDU): అధ్యక్షా, ధన్యవాదాలు. గౌరవ ముఖ్యమంత్రిగారు దాదాపు ₹1000కోట్లు ఖర్చుపెట్టి రాష్ట్ర వ్యాప్తంగా భూ సర్వే చేయించారు. రీసర్వేలో ఏ ఆసామికి ఎంత భూమి ఉందని తెలిపే వివరాల్లో కొన్ని తప్పులు దొర్లినట్లు చాలా మంది ప్రజలు భావిస్తున్నారు. ముఖ్యంగా బొబ్బిలి నియోజకవర్గంలో రామభద్రాపురం, బొబ్బిలి, తెర్లాం మండలాల పరిధిలో జరిపిన భూ సర్వేలో ఎక్కువగా తప్పులు దొర్లినట్లు మేము కూడా గుర్తించాం. తప్పులు సరిచేయాలంటే ఎక్కువ సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. రీసర్వేలో తప్పులు దొర్లడం వలన చిన్న చిన్న రైతులు జరపాలనుకున్న భూ విక్రయాలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రైతులు కూడా క్రయ విక్రయాల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి తప్పులు సరిదిద్దేలోపు పాత పద్ధతిలో భూముల క్రయ విక్రయాలకు ప్రభుత్వం అనుమతిస్తూ గౌరవ మంత్రిగారు ఆదేశాలు జారీ చేయాలని తమ ద్వారా సంబంధిత రెవెన్యూ శాఖామంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

మరొక అంశం ఇరిగేషన్‌కు సంబంధించి ప్రస్తావించదలిచాను. తోటపల్లి కాలువ మా ప్రాంతం నుండి వెళుతోంది. గౌరవ ముఖ్యమంత్రిగారు గతంలోనే నిర్మాణానికి సంబంధించి అనౌన్స్ చేశారు. తోటపల్లి కాలువ క్రింద ఉన్న రాముడువలస, లోచర్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ల ఏర్పాటు విషయమై ప్రభుత్వం వద్ద ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయి. మా ప్రాంతం మెట్ట ప్రాంతం కావడం వలన నీటి కోసం వర్షంపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉంది. లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు విషయంలో చాలా కాలంగా మేం ప్రభుత్వాన్ని కోరుతున్నాం. గతంలో మాజీ ముఖ్యమంత్రిగారు లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు నిధులు మంజూరు చేయకుండానే ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేశారు.

కేవలం శంకుస్థాపనకే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లు పరిమితమైనాయి. అదే పరిస్థితి ప్రస్తుతం కొనసాగుతోంది. ముఖ్యమంత్రిగారు ఉదార స్వభావం కలిగిన వ్యక్తిగా, రైతులను ఆదుకునే ముఖ్యమంత్రిగా పేరు ఉంది కాబట్టి ఆయా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పనులకు సంబంధించి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్ ఇచ్చి సత్వరమే నిధులు మంజూరుచేసి, టెండర్లు పిలిచి పనులు ప్రారంభించవలసిందిగా తమరి ద్వారా సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

మూడవ అంశం బాడంగి మండలంలో గొల్లాడి గ్రామం వద్ద వేదావతి నది మీద బ్రిడ్జి నిర్మాణం చాలా రోజుల నుండి పెండింగులో ఉంది. దానిని సత్వరమే నిర్మించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

SRI DHARMANA PRASADA RAO: Noted sir, Member raised two departmental issues, we will examine.

శ్రీ అబ్దుల్ హఫీజ్‌ఖాన్ (SRI ABDUL HAFEEZ KHAN) (కర్నూలు): అధ్యక్షా, కర్నూలు వెనుకబడిన ప్రాంతం, కర్నూలును అభివృద్ధి చేయడానికి గౌరవ ముఖ్యమంత్రిగారు మాకు అవకాశం కల్పించి సహకరించారు. మా ప్రాంతంలో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు 4,700ఎకరాల భూమి ఉంది. ఆ ప్రాంతానికి నీటి కేటాయింపు చేయడంవల్ల ఆ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు జరిగింది. అంతా ముఖ్యమంత్రిగారి దూరదృష్టి వల్లే సాధ్యపడిందని తెలియజేస్తున్నాను. అందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత గౌరవ ముఖ్యమంత్రిగారి చొరవతో, సహకారంతో హైదరాబాదు–బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం లభించింది. రాబోయే రోజుల్లో నీటి కేటాయింపుల ప్రక్రియ పూర్తి అయిన తరవాత మాన్యుఫ్యాక్చరింగ్, డిఫెన్స్, ఫార్మా ఇండస్ట్రీలు వచ్చి యువతకు ఉపాధి, ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. కానీ హైదరాబాదు–బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ మధ్యలో కర్నూలు నగరం ఉంది. అటువైపు బెంగళూరు ఇటు హైదరాబాదు మధ్యలో కర్నూలు నగరం కేంద్రీకృతమై ఉంది కాబట్టి సాఫ్ట్‌వేర్ పార్క్‌ను సత్వరమే ఏర్పాటుచేసినట్లైతే నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయి. కాబట్టి సత్వరమే సాఫ్ట్‌వేర్ పార్కు కోసం కర్నూలు నియోజకవర్గంలో స్థలం కేటాయిస్తే బాగుంటుందని మీద్వారా ఐటి మంత్రిగారిని కోరుతున్నాను.

రెండవ అంశం హౌసింగ్‌కు సంబంధించి సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకురాదలిచాను. రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కొంతమందికి ఇళ్ళ పట్టాలు ఇచ్చారు. భూములిచ్చిన వాళ్లకు చెల్లించాల్సిన నష్టపరిహారం విషయం కోర్టులో పెండింగ్ ఉంది. అందుకు సంబంధించిన కేసుల విషయంలో తాము కూడా ప్రభుత్వానికి సహకరించి ఎప్పటికప్పుడు పరిస్థితిని బేరీజు వేస్తున్నాం. హౌసింగ్ మినిస్టర్‌గారు కూడా రెవ్యూలో కేసులను ఫాలోఅప్ చేసి త్వరగా క్లోజ్ చేసేలా చూడవలసిందిగా తమరి ద్వారా సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను. జొహరాపురం గ్రామంలో ఉన్న ఇళ్ళ పట్టాల కోసం దాదాపు పది సంవత్సరాల నుండి నిరుపేదలు ఎదురు చూస్తున్నారు కాబట్టి అర్హులైన లబ్ధిదారులకు సత్వరమే ఇళ్ళ పట్టాలను మంజూరుచేస్తే వారికి న్యాయం చేసినట్లవుతుంది. నాకు మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ తలారి వెంకట్రావు (SRI TALARI VENKATRAO) (గోపాలపురం): ధన్యవాదాలు అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు సుమారుగా 57 నెలల పరిపాలనలో ఆంధ్రరాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల వారికి సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందించడానికి వలంటీర్ వ్యవస్థను

తీసుకువచ్చారు. ఈ వ్యవస్థ ద్వారా ₹3లక్షల 62వేల కోట్లు వెచ్చించి కుల మతాలకు, పార్టీలకు అతీతంగా అందరికీ ప్రభుత్వ పథకాలు అందించారు. అదేవిధంగా రైతు దేశానికి వెన్నెముక అంటారు. అదే రీతిలో రైతులకు సంవత్సరానికి ₹13,500 ఇచ్చి దళారుల దగ్గరకు వెళ్ళాల్సిన అవసరం లేకుండా నేరుగా పంటలను అమ్ముకునే అవకాశం కల్పించారు. కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల గుండా కొవ్వాడ కాలువ పోతుంది. ఆ కొవ్వాడ కాలువ పూడికతీత తీయకపోవడం వలన ప్రతి సంవత్సరం అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వారు నష్టపరిహారం క్రింద ₹3 నుండి 5కోట్లు వరకు రైతులకు ఇవ్వాల్సి వస్తోంది. పూడికతీతకు వెంటనే టెండర్లను పిలిచి మే నెలలో పూడిక తీస్తే రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

తాళ్ళపూడి మండలంలోని పెద్దేవం గ్రామంలో కె.వి. విద్యుత్తు సబ్‌స్టేషన్ ఏర్పాటు నిమిత్తం ఇప్పటికే శాంక్షన్ అయింది. త్వరగా సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తి చేయాలని కోరుతున్నాను.

ప్రతి ఒక్క కులానికి సంబంధించి కమ్యూనిటీ హాలులు ఉన్నాయి, మాకు కూడా అంబేడ్కర్ కమ్యూనిటీ హాలు ఇవ్వాలని చాలా మంది కోరడం జరిగింది. ఎస్సీలు ఉన్న ప్రతి ప్రాంతంలో అంబేడ్కర్ కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయడానికి స్థలాల కోసం చూస్తున్నారు. ఎలక్షన్స్ కంటే ముందే శంకుస్థాపన చేస్తే ప్రజలకు ఉపయోగంగా ఉంటుందనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

కొవ్వూరు నియోజకవర్గంలో గౌరవ ముఖ్యమంత్రిగారు డిగ్రీ కళాశాల నిర్మాణం కొరకు ₹30కోట్లు మంజూరు చేయడం జరిగింది, స్థలం అందుబాటులో ఉంది కాబట్టి సత్వరమే ₹2కోట్లు మంజూరు చేసి శంకుస్థాపన చేయాలని కోరుతున్నాము.

కొవ్వూరు మండలంలో మద్దూరులంక గ్రామంలో సుమారు 2వేల మంది జనాభా ఉంటున్నారు. గ్రామ ప్రజలకు సంబంధించి సుమారు 400ఎకరాలు గోదావరి నదిలో కొట్టుకుపోవడం వలన అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కూలి పనులుకు వెళ్ళడానికి భూములు లేవు, ఉపాధి హామీ పథకానికి వెళ్లాలంటే కూడా కూలీ పనులు దొరకని పరిస్థితి గ్రామంలో నెలకొని ఉంది. కూలీ పనుల నిమిత్తం గ్రామస్తులు ప్రక్కనున్న రాజమహేంద్రవరం, ధవళేశ్వరం ప్రాంతాలకు వెళుతున్నారు. చుట్టుప్రక్కల ఒక కిలోమీటరు మేరకు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేసినట్లైతే గ్రామప్రజలు వలస వెళ్ళకుండా ఉంటారనే విషయాన్ని అక్కడి వారు నా దృష్టికి తీసుకువచ్చారనే విషయం మీద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. సత్వరమే పనులు ప్రారంభించవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

ఉ.10.20

అధ్యక్షా, కొవ్వూరు మండల పరిధిలోని వాడపల్లి గ్రామంలో ఐదు పంచాయితీలను కలిపి 18 నుండి 20కి.మీ. దూరంలో హౌస్ సైట్స్‌ను ఇచ్చారు. అక్కడ ప్రజలు దూరమని హౌస్ సైట్స్‌ని

తీసుకోవడానికి ఆసక్తిని చూపడం లేదు. కావున దగ్గరలో హౌస్ సైట్స్‌ను త్వరగా ఇప్పించవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మా కొవ్వూరు మండలంలో మత్స్యకారులు ఉన్నారు. మత్స్యకారులు నెల్లూరు జిల్లాకు వెళ్లి చేపలు పట్టుకునేవారు. వాళ్ల జీవనోపాధి కొరకు చేపలను పడతారు. పోలవరం దగ్గరకు వెళ్లి చేపలు పట్టుకుంటే ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు మత్స్యకారులను చాలా ఇబ్బంది పెడుతున్నారు. మత్స్యకారులను చేపలు పట్టుటకు వీలుగా ఆదేశాలను జారీ చేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అంతేగాకుండా చాలా సంతోషించదగిన విషయమేమిటంటే మన ముఖ్యమంత్రిగారు మన దేశంలో ఎక్కడా చేయని విధంగా మన రాష్ట్రంలో అంబేడ్కర్ విగ్రహాలను ఏర్పాటుచేయడం వలన దళితులు ఉత్తేజంగా చక్కని బాటలో ముందుకు సాగుతారని ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ శిల్పా చక్రపాణిరెడ్డి (SRI SILPA CHAKRAPANI REDDY)(శ్రీశైలం): అధ్యక్షా, ధన్యవాదాలు, మా శ్రీశైలం నియోజకవర్గంలో దేవాలయాలలో, శివాలయాలు ఎక్కువ కలవు. కర్ణాటక నుంచి భక్తులు 700 కి.మీ.ల దూరం నుంచి శ్రీశైలానికి నడుచుకుంటూ వస్తారు. మా నియోజకవర్గంలో ఆత్మకూరు దాటిన తరవాత బైర్లూటి, నాగులేటి మార్గం వైపుగా భక్తులు శ్రీశైలంకు వెళతారు. మార్గమధ్యంలో కాలినడకన వెళ్లే భక్తులను ఫారెస్ట్ అధికారులు ఖాళీ వాటర్ బాటిల్స్‌ను, తినుబండారాలను, తీసుకుపోకుండా చాలా ఇబ్బందిపెడుతున్నారు. ఉగాది, శివరాత్రి ఉత్సవాలకు కర్ణాటక నుండి కాలినడకన భక్తులు వెళ్లే మార్గం మధ్యలో దాతలు భోజనాలు పెడతారు. గతంలో అటవీ అధికారులు భక్తులను ఎన్ని ఇబ్బందులు పెటినా పండుగలకు శ్రీశైలంకు వెళ్లేవారు. భక్తి మార్గంలో వచ్చిన భక్తులు తప్పనిసరిగా కాలినడకన నడుచుకుంటూ శ్రీశైలం వెళతారు. అటవీ అధికారులకు చెప్పి భక్తులను ఇబ్బంది పెట్టకుండా, భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేసుకునే విధంగా, ట్యాంకర్‌ల ద్వారా మంచినీటిని అందించే విధంగా, ఎండు పుల్లలను వంటకొరకు వాడుటకు, అన్నదానం చేసేవారు గ్యాస్ సిలిండర్లు తెచ్చుకోవడానికి అనుమతి ఇవ్వవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ సమస్య వేలాది మంది భక్తులకు సంబంధించినది. అదే విధంగా ఇష్టకామేశ్వరి అమ్మవారి దేవాలయం శ్రీశైలంలో కలదు. అమ్మవారిని దర్శించుకొనుటకు రోజుకు 100 నుంచి 150 టికెట్‌లు కేటాయిస్తున్నారు. ఈ టికెట్‌లు భక్తులకు అమ్మవారిని దర్శించుకొనుటకు సరిపోవడం లేదు. ముఖ్యమైన వ్యక్తులు ఉత్సవాల సమయంలో అమ్మవారిని దర్శించుకొనుటకు ఎక్కువ మంది వస్తారు. కాబట్టి టికెట్‌లను 400 నుంచి 500 వరకు పెంచి సామాన్య భక్తులు అమ్మవారిని దర్శించుకొనుటకు వీలు కల్పించాలి. గుండ్లబ్రహ్మేశ్వరం దేవాలయం కూడా పెద్ద పుణ్యక్షేత్రం. గత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు చనిపోయిన ప్రాంతం దగ్గరగా రుద్రకోడూరు దేవాలయం కలదు. రుద్రకోడూరు దేవాలయాన్ని దర్శించడానికి భక్తులు ట్రాక్టర్లు, మోటార్ సైకిల్స్, జీపులలో వెళుతుంటే అటవీ అధికారులు వెళ్లనీయకుండా ఆటంకం కల్పిస్తున్నారు. కొత్తగా వచ్చిన F.D. గారు కొత్త నిబంధనలను తీసుకొచ్చి D.F.O.కి అధికారం లేకుండా చేశారు. ప్రతి చిన్న విషయానికి క్రింది అధికారులను అడిగితే

ఒకరిమీద ఒకరు చెబుతున్నారు. మా నియోజకవర్గంలో అటవీ భూములు ఉన్నాయి. ఇక్కడ నుంచి మా నియోజకవర్గం 210 కి.మీ. దూరంలో నల్లమలకు ఆనుకునే ఉంది. అటవీప్రాంతంలోని జంతువులు పంటలను నాశనం చేస్తున్నాయి. నష్టపరిహారం సరిగ్గా ఇవ్వడం లేదు. అటవీప్రాంతంలోని రైతులు పంటలను జంతువుల బారి నుండి రక్షించుట కొరకు పంట పొల్లాలో కరెంటు ఏర్పాటు చేయడం వల్ల చాలా అటవీజంతువులు చనిపోవడం వలన అటవీ అధికారులు రైతుల మీద కేసులను పెట్టి ఇబ్బంది పెడుతున్నారు. మేదరులు, ఎరుకలు అటవీ ప్రాంతం నుండి వెదురు కర్రలను సేకరించి బుట్టలు, తట్టలు అల్లుకుని వాటిని అమ్ముకొని జీవనం సాగిస్తున్నారు. వీళ్లను కూడా అటవీ అధికారులు ఇబ్బంది పెడుతున్నారు. మహానంది క్షేత్రానికి దగ్గరలో ల్యాండ్స్‌ను ఇవ్వగా. అక్కడ చాలా మంది పేదవారు గుడిసెలు నిర్మించుకొని జీవిస్తున్నారు. ఆ ప్రాంతంలో బోర్లు వేసుకొవడానికి వీలుపడదు. తెలుగు గంగ ప్రాజెక్ట్ పెద్దకాలువ ఉన్నది. మంచినీటి కొరకు పిల్లలు, పెద్దలు కాలువలోకి దూకడం వలన చాలామంది కాలువలో పడి కొట్టుకుపొయి చనిపోయారు. మా నియోజకవర్గంలోని ప్రజలను, భక్తుల సమస్యల గురించి అటవీ అధికారులను పర్సనల్‌గా పిలుపించుకొని చర్చలు జరుపవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. భక్తులను అటవీ అధికారులు ఆపారని చాలా మంది మాకు కాల్స్ చేస్తుంటారు. మాది అటవీ ప్రాంతం కావున ఆ సమయంలో మా ఫోన్‌లకు సిగ్నల్స్ అందవు. పండుగ వాతావరణం ప్రారంభమైంది. భక్తులు కాలినడకన వెళ్తుంటారు. మార్గమధ్యలో తినుబండారాలు అమ్ముటకు చెంచులకు అవకాశం కల్పించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అటవీ ప్రాంతంలో చెంచులు చాలా దూరంగా జీవిస్తుంటారు. ఈ రెండు పండుగలకు వాళ్లకు అనుమతిస్తే డబ్బులు సంపాదించుకునేందుకు వీలుంటుంది. చెంచులకు ఎన్నో ఇబ్బందులు ఉన్నాయి. అటవీ అధికారులను పిలిపించి పండుగ ఉత్సవాలకు వెళ్లే భక్తులకు ఆటంకం కలుగకుండా చూడవలసిందిగా కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీమతి దాసరి సుధ (SMT.DASARI SUDHA) (బద్వేలు): అధ్యక్షా, పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామిగారు కాలజ్ఞానంలో బద్వేలు నియోజకవర్గం బస్తీ అవుతుందని రాశారు. మా బద్వేలు నియోజకవర్గం రిమోట్ ప్రాంతం. 2019లో ముఖ్యమంత్రి అధికారం చేపట్టిన తరవాత బద్వేలు అభివృద్ధికి ముఖ్యమంత్రి ఎంతో సహాయం చేశారు. మా బద్వేలు నియోజకవర్గం ప్రాథమికంగా వ్యవసాయం తప్ప ఇంకొక ఆదాయం వచ్చే మార్గం లేదు. 2014 నుంచి 2019 వరకు మా నియోజకవర్గంలో త్రాగునీటికి కూడా చాలా ఇబ్బందిగా ఉండేది. 2019లో జగనన్న ప్రభుత్వం వచ్చిన తరవాత వర్షాలు సకాలంలో కురిశాయి. మా నియోజకవర్గంలో బ్రహ్మంసాగర్ రిజర్వాయరు కలదు. ఆ రిజర్వాయర్ లీకేజీని పూడ్చటానికి ₹80 కోట్లతో డయాఫ్రం వాల్ నిర్మాణం కొరకు, కెనాల్ వైడెనింగ్ కొరకు నిధులు కేటాయించి 17 టీఎంసీల నీటిని, వ్యవసాయం కొరకు, బద్వేలు మున్సిపాలిటీకి త్రాగునీటి కొరకు సహాయం చేశారు. ఇవే కాకుండా ఎలాంటి ఆధారం లేని మా నియోజకవర్గానికి వెయ్యికోట్లతో స్టైపుడ్ కంపెనీని తీసుకువచ్చారు, గత డిసెంబరు నెలలో ప్రారంభమైంది. ఇదొక్కటే

కాకుండా మా నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమం కొరకు ముఖ్యమంత్రిగారు ₹2,000కోట్లను కేటాయించారు. మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. మాది ఎస్సీ నియోజకవర్గం కావున బి.కోడూరులో రెసిడెన్షియల్ హాస్టల్‌లో డైనింగ్ హాలు చాలా అధ్వాన్న పరిస్థితులలో ఉంది, త్రాగునీటి సదుపాయం, కాంపౌండ్ వాల్ లేదు, మీద్వారా బి.కోడూరులో ఉండే రెసిడెన్షియల్ హాస్టల్‌కి, కలశపాడులో ఉండే రెసిడెన్షియల్ హాస్టల్‌కి మరమ్మత్తుల కొరకు నిధులను కల్పించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. గత ప్రభుత్వ కాలం నుంచి ఇప్పటికైనా నిధులు కేటాయించి అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణం పూర్తి చేయాలని మీద్వారా మహిళా, శిశు సంక్షేమ మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.30

శ్రీ చింతల రామచంద్రారెడ్డి (SRI CHINTHALA RAMACHANDRAREDDY) (పీలేరు): అధ్యక్షా, తిరుమల వేంకటేశ్వర స్వామి దర్శనం తరవాత దేశంలో మహారాష్ట్రలోని శిరిడీ సాయిబాబా దర్శనానికి అత్యధికంగా భక్తులు వెళుతున్నారు. తిరుమల తరవాత శిరిడీ చాలా ప్రఖ్యాతి చెందిన పుణ్యక్షేత్రమైంది. మన తెలుగువారే ఎక్కువ మంది సాయిబాబా భక్తులు. హైదరాబాద్, విజయవాడ నుంచే కాకుండా దేశవ్యాప్తంగా తెలుగువారంతా శిరిడీ సాయిబాబా దర్శనానికి వెళుతుంటారు. ముఖ్యంగా శిరిడీలో తెలుగువారి కోసం మన ఆంధ్రప్రదేశ్ నుంచి ఎవరైతే భక్తులు వెళుతున్నారో వాళ్లకు సౌకర్యాలు కల్పించేందుకు అక్కడ ఎంక్వైరీ కార్యాలయం, పి.ఆర్.ఒ. కార్యాలయం పెట్టాలని కోరుతున్నాను. అక్కడ వసతి సౌకర్యం కోసం అతిథిగృహం కడితే బాగుంటుంది. తిరుమల తిరుపతి దేవస్థానంలో మహారాష్ట్ర, తెలంగాణ, తమిళనాడుకి చెందిన వాళ్లను ట్రస్టుబోర్డు సభ్యులుగా నియమిస్తున్నారు. అదేవిధంగా శిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్టు బోర్డులో కనీసం ఒకర్నో, ఇద్దర్నో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారిని నియమిస్తే ఇక్కడ నుంచి వెళ్లే భక్తులందరికీ సౌకర్యాలు, సదుపాయాలు కలుగుజేసేందుకు అవకాశం ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి మన రాష్ట్రానికి చెందిన వారిని ఒకర్నో, ఇద్దర్నో శిరిడీ సాయిబాబా ట్రస్టు బోర్డులో నామినేట్ చేస్తే బాగుంటుందని తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. శిరిడీకి వెళితే అక్కడ దాదాపుగా చాలా మంది తెలుగువారే ఉన్నారు. శిరిడీ ఆంధ్రప్రదేశ్‌లో అంతర్భాగమా అనే విధంగా ఎక్కడ చూసినా హోటళ్ల పేర్లు కూడా తెలుగులో కనబడతాయి. భక్తులందరూ తెలుగు వాళ్లే. కాబట్టి మన తెలుగువారి కోసం అక్కడ ప్రత్యేకమైన సౌకర్యాలు కలుగుచేయవలసిన అవసరముంది. అక్కడ పి.ఆర్.ఓ. కార్యాలయం, ఎంక్వైరీ ఆఫీసు పెట్టాలి. కోపర్గావ్, మన్మాడ్, నాగర్‌సోల్ రైల్వేస్టేషన్లలోనే శిరిడీకి వెళ్లే తెలుగువారంతా దిగుతారు. కాబట్టి ఆ రైల్వే స్టేషన్లలో మన తెలుగువారి కోసం పి.ఆర్.ఒ. కార్యాలయం పెడితే అక్కడ దిగే భక్తులందరికీ గైడెన్స్, సలహాలు ఇచ్చేందుకు బాగుంటుంది. ముఖ్యంగా శిరిడీ సాయి ట్రస్టు బోర్డులో కూడా తిరుమల తిరుపతి దేవస్థానంలో మాదిరిగా ఒకర్నో, ఇద్దర్నో అపాయింట్ చేయాలని తమరి

ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. శిరిడీకి వెళ్లే తెలుగు వారి కోసం ప్రభుత్వం ఆలోచన చేయాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కారుమూరి వెంకట నాగేశ్వరరావు (SRI KARUMURI VENKATA NAGESWARARAO): గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను.

MR.SPEAKER: This House is adjourned for Tea Break.

(The House then adjourned at 10.33 a.m.)

ఉ.11.00

(THE HOUSE RE-ASSEMBLED AT 11:03 AM WITH HON'BLE SPEAKER IN THE CHAIR)

2024–25 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెటు) (ఓట్ ఆన్ అకౌంటు) సమర్పణ

(PRESENTATION OF ANNUAL FINANCIAL STATEMENT (BUDGET)(VOTE ON ACCOUNT) FOR 2024-2025)

MR.SPEAKER: Now, Budget presentation by the Minister for Finance.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): గౌరవనీయ అధ్యక్షా!

మీ అనుమతితో, 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఓట్–ఆన్–అకౌంట్ బడ్జెట్‌ను ఈ గౌరవ సభ ముందు ప్రతిపాదిస్తున్నాను.

2. గత ఐదేళ్లుగా మన రాష్ట్ర బడ్జెట్‌లను సమర్పించే అవకాశం నాకు దక్కిన అపూర్వ గౌరవంగా భావిస్తున్నాను.

ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రిగారికి, మీకు, ఈ సభకు, ఈ ఐదు సంవత్సరాలు సహకరించిన ఆర్థిక శాఖాధికారులు, సిబ్బంది అందరికీ నా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

3. ప్రజలకు సేవ చేస్తున్నప్పుడు మేము పొందుతున్న సంతోషకరమైన అనుభూతిని మహాత్మాగాంధీ గారి ఈ క్రింది మాటల ద్వారా తెలియజేస్తున్నాను.

"మిమ్మల్ని మీరు తెలుసుకోవడానికి గల ఉత్తమ మార్గం,
ఇతరుల సేవలో మిమ్మల్ని మీరు కోల్పోవడం."

4. ఐదేళ్ల క్రితం, నా మొదటి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నప్పుడు, మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మెహన్ రెడ్డి గారు, మా మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించారని చెప్పాను. ఇది మన

గౌరవ ముఖ్యమంత్రి గారు తన 3,648 కి.మీ పాదయాత్ర సమయంలో సమాజంలోని అన్ని వర్గాల నుండి, ముఖ్యంగా పేద, బడుగు మరియు బలహీన వర్గాలకు చెందిన ప్రజలను కలుసుకున్న సందర్భంలో గమనించిన అంశాల యొక్క ఫలితం. మా మ్యానిఫెస్టోలోని హామీలన్నింటినీ రాజకీయాలకు అతీతంగా, ప్రజలందరికీ నూటికి నూరు శాతం అందించడంలో గౌరవ ముఖ్యమంత్రి గారి పట్టుదల మమ్మల్ని ఉత్తేజ పరిచింది.

సమాజంలో ఎవ్వరినీ వదలివేయకుండా
అత్యంత బలహీనమైన వారికి ప్రాధాన్యతను ఇచ్చుటలో
స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి నిబద్ధత మా పాలనను ప్రతిబింబిస్తుంది.

5. అబ్రహం లింకన్ మాటలలో ప్రజాస్వామ్యం అంటే.....

"ప్రజల వలన, ప్రజల చేత, ప్రజల కొరకు"

అధ్యక్షా, అబ్రహం లింకన్ గారు ఒక చిన్న చెక్కతో నిర్మించబడిన పూరి గుడిసెలో జన్మించి, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాకు 1861-1865 వరకు 16వ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. తనకు తానుగా చదువుకొని లాయర్‌గా, పార్టీ లీడర్‌గా, సెనేటర్‌గా ఎదిగాడు. అమెరికా చరిత్రలో బహుశ అందరికన్నా గొప్ప ప్రెసిడెంట్‌గా, ప్రపంచ ప్రజాస్వామ్య చరిత్రలోనే గొప్ప నాయకునిగా పేరుగాంచారు. ఒకవైపు దక్షిణ అమెరికా రాష్ట్రాలు బానిసత్వం ఉండాలని, మరొకవైపు ఉత్తర అమెరికా రాష్ట్రాలు బానిసత్వాన్ని నిర్మూలించాలనే భేదాభిప్రాయాల కారణంగా సివిల్‌వార్ జరిగిన సమయంలో అప్పటి ప్రెసిడెంట్‌గా అబ్రహం లింకన్‌గారు చాలా ఇబ్బందికరమైన పరిస్థితులను ఎదుర్కొన్నారు. ఆ సమయంలో Gettysburg Address అనే గొప్ప ప్రసంగాన్ని ఇచ్చారు. నవంబరు, 19, 1963లో పెన్సిల్వేనియా స్టేట్‌లో గెటిజ్ బగ్ అనే ఊరిలో తాను ఈ ప్రసంగాన్ని ఇచ్చారు. ఆ సివిల్ వార్‌లో ఎంతోమంది చనిపోయారు. ముఖ్యంగా అమెరికాలో ఉత్తరాది రాష్ట్రాల తరఫున చనిపోయిన వారికి నివాళులర్పించేందుకు స్పీచ్‌లో వారు Urge the nation to ensure that these dead shall not have died in vain that this nation, under God, shall have a new birth of freedom and that government of the people, by the people, for the people, shall not perish from the earth.

ఎవరైతే యుద్ధంలో చనిపోయారో వారి చావు ఎట్టి పరిస్థితుల్లోనూ వృథా కాకుండా వారి సేవ వల్ల కొత్త దేశం ఏర్పడుతుంది. ఆ దేశం by the people of the people for the people ప్రపంచంలో శాశ్వతంగా ఉంటుందని అబ్రహం లింకన్ గారు చెప్పారు. ఈనాడు Gettysburg Address ప్రపంచ చరిత్రలో ఒక రాజకీయ నాయకుడు ఇచ్చిన ప్రసంగాల్లో అతి గొప్ప ప్రసంగంగా భావిస్తారు. నేను ఎందుకింత వివరంగా చెబుతున్నానంటే ఈ కొటేషన్స్, వాటిని చెప్పిన వారు ఎంతో గొప్పవారు. మా

ముఖ్యమంత్రిగారి ఆశయాలు, పాలన కూడా వాటికి అనుగుణంగా ఉన్నాయని నేను వివరించి చెబుతున్నాను. సభ ద్వారా రాష్ట్రప్రజలకు ప్రభుత్వ పాలసీలు అర్థం కావాలి, అసలు ఆ పాలసీలు ఎక్కడనుండి వచ్చాయి, వాటి మూలాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతో నేను చెబుతున్నాను.

6. మన దేశ ప్రజాస్వామ్యంలో ఈ సూక్తి పొందుపరచబడినది. సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం, ప్రజాస్వామ్యానికి మరియు న్యాయానికి మూలస్తంభాలుగా భావించిన మన భారత రాజ్యాంగ పితామహుడు డా.బి.ఆర్ అంబేడ్కర్ గారికి భారత ప్రజాస్వామ్యం చాలా రుణపడి ఉంది. మన రాజ్యాంగ నిర్మాత మరియు దార్శనికులైన వీరికి నివాళులు అర్పిస్తూ, మా ప్రభుత్వం విజయవాడలోని స్వరాజ్ మైదానంలో ప్రపంచంలోనే అత్యంత ఎతైన 125 అడుగుల డాక్టర్ అంబేడ్కర్ విగ్రహం – 'స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్' ను ఏర్పాటు చేసింది. ఆయన ఆశయాలు మా ప్రభుత్వానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.

మా ప్రభుత్వం ఈ ఇద్దరి దార్శనికుల ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకువచ్చింది. మా ప్రభుత్వం ప్రజల యొక్క, ప్రజల చేత, ప్రజల కోసం పనిచేసే ప్రజా ప్రభుత్వమని నిరూపించింది. అసమానతలను రూపుమాపడం, వెనుకబడిన వర్గాల వారికి రక్షణ మరియు సాధికారతను ఇవ్వడం; నాణ్యమైన విద్య, పోషణ, ఆరోగ్య సంరక్షణ, జీవనోపాధి కల్పించే కార్యక్రమాలు చేపట్టడానికి ఆర్థిక సహాయం చేయడం లాంటివి మాప్రభుత్వ నైతిక బాధ్యతగా భావిస్తోంది. సుస్థిరమైన అభివృద్ధికి ఇవన్నీ అత్యంత ముఖ్యమైన సూచికలు అని మా ప్రభుత్వం నమ్ముతోంది.

7. మన గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వం, సేవా స్ఫూర్తి మరియు మార్గదర్శకత్వంతో మా ప్రభుత్వం అడుగడుగునా ప్రేరణ పొంది, వాగ్దానాల అమలులో మరియు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో సఫలీకృతం అయ్యింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రజల సంక్షేమం పట్ల ప్రదర్శించిన అంకితభావం మరియు బాధ్యత, 2000 సంవత్సరాల క్రితం అర్థశాస్త్రాన్ని రచించిన కౌటిల్యుడు చెప్పిన సూత్రాలను ప్రతిబింబింపచేస్తున్నాయి.

"యః ప్రజాః సుఖే సుఖినోన్తరా రామాః, తదర్థ స్యార్థేషు పరేషు నియంతారః"

అంటే పాలకుడు అనే వాడు తన ప్రజల ఆనందాన్ని మరియు శ్రేయస్సును తన సొంత ఆనందం మరియు శ్రేయస్సుగా భావించేవాడు.

అర్థశాస్త్ర రచయిత కౌటిల్యుడిని మనం చాణక్యుడు, విష్ణుగుప్తుడు అని కూడా పిలుస్తాము. ఆయన గొప్ప విద్యావేత్త, రచయిత, తత్త్వవేత్త, ఆర్థికవేత్త, న్యాయవేత్త. ఆయన తనకున్న శక్తియుక్తులతో మౌర్య వంశానికి ముఖ్యంగా చంద్రగుప్త మౌర్యునికి చీఫ్ అడ్వైజర్‌గా ఉండేవారు. తాను రాసిన అర్థశాస్త్రంలో ఎన్నో విషయాలు పొందుపరచారు. సాధారణంగా అర్థశాస్త్రంలో యుద్ధానికి సంబంధించి విషయాలు ఉన్నాయని అనుకుంటారు. వాస్తవానికి యుద్ధానికి సంబంధించిన విషయాల కంటే

అర్థశాస్త్రంలో పరిపాలన, పన్నులు విధించడం, ప్రజా సంక్షేమం, సంక్షేమానికి తగిన పాలన గురించిన అంశాలు ఎక్కువగా ఉన్నాయి. అర్థశాస్త్రంలో చాణక్యుడు ఏదైతే చెప్పారో అటువంటి పాలనను గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మా ప్రభుత్వం అందిస్తున్నదని ఎటువంటి సంకోచం లేకుండా తెలియచేస్తున్నాము.

8. విభజన అనంతరం ఏర్పడిన ప్రతికూల పరిస్థితులలో కూడా అత్యంత ప్రగతిశీల రాష్ట్రాలలో మన రాష్ట్రం తన స్థానాన్ని తిరిగి సాధించడానికి ఎంత కష్టమైనా సరే, ఏ సవాలునైనా అధిగమిస్తూ అవకాశాలను అందిపుచ్చుకోగలదని మన గౌరవ ముఖ్యమంత్రి గారి దృఢ విశ్వాసం.

వినూత్న పరిపాలనా ఆవిష్కరణలు:

9. రాష్ట్ర విభజన తరవాత, జటిలమైన విభజన సమస్యలతో మరియు నష్టాలతో ఇబ్బంది పడుతున్నప్పటికీ, ఉన్నత ఆశయాలతో మరియు నూతన శక్తితో రాష్ట్రాన్ని పునర్‌నిర్మించుకోవడానికి మా ప్రభుత్వం శాయశక్తులా ప్రయత్నిస్తోంది.

10. మన రాష్ట్ర సమస్యలను అధిగమించాలంటే పాత మరియు మూస పద్ధతులలో కాకుండా, ఒక సరికొత్త విధానంతో మాత్రమే అభివృద్ధిని సాధించగలమని గౌరవ ముఖ్యమంత్రిగారు తాను చేసిన సుదీర్ఘ పాదయాత్ర అనుభవంతో తెలుసుకొన్నారు.

11. దీనికి అనుగుణంగా, అనేక మార్గ నిర్దేశక కార్యక్రమాలతో మా ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలుగా, ప్రజల జీవితాలలో వెలుగు నింపుతోంది. మా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నవరత్నాలు, మ్యానిఫెస్టోలోని ఇతర పథకాలు మరియు అమలుచేస్తున్న వివిధ వినూత్న కార్యక్రమాలు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా ఉన్నాయి. ఈ కార్యక్రమలు మెరుగైన ఫలితాలను అందించటం వలన, ప్రపంచవ్యాప్త మేధావులచే కూడా ప్రశంసలు అందుకుంటున్నాయి. కొత్త ఆలోచనలను, ఆవిష్కరణలను మరియు ఇంతకు ముందు ఎన్నడూ లేని విధానాలను కనీ వినీ ఎరుగని రీతిలో అమలు పరచడం వలన తక్కువ సమయంలోనే మా ప్రభుత్వం సంతృప్త స్థాయిలో ప్రజలందరి జీవితాలలో గణనీయమైన మార్పు తీసుకురాగలిగింది.

ప్రముఖ ఆర్థికవేత్త, గొప్ప తత్వవేత్త జె.ఎం.కీన్స్ మొట్టమొదటిసారిగా ప్రపంచానికి మైక్రో ఎకనామిక్స్ అనే పదాన్ని ప్రపంచానికి తెలియచేశారు. స్థూల అర్థశాస్త్రం. తన ప్రతిభతో 20వ శతాబ్దంలో దాదాపు అందరిని ప్రభావితం చేయగలిగారు. 1930లో ప్రపంచంలో కలిగిన ఆర్థిక మాంద్యం వచ్చినప్పుడు తాను కొత్త సిద్ధాంతాన్ని ప్రతిపాదించి దానిపై గొప్ప పుస్తకాన్ని రచించారు. The General Theory of Employment, Interest and Money published in the year 1936. 1936లో The General Theory of Employment, Interest and Money పుస్తకాన్ని రచించారు. ఏదైనా ఆర్థికమాంద్యం ఉన్నప్పుడు ప్రభుత్వం ఇంకా ఎక్కువ ఖర్చుపెట్టవలసిన అవసరముంది, అప్పుడే

ఆ మాంద్యం నుండి బయటపడతామనే థియరీని ప్రపంచానికి చాటి చెప్పాడు. అప్పటివరకూ ఏ దేశమైనా, ఏ వ్యక్తి అయినా డిప్రెషన్ ఉన్నప్పుడు ఖర్చు కంట్రోల్ చేసుకోవాలని అనుకునేవారు. అప్పటినుండి ఆర్థికంగా తక్కువగా ఉన్నప్పుడు ఇంకా కొంచెం ఖర్చుచేయాలని ఆయన అన్నారు. His radical idea that Government should spend money that they don't have has actually saved Capitalism. ప్రభుత్వం దగ్గర డబ్బులు లేకున్నా కూడా ఆర్థిక మాంద్యం ఉన్నా, ఇబ్బందులున్నా ఇంకా కొద్దిగా ఖర్చుచేయవలసిన అవసరముందని తెలిపారు.

ప్రముఖ ఆర్థిక వేత్త జె.ఎం.కీన్స్ మాటలలో.....

"ప్రభుత్వానికి ముఖ్యమైన బాధ్యత ఏమిటంటే,
ఇతరులు ఇప్పటికే చేస్తున్న పనులు చెయ్యడం.లేదా
అవే పనులు కొంచం మెరుగ్గా లేదా అధ్వాన్నంగా చెయ్యడం కాదు,
కానీ ఇప్పటి వరకు అసలు ఎవ్వరు చేయని పనులు చెయ్యడం."

మా ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు, గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టిన పాలనా సంస్కరణలు ఇప్పటివరకూ ఎవరూ చేయలేదని గర్వంగా చెబుతున్నాను.

12. మా ప్రభుత్వం యొక్క కొన్ని ముఖ్యమైన వినూత్న కార్యక్రమాల ప్రభావము మరియు వాటి సత్ఫలితాలను గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

I. సుపరిపాలిత ఆంధ్ర

పాలనా వికేంద్రీకరణ – గడప వద్దకే ప్రభుత్వం

13. ప్రజల సాధికారత మరియు వికేంద్రీకరణలు సుపరిపాలన మరియు అభివృద్ధికి అత్యంత ముఖ్యమైనవి. వీటిని ప్రజల చెంతకు తీసుకు వెళ్ళే దిశగా మా ప్రభుత్వం అనేక చర్యలను చేపట్టింది. ఇందులో భాగంగా గ్రామస్థాయి నుంచీ ప్రభుత్వాన్ని పటిష్టపరచడం, విస్తృత స్థాయిలో పాలనా విభాగాలను పునర్వ్యస్థీకరించడం మరియు సమాజంలోని వివిధ వర్గాల వారికి సాధికారితను అందించడం జరిగింది.

14. పాలనా వికేంద్రీకరణలో భాగంగా జిల్లాలు మరియు పోలీస్ వ్యవస్థ పునర్వ్యవస్థీకరణ మాత్రమే కాకుండా, స్థానిక సంస్థలను బలోపేతం చేయడమైనది. కమ్యూనిటీ కాంట్రాక్టుల విధానము, స్థానిక పాలనలో పౌరుల చురుకైన భాగస్వామ్యాన్ని మరియు యాజమాన్య భావాన్ని ప్రోత్సహించి, చిట్ట చివరి స్థాయి వరకు ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరిచింది.

15. దాదాపు 1 లక్ష 35 వేల మంది ఉద్యోగులతో 15,004 గ్రామ మరియు వార్డు సచివాలయాలను ఏర్పాటుచేయడం, 2 లక్షల 66 వేల మంది వాలంటీర్ల నియామకం చేయడం ద్వారా సకాలంలో అర్హులైన లబ్ధిదారులందరికీ ఎటువంటి లోపాలు లేకుండా పారదర్శకంగా సంక్షేమ పథకాలు మరియు పౌర కేంద్రీకృత సేవలు గడప గడపకు అందించగలుగుతున్నాము.

16. అందుబాటులో ఉన్న వనరులను సముచితంగా వినియోగించి జిల్లాల సంఖ్యను 13 నుండి 26కు, రెవెన్యూ డివిజన్‌లను 52 నుండి 77కి పెంచడం ద్వారా మా ప్రభుత్వం పరిపాలనాపరమైన పునర్‌నిర్మాణాన్ని చేపట్టింది. కొత్తగా ఏర్పాటు చేసిన 25 రెవెన్యూ డివిజన్‌లలో కుప్పం కూడా ఒకటి. ఇది ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడంతోపాటు, ప్రభుత్వాన్ని మరింత జవాబుదారీగా మరియు సమర్థవంతంగా చేసింది. నూతన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయాల నిర్మాణం ప్రజలకు సేవలను మరింత చేరువ చేస్తాయి.

17. పౌరుల రక్షణ మరియు భద్రతను పెంపొందించడానికి, మా ప్రభుత్వం పునర్‌వ్యవస్థీకరణలో భాగంగా అవసరమైన చోట కొత్త పోలీసు సబ్-డివిజనల్‌లను మరియు పోలీసు స్టేషన్‌లను ఏర్పాటు చేసింది. ఉదాహరణకు, కుప్పం పోలీస్ సబ్-డివిజన్‌ను ఆరు పోలీసు స్టేషన్‌ల పరిధితో ఏర్పాటు చేయడం జరిగింది.

అధ్యక్షా, మధ్యలో కుప్పం పోలీస్ సబ్-డివిజన్ అని ఎందుకు చెబుతున్నానంటే మాకు వేరే ఆలోచన ఏమీ లేదు. ప్రతిపక్ష పార్టీ నాయకులు నేడు సభలో లేరు. మా ప్రభుత్వ పాలనలో అందరికీ సమాన రక్షణ, భద్రతను కల్పిస్తున్నాము. ఎవరినీ తక్కువ, ఎక్కువ చూడకుండా need based governance ఇచ్చామని తెలియచేసేందుకు ఈ మాటలు చెబుతున్నాను. ఈరోజు ఈ సమయంలో రెవెన్యూ డివిజన్, పోలీస్ సబ్-డివిజన్ కుప్పంకు వచ్చిందంటే అది మా ప్రభుత్వ పరిపాలనకు చిహ్నమని తెలియచేస్తున్నాను.

ప్రతి జిల్లాలో దిశా పోలీస్ స్టేషన్‌లు ఏర్పాటు చేయటమే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా పుణ్యక్షేత్రాలు మరియు పర్యాటక ప్రాధాన్యత కలిగిన 20 ముఖ్య ప్రాంతాలలో పర్యాటక పోలీసు స్టేషన్లు ప్రారంభించబడ్డాయి. భద్రతా మౌలిక సదుపాయాలు పెంచటం ద్వారా ప్రజా భద్రత మరింత మెరుగుపడింది.

18. **గడప గడపకు మన ప్రభుత్వము** అనే కార్యక్రమం ద్వారా ప్రజా ప్రతినిధులు పౌరుల నుండి నేరుగా ప్రాథమిక సౌకర్యాలు మరియు మౌలిక సదుపాయాల అవసరాలను తెలుసుకొని వాటిని సమకూర్చడం ద్వారా, బాధ్యతాయుతమైన పాలనను అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అత్యధిక ప్రాధాన్యత కలిగిన 58,288 పనులను ₹2,356 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేయగా, ఇప్పటివరకు ₹729 కోట్లతో 17,239 పనులు పూర్తయ్యాయి.

19. రాష్ట్రంలో భాగస్వామ్య ప్రజాస్వామ్యాన్ని ముందుకు తీసుకువెళ్ళడమే కాకుండా, స్థానిక సంస్థలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడానికి మా ప్రభుత్వం నాల్గవ రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సులను ఆమోదించి, ఐదవ రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని కూడా ఏర్పాటు చేసింది.

II. సామర్థ్య ఆంధ్ర

పరిపూర్ణ మానవ అభివృద్ధి – పౌరులపై పెట్టుబడి

ఐక్యరాజ్యసమితి మాజీ అధ్యక్షులు – కోఫీ అన్నన్ గారి మాటలలో...

"జ్ఞానం అనేది శక్తి. సమాచారం అనేది స్వేచ్ఛ.

విద్య అనేది ప్రతి సమాజంలో, ప్రతి కుటుంబంలో పురోగతికి పునాది."

ఐక్యరాజ్యసమితి మాజీ అధ్యక్షులు కోఫీ అన్నన్ గారి మాటలు మనం గుర్తు చేసుకోవాలి. వారు 1997-2006 వరకూ దాదాపు పది సంవత్సరాలు పనిచేశారు. ఐక్యరాజ్యసమితిలో పనిచేస్తున్న స్టాఫ్ నుండి మొట్టమొదటిసారిగా సెక్రటరీ జనరల్ అయిన వ్యక్తి కోఫీ అన్నన్ గారు. ఆయన ప్రపంచానికి అందించిన సేవలకు గాను 2001 సంవత్సరంలో నోబెల్ శాంతి బహుమతి గెలుచుకున్నారు.

20. ఏ దేశానికైన పౌరులే ఎనలేని సంపద. రాష్ట్ర వృద్ధికి, ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా పౌరుల సామర్థ్యాలను అభివృద్ధి చేయటం ప్రభుత్వాల యొక్క ముఖ్యమైన కర్తవ్యం. ఈ దృష్టితో, మా ప్రభుత్వం గత ఐదేళ్లలో మానవ మూలధన అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిచ్చింది.

21. మానవవనరుల అభివృద్ధిపై పెట్టే పెట్టుబడి మారుతున్న కాలానికి అనుగుణంగా కలిగే ఆర్థిక ఒడిదుడుకులను తట్టుకొని నిలబడగలిగే శక్తి సామర్థ్యాలను పెంపొందించి, సమ్మిళిత వృద్ధిని సాధించటానికి దోహదపడుతుంది. అందరికీ సమాన అవకాశాలను అందించే సమాజ నిర్మాణం అసాధ్యం కాదని, నిజానికి సుసాధ్యమేనని నిరూపించడానికి మా ప్రభుత్వం విద్య, ఆరోగ్యం, నైపుణ్యాల సమ్మేళనం ద్వారా నిరంతరం కృషి చేస్తున్నది.

22. మన పిల్లలను ప్రపంచ స్థాయి పోటీకి సిద్ధం చేయడానికి, మాప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో **ఆంగ్ల మాధ్యమ విద్యను** ప్రవేశపెట్టింది. మన రాష్ట్రంలో ఉన్న 1000 పాఠశాలలలో చదువుకునే 4,39,595 మంది విద్యార్థులను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సి.బి.ఎస్.ఈ.) పరిధిలోనికి తీసుకువచ్చాము. అంతేగాక అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో ఇంటర్నేషనల్ బాకలారియాట్ (IB) పాఠ్య ప్రణాళిక క్రిందకు ప్రవేశ పెట్టాలని, ప్రతి ఒక్క విద్యార్థికీ TOEFL ధృవీకరణ పత్రాన్ని అందించాలని మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది.

23. వినూత్న పద్ధతుల ద్వారా విద్యాభ్యాసాన్ని సులభతరం చేయడానికి, అన్ని పాఠశాలలలో 62 వేల ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్‌లను మాప్రభుత్వం వినియోగంలోకి తీసుకువచ్చింది. స్వీయ అభ్యాసనను ప్రోత్సహించడానికి పాఠ్య అంశాలతో కూడిన 9,52,925 ట్యాబ్‌లను ఉచితంగా విద్యార్థులకు అందించాము. దీని వలన తరగతి గదిలో బోధన మరియు అభ్యాసన ఫలితాలు అద్భుతంగా మెరుగవ్వడం ద్వారా, 4వ తరగతి నుండి 12వ తరగతి వరకు 34లక్షల 30వేల మంది విద్యార్థులు మరింత ప్రతిభావంతులు అయ్యారు.

24. **నూతన విద్యా విధానం 2020**కి అనుగుణంగా 14,255 అంగన్‌వాడీ కేంద్రాలు సమీపంలో ఉన్న ప్రాథమిక పాఠశాలల ఆవరణలోకి తీసుకురాబడ్డాయి, మరియు 4,470 ప్రాథమిక పాఠశాలలు సమీపంలో ఉన్న ఉన్నత పాఠశాలల ఆవరణలోకి తీసుకురాబడ్డాయి. ఈ విధానం ద్వారా బోధనా నాణ్యత మెరుగుపడి పిల్లలకు అర్హత కలిగిన సబ్జెక్ట్ ఉపాధ్యాయులను చేరువ చేయగలిగాము.

25. మా ప్రభుత్వం **జగనన్న విద్యా కానుక** ద్వారా ఏటా దాదాపు 47 లక్షల మంది పిల్లలకు ప్రయోజనం చేకూర్చే విధంగా 3,367 కోట్ల రూపాయల ఖర్చుతో యూనిఫామ్‌లు, బ్యాగ్‌లు, బూట్లు, పాఠ్యపుస్తకాలు మొదలైన వాటితో కూడిన పాఠశాల-కిట్‌లను అందించింది. 55,607 అంగన్‌వాడీ కేంద్రాలకు యాక్టివిటీ ఆధారిత అభ్యాసానికి సంబంధించిన 26 అంశాలతో కూడిన ప్రీ-స్కూల్ కిట్‌లు పంపిణీ చేయబడ్డాయి.

26. **మన బడి-నాడు నేడు** పథకం 56,703 ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు మరియు జూనియర్ కళాశాలలలో అభ్యసించే వాతావరణాన్ని మెరుగుపరిచింది. ఫర్నీచర్, త్రాగునీరు, మెరుగైన పారిశుధ్యం వంటి చక్కటి సౌకర్యాలతో కూడిన తరగతి గదులతో 15,715 పాఠశాలలు ఈ పథకం మొదటి దశ క్రింద పూర్తయ్యాయి. రెండవ దశ క్రింద 22,344 పాఠశాలలలో ఇప్పటివరకు ₹7,163 కోట్లు ఖర్చుచేశారు. ఈ పథకం వలన 99.81 శాతం పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలను అందించగలిగాము.

27. 43 లక్షల కంటే ఎక్కువ మంది విద్యార్థులకు రుచికరమైన మరియు నాణ్యమైన ఆహారాన్ని అందించడానికి **జగనన్న గోరుముద్ద** పథకం ద్వారా మధ్యాహ్న భోజనం పునరుద్ధరించబడింది. ఈ పథకం క్రింద ఏడాదికి ₹1,910 కోట్లు ఖర్చు అవుతున్నాయి. ఇది గత ప్రభుత్వం చేసిన ఖర్చు కంటే నాలుగు రెట్లు ఎక్కువ. పోషకాహార లోపం మరియు రక్తహీనతను పరిష్కరించేందుకు 77 గిరిజన మండలాలలో **వై.ఎస్.ఆర్. సంపూర్ణ పోషణ ప్లస్** పథకాన్ని, ఇతర ప్రాంతాలలో **వై.ఎస్.ఆర్. సంపూర్ణ పోషణ** పథకాన్ని అమలు చేశాము. ఈ పథకం ద్వారా 35 లక్షల 71 వేల మంది మహిళలు మరియు పిల్లలు ప్రయోజనం పొందుతున్నారు. 15 నుండి 49 సంవత్సరాల మధ్య వయసులో ఉండి రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణుల శాతం 2019 నాటికి 53.71 శాతం కాగా, 2023 నాటికి అది

24.66 శాతానికి తగ్గింది. అలాగే, ఎదుగుదల లోపాన్ని ఎదుర్కొంటున్న పిల్లల శాతం 2019 నాటికి 31.2 శాతం కాగా, 2023 నాటికి అది 6.84 శాతానికి తగ్గింది.

Preamble Introductionలో గత ఐదు సంవత్సరాల పాలనలో వచ్చిన ఔట్‌కం చాలా ముఖ్యమైనది. గత ఐదు సంవత్సరాలుగా మా ప్రభుత్వం చేసిన పనుల అచీవ్‌మెంట్ నేను తెలియచేస్తున్నాను.

ఉన్నత విద్య

ప్రముఖ ఆర్థిక వేత్త శ్రీ అమర్త్యసేన్ మాటలలో....

'' విద్య మనల్ని మనుషులుగా చేస్తుంది. మన ఆర్థిక అభివృద్ధిని, సామాజిక సమానత్వాన్ని లింగ సమానత్వాన్ని ప్రోత్సహిస్తుంది. మన జీవితాలను అన్ని రకాలుగా మార్చే సామర్థ్యం విద్య మరియు భద్రతలకు ఉన్నాయి ''

అమర్త్యసేన్ ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆర్థికవేత్తలలో ఒకరు. వారు గొప్ప తత్త్వవేత్త. 1998లో వారికి నోబెల్ బహుమతి ఇవ్వబడింది. ప్రపంచానికి మొట్టమొదటిసారిగా మానవ అభివృద్ధి సూచి (Human Development Index) ప్రాముఖ్యతను తెలియచేశారు. సంక్షేమ ఆర్థికస్థితి, సోషల్ జస్టిస్ గురించి ప్రపంచానికి చాలా చక్కగా చెప్పారు. వారు Poverty and Famines అనే ఒక పుస్తకం రాశారు. కరవు గురించి వారు చెప్పిన నిర్వచనం చాలా ముఖ్యమైనది. వాతావరణాన్ని తనకు అనుగుణంగా మనిషి సరైన రీతిలో తీర్చిదిద్దుకోనందువల్ల కరవు సృష్టి కాబడుతుందని చెప్పారు. వారికి నోబెల్ బహుమతితోబాటు 1999లో భారతదేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న ఇచ్చి సత్కరించడమైంది.

28. మన గౌరవ ముఖ్యమంత్రిగారు విద్యపై చేసే ఎలాంటి ఖర్చునైనా రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు కోసం పెట్టే పెట్టుబడిగానే పరిగణిస్తారు. అర్హులైన విద్యార్థులందరికీ ఉచితంగా ఉన్నత విద్యను అందించే పూర్తి బాధ్యతను వహిస్తున్న ఏకైక రాష్ట్రం మన రాష్ట్రమే.

29. **జగనన్న విద్యా దీవెన** ద్వారా ₹11,901 కోట్లు మరియు **జగనన్న వసతి దీవెన** ద్వారా ₹4,276 కోట్లు ఖర్చు చేయడం వలన, ఇప్పటి వరకు 52 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరింది. ఉన్నత విద్యలో డ్రాప్-అవుట్ శాతం 2018-19 సంవత్సరంలో 20.37 శాతం కాగా, 2022-23 సంవత్సరంలో 6.62 శాతంకి గణనీయంగా తగ్గింది. మధ్యలోనే చదువు ఆపేస్తున్న విద్యార్థుల శాతం గణనీయంగా తగ్గటానికి పై రెండు పథకాలు సమర్థవంతంగా అమలు చేయడమే కారణమని గౌరవ సభకు తెలియజేస్తున్నాను.

30. ప్రపంచవ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన 50 విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించటం కోసం, ఎంపిక కాబడిన ప్రతీ పేద విద్యార్థికి **జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం** క్రింద ₹1 కోటి 25 లక్షల ఖర్చు వరకు ప్రభుత్వమే బాధ్యతను తీసుకుంటుంది. ఇప్పటి వరకు షెడ్యూలు కులాల, షెడ్యూలు తెగల, వెనుకబడిన తరగతుల మరియు అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన 1,858 మంది విద్యార్థులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందారు.

31. రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్షా 95 వేల కంటే ఎక్కువ మంది గ్రాడ్యుయేట్‌లు స్వల్పకాలిక ఇంటర్న్‌షిప్‌ను పూర్తి చేయగా, వీరిలో చాలా మంది మైక్రోసాఫ్ట్, సేల్స్‌ఫోర్స్, AWS, పాలో ఆల్టో, బ్లూప్రిజం మొదలగు బహుళ జాతి కంపెనీలలో ప్రస్తుతం పని చేస్తున్నారు.

32. దేశంలోనే తొలిసారిగా మన రాష్ట్రంలోని ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో వైద్య మరియు దంత వైద్య కోర్సులలో 50శాతం కోటాను, మిగతా అన్ని కోర్సులలో 35శాతం కోటాను ప్రభుత్వ కోటాగా మా ప్రభుత్వం కేటాయించింది. దీని ఫలితంగా 2,118 మంది విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో చేరగలుగుతున్నారు.

ఆరోగ్య సంరక్షణ

పురాతన రోమన్ సామెత ప్రకారం.....

''సాలస్ పాపులి సుప్రీమ లెక్స్ ఎస్టో'' అంటే,

''ప్రజల ఆరోగ్యమే అత్యున్నత చట్టం''

33. రాష్ట్ర ప్రజలందరికి ఆరోగ్య సంరక్షణ సేవలను సమర్థవంతంగా అందించటంలో ప్రజారోగ్య మౌలిక సదుపాయాలు కీలక పాత్రను పోషిస్తాయి. **ఆరోగ్య రంగంలో నాడు-నేడు** పథకాన్ని అమలు చేయటం ద్వారా మా ప్రభుత్వం ఉప ఆరోగ్య కేంద్రాల నుండి మొదలుకుని బోధనా ఆసుపత్రుల వరకు ₹16,852 కోట్లను ఖర్చు చేసి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందిస్తున్నాము. అంతేకాక 1,142 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నిర్విరామంగా రోజుకు రెండు షిఫ్ట్‌లతో పనిచేసేలా పునరుద్ధరించబడ్డాయి.

34. ప్రజలకు వారి ఇంటె వద్దే ఆరోగ్య సేవలు అందించాలనే ఆలోచనతో మా గౌరవ ముఖ్యమంత్రిగారు **ఫ్యామిలీ డాక్టరు** అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 2,284 మంది వైద్యులతో, 14 రకాల వైద్య పరీక్షలను, 105 రకాల మందులను ప్రజలకు అందుబాటులోనికి తీసుకునిరావడం జరిగింది.

35. ఫ్యామిలీ డాక్టరు సేవలతో పాటు, మండలానికి కనీసం ఒక యూనిట్ చొప్పున **108-అంబులెన్స్** సర్వీసులను మరియు **104-సంచార ఆరోగ్య వాహన** బృందాలను ఏర్పాటు చేయటం జరిగింది.

36. **డా.వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ** పథకాన్ని మరింత ఎక్కువ మందికి చేరువ చేసే ఆలోచనతో కుటుంబ ఆదాయ అర్హత పరిమితి ₹2 లక్షల 50 వేల నుండి ₹5 లక్షల వరకు పెంచడం, సంవత్సరానికి ₹25 లక్షల వరకు నగదు రహిత వైద్య సేవలను అందించడం జరుగుతుంది. క్యాన్సర్ వంటి క్లిష్టమైన వ్యాధులకు ఎటువంటి పరిమితి లేకుండా ఈ పథకాన్ని వర్తింపచేస్తున్నాం. అలాగే ఆరోగ్యశ్రీ పరిధిని 1,059 వ్యాధుల సంఖ్య నుండి 3,257 వ్యాధులకు పెంచుతూ, హైదరాబాదు, చెన్నై మరియు బెంగుళూరు వంటి నగరాలకు కూడా విస్తరించడం జరిగింది. ఈ విస్తరణ వలన 2014-19 మధ్యకాలంలో 13 లక్షల 82 వేల మంది ఈ పథకం క్రింద లబ్ధిపొందగా, 2019-23 మధ్య కాలానికి వారి సంఖ్య 35 లక్షల 91 వేలకు పెరిగింది. అంతేకాకుండా కిడ్నీ రోగులకు కార్పోరేట్ స్థాయి చికిత్సను ఉచితంగా అందించడానికి 200 పడకల డా.వై.ఎస్.ఆర్. కిడ్నీ రీసెర్చ్ మరియు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, పలాసలో స్థాపించబడింది.

37. **డాక్టర్ వై.ఎస్.ఆర్. ఆరోగ్య ఆసరా పథకం** క్రింద శస్త్రచికిత్స అనంతర జీవనోపాధి భత్యంగా రోజుకు ₹225 అందించబడుతుంది. డిసెంబర్ 2019 నుండి ఈ పథకం క్రింద 25 లక్షల మంది రోగులకుగాను ₹1,366 కోట్లు అందించాము.

38. **జగనన్న ఆరోగ్య సురక్ష పథకం** ద్వారా 10,574 ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించి రాష్ట్రంలోని 1 కోటి 67 లక్షల కుటుంబాలకు ఉచితంగా ఆరోగ్య సేవలు మరియు మందులు అందించడం జరిగింది.

I will slightly deviate from the speech. ఎంతోమంది ప్రతిపక్ష పార్టీవారు రాష్ట్రంలో ఎంప్లాయ్‌మెంట్ ఎక్కడుంది అని అసత్య ప్రచారం చేస్తున్నారు. దానికి ముఖ్యమైన సమాధానం ఈ క్రింది పేరా.

39. నాణ్యమైన వైద్యాన్ని అందించే దిశగా 53,126 మంది ఆరోగ్య సంరక్షణ సిబ్బందిని నియమించడం జరిగింది. జాతీయ స్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రులలో స్పెషలిస్ట్ వైద్యుల పోస్టుల ఖాళీలు సగటు 61 శాతం ఉండగా, మా ప్రభుత్వం దానిని 4 శాతం కంటే తక్కువకు తగ్గించి, దేశంలోనే గుర్తించదగిన ఘనతను సాధించింది.

నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ

19వ శతాబ్దానికి చెందిన ప్రముఖ ఆంగ్ల రచయిత మరియు తత్వవేత్త అయిన జాన్ రస్కిన్ మాటలలో.....

"నైపుణ్యం అనేది ఏకీకృత శక్తితో కూడిన

అనుభవం, బుద్ధి మరియు ఆసక్తుల సమ్మేళనం"

40. పరిశ్రమల అవసరాలకు సరిపోయే విధంగా స్థిరమైన వృద్ధిని సాధించేందుకు మన రాష్ట్ర యువతను సంబంధిత నైపుణ్యాలతో శక్తివంతం చేయడానికి మా ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో కట్టుబడి ఉంది. పటిష్టమైన పరిశ్రమ భాగస్వామ్యాలు, నాణ్యమైన మౌలికసదుపాయాలు మా ప్రభుత్వం కల్పించగలిగింది. విభిన్న నైపుణ్య అవసరాలను తీర్చడం కోసం నైపుణ్య విశ్వవిద్యాలయము, కళాశాలలు మరియు హబ్‌లతో కూడిన క్యాస్కేడింగ్ స్కిల్ ఎకోసిస్టమ్ ద్వారా అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేయడం జరిగింది. ఇప్పటివరకు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో 192 స్కిల్ హబ్‌లు మరియు పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయిలో 27 స్కిల్ కాలేజీలు స్థాపించటం ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరములో 21 రంగాలలో లక్షా 6 వేల మంది అభ్యర్థులకు శిక్షణ ఇవ్వగా వీరిలో 95 శాతం మంది ఉద్యోగ అవకాశాలు పొందారు.

41. విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి 201 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలలో వర్చువల్ ల్యాబ్‌లు మరియు క్లాస్ రూమ్‌లు ఏర్పాటుచేయడంతోపాటు, 14 పారిశ్రామిక శిక్షణా కేంద్రాలలో కియా మోటార్స్, మారుతీ, టయోటా, ఇసుజు, హిటాచీ, సామ్‌సంగ్ మొదలైన సంస్థల సహాయంతో అధునాతన యంత్రాలు మరియు యంత్ర పరికరాలతో ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నాము.

III. మన మహిళా మహారాణుల ఆంధ్ర

మహిళా సాధికారత – నారీ శక్తి

డా.బి.ఆర్. అంబేడ్కర్‌గారి మాటలలో.....

" ఒక సమాజం యొక్క పురోగతిని,

ఆ సమాజం యొక్క మహిళలు సాధించిన పురోగతి స్థాయిని బట్టి నేను కొలుస్తాను"

పరిచయం అక్కర్లేని మహానుభావుడు డా. బి.ఆర్. అంబేడ్కర్ గారు. ఈమధ్యనే రాష్ట్రప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు 125 అడుగుల విగ్రహాన్ని విజయవాడలో ఏర్పాటు చేశారు. ఆ రోజుల్లో భారతదేశం నుండి విదేశాలకు వెళ్లి చదువుకోవడమే చాలా అరుదు. అటువంటి పరిస్థితుల్లో చిన్న దళిత కుటుంబం నుండి 1923లో లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో, 1927లో కొలంబియా యూనివర్సిటీ ఆఫ్ అమెరికాలో రెండు చోట్ల పి.హెచ్.డి. పట్టా పొందారు. కష్టపడి చదువుకొని,

విదేశాలకు వెళ్లి, అక్కడి పద్ధతులను, విధానాలను గమనించి తిరిగి భారతదేశం వచ్చి వారి సేవలను అందించారు. రాజ్యాంగం రచించారు. వారిని అందుకే మనం అంతగా గౌరవిస్తాము.

42. జనాభాలో సగం మంది సంక్షేమం మరియు సాధికారతకు నోచుకోకపోతే ఏ రాష్ట్రమైనా పురోగతి సాధించలేదు. దీనిని గుర్తించి మా ప్రభుత్వం మహిళల సాధికారతపై దృష్టిసారించి భారీ స్థాయిలో అనేక వినూత్న కార్యక్రమాలను ప్రారంభించింది. మహిళలను ఆర్థిక వ్యవస్థలో సమాన భాగస్వాములుగా చేయడం ద్వారా వారు తమ కాళ్ళపై తాము నిలబడటమే కాకుండా అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. దీనిద్వారా ఆర్థిక అడ్డంకులను తొలగించుకొని విస్తృత ప్రయోజనాలు పొంది సాధికారత సాధిస్తున్నారు.

43. మహిళలు మరియు పిల్లల ఆరోగ్యం, రక్షణ మరియు వారి సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించేందుకు, 2021-22 ఆర్థిక సంవత్సరము నుండి జెండర్ మరియు చైల్డ్ బడ్జెట్‌లను ప్రవేశపెట్టడం జరిగింది.

44. సమాజములో సమానత్వం సాధించడానికి అవరోధంగా ఉన్న పేదరికాన్ని తొలగించాలనే లక్ష్యంతో, **జగనన్న అమ్మఒడి పథకము**ను ప్రవేశపెట్టి అందరికీ నాణ్యమైన విద్యను కల్పించాము. దీని క్రింద 43 లక్షల 61 వేల మంది మహిళా మహారాణులకు ₹26,067 కోట్లు అందించాము. ఈ పథకం వలన 1వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు 83 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం కలిగింది. దీని ఫలితంగా, ప్రాథమిక విద్యలో బడిలో చేరు విద్యార్థుల నికర నమోదు నిష్పత్తి 2019 సంవత్సరములో 87.80శాతము ఉండగా, 2023వ సంవత్సరము నాటికి 98.73శాతమునకు పెరిగింది. ఉన్నత మాధ్యమిక విద్యలో స్థూల నమోదు నిష్పత్తి 2019 సంవత్సరములో 46.88శాతము ఉండగా 2023 సంవత్సరము నాటికి 79.69కి పెరిగింది.

45. రాష్ట్రంలోని స్వయం సహాయక బృందాలకు సరైన మద్దతు ఇవ్వడంలో గత ప్రభుత్వం వైఫల్యం చెందడం వలన వీరు అప్పుల ఊబిలో కూరుకొని ఆర్థిక పతనావస్థకు చేరుకున్నారు. మా ప్రభుత్వం మేనిఫెస్టోలోని వాగ్దానానికి కట్టుబడి ఏప్రిల్ 11, 2019 సంవత్సరము నాటికి ఉన్న స్వయం సహాయక బృందాల యొక్క బకాయిలను తిరిగి చెల్లించడానికి **వై.ఎస్.ఆర్ ఆసరా పథకాన్ని** అమలుచేసింది. 2019 సంవత్సరము నుండి, 7 లక్షల 98 వేల స్వయం సహాయక సంఘాలలోని 78 లక్షల 94 వేల మంది మహిళా మహారాణులకు ఉపశమనం కల్పిస్తూ **వై.ఎస్.ఆర్ ఆసరా** కింద ₹25,571 కోట్లు తిరిగి చెల్లించడం జరిగింది.

46. మా ప్రభుత్వం **వై.ఎస్.ఆర్ సున్నా వడ్డీ** పథకము క్రింద గత ప్రభుత్వ హయాంలో మునుగడ కోల్పోయిన స్వయం సహాయక బృందాలను క్రియాశీలం చేయటానికి మహిళా మహారాణులకు

₹4,969కోట్లు పంపిణీ చేసింది. ఫలితంగా18.36 శాతముగా ఉన్న మొండి బకాయిలు గణనీయముగా తగ్గి దేశంలోనే అతి తక్కువ స్థాయి అయిన 0.17 శాతానికి చేరాయి.

47. **వై.ఎస్.ఆర్. చేయూత పథకం** ద్వారా 26 లక్షల మంది మహిళా మహారాణులకు ఆర్థిక కార్యకలాపాలు చేపట్టేందుకు మరియు వారి జీవనోపాధికి భద్రత కల్పించటానికి ₹14,129 కోట్లు చెల్లించడం జరిగింది.

48. **జగనన్న పాల వెల్లువ పథకం** క్రింద 3 లక్షల 60 వేల మంది మహిళా మహారాణులకు డెయిరీ ద్వారా అధిక ఆదాయాన్ని పొందేందుకు వీలుగా ₹2,697 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

49. స్త్రీల మరియు పిల్లల భద్రతను పెంపొందించడం కోసం, **దిశా మొబైల్ యాప్‌ను,** దిశా పెట్రోల్ వాహనాలను మరియు 26 దిశా పోలీస్ స్టేషన్‌లను ప్రారంభించాము. కోటికి పైగా వినియోగదారులు దిశా మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొన్నారు.

అధ్యక్షా, తమరి అనుమతితో కొన్ని ఉదాహరణలను సభ ముందుకు తీసుకువస్తాను. మా ప్రభుత్వం మహిళలకు ఎంతో ప్రాధాన్యతనిచ్చి మహిళలను మహారాణులు అని పిలుస్తున్నాము. సభ ద్వారా రాష్ట్రానికి ప్రభుత్వ ఆలోచనా విధానం ఏ విధంగా ఉందో కొన్ని ఉదాహరణల ద్వారా తెలియచేస్తాను.

(సభలో వీడియో క్లిప్పింగ్స్ ప్రదర్శించారు.)

కర్నూలు జిల్లా, తుగ్గలి మండలం, జి.ఎర్రగుడి గ్రామంలో నివశిస్తున్న శ్రీమతి వడ్డే రాజేశ్వరి గారి భర్త శ్రీనివాసులు మేస్త్రీ పని చేసేవారు. ఆవిడ కూలీకి వెళ్లేది. యాక్సిడెంట్‌లో భర్తకు వెన్నెముక దెబ్బతిని పనికి వెళ్లలేని పరిస్థితి వచ్చింది. వారికి ఎకరంన్నర పొలం ఉన్నది. డోన్, పత్తికొండ ఎటువంటి నీటి సౌకర్యం లేని అత్యంత వెనుకబడిన ప్రాంతం. ఈమధ్యనే గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టిన 77 చెరువుల ప్రాజెక్టు వల్ల కొన్ని ప్రాంతాలకు మొట్టమొదటిసారిగా నీటివసతి కలిగింది. రాజేశ్వరిగారికి ఉండే పొలంలో కంది, వేరుశనగ పంటలు మాత్రమే వేస్తారు. సంవత్సరం మొత్తం కష్టపడి పనిచేస్తే ₹15,000లు వస్తుంది. లేకపోతే అది కూడా రాదు. పెద్ద కొడుకు కార్తీక్ 10వ తరగతి, చిన్నకొడుకు నవీన్ 8వ తరగతి. భర్త వెన్నెముక సమస్య. జీవితంలో ఏమి చెయ్యాలో పాలుపోని పరిస్థితి వారిది. ఆ సమయంలో ప్రభుత్వ విధానాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ద్వారా పొదుపు సంఘాల్లో లింకేజ్ ద్వారా ₹80,000లు లబ్ధి పొంది, అదేవిధంగా పొదుపు సంఘంలో ₹50,000 రుణం పొంది పాట్టేళ్ళు కొనుక్కొని, వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా ₹20,400 మాఫీ కాబడి, చేయూత కింద ₹18,750లు వాడుకొని మరో నాలుగు పొట్టేళ్ళు కొనుక్కొని వాటితో జీవనం సాగిస్తున్నారు. కష్టాల్లోంచి గట్టెక్కించిన ఈ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని ఆవిడ కృతజ్ఞతలు చెబుతున్నారు.

(సభ్యుల హర్షధ్వానాలు)

విశాఖపట్టణంలో భీమిలి మండలం, టి. నగరపాలెంలో శ్రీమతి పల్లా కృష్ణవేణి గారికి కిరాణా షాపు ఉన్నది. భర్త పేరు వెంకటరావు, స్వంత ఊరు భీమిలి మండలం నగరపాలెం అయితే అక్కడ పనులు లేక రోజూ విశాఖపట్టణం వచ్చి పనులు చేసుకునేవారు. అత్త, మామ, ఇద్దరు పిల్లలు మొత్తం ఆరుగురు కుటుంబసభ్యులు. వీరికి తిరగడానికి రవాణా ఛార్జీలు ₹15,000 ఖర్చవుతాయి. అదృష్టవశాత్తు ఆవిడ భర్తకు వలంటీర్‌గా అవకాశం వచ్చింది. అమ్మఒడి ద్వారా కూతురు తపస్వి బడికి వెళ్లి చదువుతున్నందున ₹15,000 వస్తున్నది. నాలుగేళ్లగా అత్త, మామగారికి వచ్చిన చేయూత, ఆసరా ద్వారా వచ్చిన సొమ్ముని జమ చేసుకొని ₹1,50,000 తో కిరాణా షాపు పెట్టుకోగలిగారు. ఒక కుట్టు మిషను కొనుక్కొని తద్వారా టైలరింగ్ చేసుకుంటూ దాదాపు రోజుకు వెయ్యి రూపాయలు సంపాదించుకోగలుగుతున్నామని, ఏ ప్రభుత్వం కూడా మాలాంటి పేదప్రజలను ఆదుకోలేదని ఆవిడ చెబుతున్నారు.

(సభ్యుల హర్షధ్వానాలు)

మరొక ఉదాహరణ. విశాఖపట్టణంలో రేవళ్లపాలెం, మధురవాడ, ఆరవ వార్డులో నివశిస్తున్న శ్రీమతి వాండ్రాసి అన్నపూర్ణ గారు తమది టి.డి.పి.కి అనుకూలంగా ఉండే కుటుంబం, అయినా ప్రభుత్వ సహాయం అందింది, రాజకీయాలు చూడకుండా అన్ని సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం తమకు అందచేస్తోంది అని స్వయంగా చెప్పారు.

గ్రేటర్ విశాఖలో భర్త, ఇద్దరు పిల్లలతో నివాసముంటున్నారు. భర్త రాఘవ సినిమాల్లో మేకప్ ఆర్టిస్ట్. సంవత్సరం పొడుగునా పని ఉండదు. కొన్ని రోజులు మాత్రమే పని ఉంటుంది. తను ప్రైవేటు హాస్టల్‌లో వంట పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆసరా ద్వారా వచ్చిన సహాయం, డ్వాక్రా ద్వారా వారికిచ్చిన ₹70,000 సహాయం కుట్టుమిషన్ కొనుక్కొని బట్టలు కుట్టుకుంటున్నారు. దీనితోబాటు ఆనందపురం కాలనీలో జగన్న కాలనీలో వారికి ఇంటి స్థలం వచ్చింది. వారి పాపకు నాలుగేళ్లగా ఏడాదికి ₹15,000చొప్పున అమ్మఒడి కార్యక్రమం ద్వారా చదువుకు ఇబ్బంది లేకుండా సహాయం అందుతోంది సంతోషంగా ఉన్నామని చెబుతున్నారు.

అధ్యక్షా, ఇవన్నీ ప్రభుత్వ పాలనకు సంబంధించిన ఔట్‌కం.

IV. అన్నపూర్ణ ఆంధ్ర

ప్రతిఫల మరియు సుస్థిర వ్యవసాయం – రైతే రాజు

డి.డి. ఐజన్ హోవర్ మాటలలో.....

"మీరు మొక్క జొన్న చేనుకు వేల మైళ్ళ దూరంలో ఉండి

మీ చేతిలో ఉన్న పెన్సిల్‌ను నాగలిగా భావిస్తే

వ్యవసాయం చాలా సులభంగా కనిపిస్తుంది.''

శ్రీ డి.డి.ఐజన్ హోవర్ యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాకు 34వ ప్రెసిడెంట్. వారు ఆర్మీ జనరల్‌గా పనిచేశారు. 1953నుండి 1961వరకూ రాష్ట్రపతిగా ఉన్నారు. రెండవ ప్రపంచ యుద్ధంలో ఆర్మీ జనరల్‌గా ఉన్నప్పుడు Normandy Invasion అనే పేరుతో ఫ్రాన్స్ కోస్ట్‌లో పెద్ద ఇన్వేషన్ జరిగింది. ప్రపంచ చరిత్రలో అది సముద్రం ద్వారా ఒక దేశం వారు మరో దేశంపై చేసిన మొట్టమొదటి పెద్ద యుద్ధం. రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ allied forces అన్నింటికీ హోవర్ గారు సుప్రీం కమాండర్‌గా ఉన్నారు. పనిచేశారు. అమెరికాలో పెద్ద పెద్ద రహదారులన్నీ డి.డి ఐజన్ హోవర్ గారి హయాంలోనే నిర్మించబడ్డాయి. థియరీగా చూస్తే వ్యవసాయం సులువుగానే కనబడుతుంది, అక్కడకు వెళ్లి చేస్తే ఎంత కష్టమైనదో తెలుస్తుందనేది వారి అభిప్రాయం.

రైతన్నకు జేజేలు!

50. రైతుల జీవనోపాధిని బలోపేతం చేయడానికి, వ్యవసాయ రంగములో గణనీయమైన ఉత్పత్తిని సాధించి, రైతుల ఆదాయాన్ని పెంచి వారి జీవనప్రమాణ స్థాయిలను మెరుగుపరచడానికి మా ప్రభుత్వము ఒక సమగ్ర వ్యూహాన్ని రూపొందించింది. దీనిలో భాగముగా ధరల స్థిరీకరణ నిధి, పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ మొదలైన చర్యల ద్వారా రైతులకు ఆర్థిక సహాయం అందించి, వ్యవసాయానికి స్థిరమైన మరియు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం జరిగింది.

51. మా ప్రభుత్వము 2019 సంవత్సరము నుండి **డా.వై.ఎస్.ఆర్. రైతు భరోసా – పి.ఎం. కిసాన్ పథకము** క్రింద ప్రత్యక్ష నగదు బదిలీ ద్వారా 1 లక్ష 60 వేల కౌలుదారులు మరియు 93 వేల అటవీ భూముల సాగు రైతులతో సహా మొత్తం 53 లక్షల 53 వేల మంది రైతుల ఖాతాలకు ₹33,300 కోట్లు జమ చేసింది. కౌలు రైతులు మరియు అటవీ భూముల సాగుదారులకు ₹13,500 ఆర్థిక సహాయాన్ని పూర్తిగా మా ప్రభుత్వమే అందిస్తోంది.

52. **డా.వై.ఎస్.ఆర్. ఉచిత పంటల బీమా** క్రింద మా ప్రభుత్వం 54 లక్షల 55 వేల మంది రైతుల ఖాతాలకు ₹7,802 కోట్ల బీమా మొత్తాన్ని అందించగా, గత ప్రభుత్వం కేవలం 30 లక్షల 85 వేల మంది రైతులకు ₹3,411 కోట్లు మాత్రమే అందించింది.

53. మా ప్రభుత్వము **డా.వై.ఎస్.ఆర్. సున్నా వడ్డీ పంట రుణాల** క్రింద, 2019 సంవత్సరము ఖరీఫ్ కాలము నుండి, గత ప్రభుత్వ బకాయిలతో సహా 73 లక్షల 88 వేల మంది రైతుల బ్యాంకు ఖాతాలకు ₹1,835 కోట్లు జమ చేసింది.

54. రైతులకు వారి ఇంటి వద్దకే సేవలను అందించడానికి 10,778 **డా.వై.ఎస్.ఆర్. రైతు భరోసా కేంద్రాలు** వన్ స్టాప్ సెంటర్‌లుగా స్థాపించబడ్డాయి. ఇవి ఆదర్శవంతముగా పని చేస్తూ ఇతరులు కూడా అనుసరించడానికి మార్గదర్శకముగా ఉన్నాయని నీతిఆయోగ్‌చే ప్రశంసించబడ్డాయి.

55. మా ప్రభుత్వము 19 లక్షలకు పైగా ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లకు కోతలు లేని రోజువారీ 9 గంటల నిరంతర ఉచిత విద్యుత్ సదుపాయము కల్పించింది. 2019 సంవత్సరము నుండి ఇప్పటివరకు ఉచిత వ్యవసాయ విద్యుత్‌పై ₹37,374 కోట్ల సబ్సిడీని అందించింది. కనీస మద్దతుధర కంటే తక్కువ ధరకు విక్రయించే రైతుల కోసము ₹3 వేల కోట్లతో **ధరల స్థిరీకరణ నిధిని** ఏర్పాటు చేశాము. మా ప్రభుత్వం **ఇన్‌పుట్ సబ్సిడీ** క్రింద పంట నష్టపోయిన 22 లక్షల 85 వేల మంది రైతులకు తక్షణ సాయంగా ₹1,977 కోట్లు ఇప్పటి వరకు అందించింది. మరో ₹1200 కోట్లను ఈ నెలలో అందించబోతున్నాము.

56. మా ప్రభుత్వము, 127 కొత్త **డా.వై.ఎస్.ఆర్. వ్యవసాయ పరీక్షా కేంద్రాల**ను ఏర్పాటు చేసింది. **వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి** ద్వారా పంటకోత అనంతర మౌలికసదుపాయాలను కల్పించారు. **వై.ఎస్.ఆర్. యంత్ర సేవా పథకం** క్రింద వ్యవసాయ యంత్రాలను అందజేయటమే కాకుండా రైతులు మరియు గ్రామ యువతకు డ్రోన్ పైలట్ శిక్షణను అందించారు. వ్యవసాయ సమగ్ర వ్యూహంలో భాగముగా రైతులకు వ్యవసాయ రుణ సదుపాయము, పంటల బీమా, పంటసాగు నిర్వహణ, మార్కెటింగ్ మరియు సరసమైన ధరలను కల్పించడము వంటి సమగ్ర కార్యక్రమాల ద్వారా మా ప్రభుత్వం వ్యవసాయాన్ని మునుపెన్నడూ లేని విధంగా లాభసాటిగా మారుస్తోంది.

ఉద్యానవన రంగము

57. మా ప్రభుత్వం ఉద్యానవన రంగంలోని 17 లక్షల 27 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చే విధముగా వివిధ పథకాల ద్వారా ₹4,363 కోట్లను అందించింది. ఉద్యానవన రంగాన్ని బలోపేతం చేయడానికి 2,356 మంది గ్రామస్థాయి ఉద్యానవన సహాయకులను రైతు భరోసా కేంద్రాలలో నియమించాము. రైతులు తాము పండించిన పంటలను గిట్టుబాటు ధరకు అమ్ముకొనేదాకా పంటను నిల్వచేసుకోవటానికి తద్వారా, పంట అనంతర నష్టాలను నివారించడానికి 2 లక్షల 44 వేల మెట్రిక్ టన్నుల అదనపు నిల్వ సామర్థ్యంతో 462 వ్యవసాయ ఉత్పత్తుల సేకరణ కేంద్రాలు, 84 సౌర శీతల గిడ్డంగులు 2,905 ప్యాక్ హౌస్‌లను ఏర్పాటు చేయటమైనది.

పశుసంవర్ధక, పాడి మరియు మత్స్య పరిశ్రమ అభివృద్ధి

58. **జగనన్న పాల వెల్లువ** పథకము పాడి రైతులకు లీటరుకు ₹5 నుండి ₹20 వరకు అధిక ధరలను పొందేందుకు సహాయపడింది. **అమూల్ సంస్థ** సహకారంతో ₹385 కోట్ల పెట్టుబడితో

చిత్తూరు డెయిరీ పునరుద్ధరణ చర్యలు వలన 5,000 మందికి ప్రత్యక్షంగా, 2 లక్షల మందికి పరోక్షంగా ఉపాధి కలుగుతుంది.

59. **వై.ఎస్.ఆర్. పశు బీమా** పథకం ద్వారా పశువులకు బీమా సౌకర్యము కల్పించబడింది. **డాక్టర్ వై.ఎస్.ఆర్. సంచార పశు ఆరోగ్య సేవ** ద్వారా 340 సంచార పశు వైద్యశాలల సేవలను రైతులకు వారి ఇంటి వద్దనే అందజేయడం జరుగుతుంది.

మత్స్య సంపద

60. **వై.ఎస్.ఆర్. మత్స్యకార భరోసా** క్రింద 2 లక్షల 43 వేల మంది మత్స్యకార కుటుంబాలు చేపల వేట నిషేధ కాలములో అందించే ఆర్థిక సహాయాన్ని ₹4 వేల నుండి ₹10 వేలకు పెంచడం ద్వారా లబ్ధి పొందాయి. 20,034 మత్స్యకారుల పడవలకు వాడే డీజిల్ ఆయిల్ పై లీటరుకు ₹6.3 నుంచి ₹9లకు సబ్సిడీని పెంచడం జరిగింది. చేపల వేటలో అకాల మరణాలకు గురైన మత్స్యకారులకు నష్టపరిహారాన్ని ₹5 లక్షల నుండి ₹10 లక్షలకు పెంచడం జరిగింది.

61. మత్స్యకారులకు సముద్రం మీద చేపల వేటను సులభతరం చేయడానికి మా ప్రభుత్వము అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం 10 **ఫిషింగ్ హార్బర్‌ల** నిర్మాణము చేపట్టింది. గ్రామ స్థాయిలో ఆక్వా రైతులు ఉపయోగించే పనిముట్లను పరీక్షించే సౌకర్యాలను అందించడానికి మా ప్రభుత్వం 35 సమీకృత మత్స్య సంపద ప్రయోగశాలలు ఏర్పాటుచేసింది. చేపలు, రొయ్యలను సమర్థవంతముగా మార్కెటింగ్ చేయడం కోసం, 2,000 'ఫిష్ ఆంధ్రా' రిటైల్ దుకాణాలు స్థాపించబడ్డాయి. ఇవి 26 ఆక్వా హబ్‌లకు అనుసంధానించబడ్డాయి.

62. మత్స్య సంపద ఉత్పత్తిని ప్రోత్సహించి దాని నియంత్రణ మరియు పర్యవేక్షణ కొరకు **ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మత్స్యసంపద అభివృద్ధి సంస్థ** స్థాపించబడింది. పశ్చిమగోదావరి జిల్లాలో ఏర్పాటు చేసిన **ఫిషరీ సైన్సెస్ విశ్వవిద్యాలయం** ఏప్రిల్ 1, 2022 నుండి పని చేస్తోంది.

63. మా ప్రభుత్వం 2 లక్షల 12 వేల హెక్టార్ల విస్తీర్ణాన్ని ఆక్వాకల్చర్ క్రిందకు తీసుకురావడం ద్వారా 16 లక్షల 5 వేల మందికి కొత్తగా జీవనోపాధి అవకాశాలు కల్పించి, మన రాష్ట్రాన్ని దేశము యొక్క 'ఆక్వా హబ్'గా తీర్చిదిద్దింది.

అధ్యక్షా, పొద్దున ప్రతిపక్షం వారు మత్స్యకారుల గురించి మాట్లాడారు. ఎందుకు సభకు అంతరాయం కలిగించారో తెలియదు. మన రాష్ట్రాన్ని దేశ ఆక్వాహబ్‌గా తీర్చిదిద్దాము. అయినా ప్రతిపక్షం వారు ఏదో ఒక ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. గత ప్రభుత్వ పాలసీకి మా ప్రభుత్వ పాలసీకి తేడా కొద్దిగా చెబుతాను. మాది పేదరికంపై యుద్ధం, వారిది దోమలపై దండయాత్ర. ప్రతిపక్ష నాయకులు ముఖ్యమంత్రిగా చేసినప్పుడు దోమలపై దండయాత్ర అని ప్రారంభించారు.

V. సంక్షేమ ఆంధ్ర

దృఢమైన సామాజిక భద్రతా వలయం – పేదరికంపై యుద్ధం

ఫ్రాంక్లిన్ డి. రూజ్‌వెల్ట్ మాటలలో.....

"మన పురోగతికి పరీక్ష, వున్న వాళ్ళ సంపదను మరింత పెంచామా అని కాదు,

లేని వాళ్ళకి తగినంత అందించామా" అని

అమెరికా సంయుక్త రాష్ట్రాలకు 32 వ ప్రెసిడెంట్ ఫ్రాంక్లిన్ డి. రూజ్‌వెల్డ్. వారిలో ఒక గొప్పతనం ఉన్నది. ఇప్పటివరకూ నేను చెప్పిన గొప్పవాళ్లందరి పాలసీలకు మా ప్రభుత్వ పాలసీలకు, ఆలోచనలకు లింకప్ అయి ఉన్నది. ఆర్థికమాంద్యం వచ్చినప్పుడు వీరు అమెరికా ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఆర్థికమాంద్యం నుండి బయటకు వచ్చేందుకు సోషల్ సేఫ్టీ నెట్ పాలసీని తీసుకువచ్చారు. ఓల్డేజ్ పెన్షన్, మహిళా సంక్షేమ పాలసీలను ఆనాడు వారు ప్రారంభించారు. అదొక గొప్ప ఆర్థిక భావనగా ఆనాడు పేరొందింది. ఆయన సోషల్ సేఫ్టీ నెట్ పాలసీ ద్వారా వయసులో పెద్దవారికి, ఉద్యోగం లేనివారికి ఇన్సూరెన్స్, పెన్షన్‌ను ఇచ్చారు. ఈనాడు కూడా అదొక గొప్ప పథకంగా భావిస్తారు. దాని పేరు న్యూ డీల్. వారిలో మరో గొప్పతనం ఏమంటే - సాధారణంగా అమెరికా చరిత్రలో రెండు సార్లే ప్రెసిడెంట్ అయ్యేందుకు అవకాశముంటుంది. కానీ, వారు నాలుగుసార్లు ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు.

64. ఆర్థికంగా మరియు సామాజికంగా వెనుకబడిన వారి అవసరాలను తీర్చడానికి మా ప్రభుత్వం ఒక బలమైన సామాజిక భద్రతా వలయాన్ని రూపొందించింది. దీనిలో భాగంగా ఇంటి స్థలాల కేటాయింపు, ఇంటి నిర్మాణము, సంక్షేమ పింఛన్‌లు, ప్రజా పంపిణీ వ్యవస్థ (PDS) ద్వారా రేషన్‌ను ఇంటింటికీ పంపిణీ చేయడం వంటి వివిధ పథకాల ద్వారా ఆర్థిక మద్దతును అందిస్తుంది. ఈ కృషి పేదరికాన్ని దాని మూలాల నుండి నిర్మూలించాలనే నిబద్ధతను నొక్కి చెబుతుంది. ప్రతి వ్యక్తి, వారి ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా, గౌరవప్రదమైన మరియు సురక్షితమైన జీవితాన్ని గడపటానికి మా ప్రభుత్వము సహకారం అందచేస్తుంది.

గృహ రంగము

65. గత ప్రభుత్వం తన ఐదేళ్ళ కాలములో 4,63,697 ఇళ్ళ పట్టాలు పంపిణీ చేయగా మా ప్రభుత్వం 2019వ సంవత్సరము నుండి ఈలక్ష 53 వేల కోట్ల విలువగల 30,65,315 ఇళ్ళ పట్టాలను పంపిణీ చేసింది.

గత ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇవ్వలేదు గానీ, ఇళ్లు శాంక్షన్ చేశారు. I stand corrected. Only Government of India scheme ద్వారా వచ్చిన ఇళ్లను translate చేయడం జరిగింది.

66. **పేదలందరికీ ఇల్లు పథకము** క్రింద మా ప్రభుత్వం ప్రతి లబ్ధిదారునికి ఇంటి ఖర్చుకు ₹లక్ష 80 వేలు ఇవ్వడమే కాకుండా మౌలికసదుపాయాల కల్పనకు ఒక్కో ఇంటికి ₹6 లక్షల 90 వేలు కేటాయించిన ఫలితంగా గృహ నిర్మాణ పనుల్లో వేగం పుంజుకుంది. ఈ పథకము క్రింద 22 లక్షల ఇళ్ళు కేటాయించగా దాదాపు 9 లక్షల ఇళ్ళు పూర్తయ్యాయి. మిగిలిన ఇళ్ళను 2024 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము.

67. మా ప్రభుత్వము ₹32 వేల 909 కోట్ల అంచనా వ్యయంతో **వై.ఎస్.ఆర్. జగనన్న కాలనీ**లలో త్రాగునీటి సరఫరా, విద్యుత్, రోడ్లు మొదలైన మౌలికసదుపాయాలు కల్పించి ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేస్తుంది. **వై.ఎస్.ఆర్. జగనన్న కాలనీ**ల్లో ఇప్పటివరకు 1,62,538 మంది లబ్ధిదారులు నివాసం ఉంటున్నారు.

సంక్షేమం

ప్రత్యక్ష నగదు బదిలీ (డీ.బీ.టీ)

68. ఎలాంటి వివక్ష లేకుండా అన్ని సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలనే ప్రభుత్వ నినాదానికి అనుగుణంగా, ఎలాంటి అవకతవకలు లేకుండా ప్రయోజనాలు అందేలా చూడాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాలు, వలంటీర్ల ద్వారా ప్రత్యక్ష నగదు బదిలీ పథకము విధానంలో అమలుచేస్తోంది. కులం, మతం మరియు ఇతర అంశాలతో సంబంధం లేకుండా ప్రయోజనాలు అందరికీ చేరేలా చేస్తుంది. ప్రత్యక్ష నగదు బదిలీ పథకము మరియు సంక్షేమ కార్యక్రమాల వలన కొవిడ్-19 మహమ్మారి సమయంలో కలిగిన ఆర్థిక ఇబ్బందుల నుండి ప్రజలకు భరోసానిచ్చి రక్షణను కల్పించాము. ప్రభుత్వ దార్శనికతను సాకారం చేసి దేశానికే ఆదర్శంగా నిలిపేందుకు నిస్వార్థంగా, అవిశ్రాంతంగా పనిచేసిన గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి, వలంటీర్లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

69. పైన చెప్పిన అంశాలకు సంబంధించి 2019-20 ఆర్థిక సంవత్సరము నుండి 2023-24 ఆర్థిక సంవత్సరము వరకు మా ప్రభుత్వము, ప్రత్యక్ష నగదు బదిలీ పథకము ద్వారా ₹2 లక్షల 53 వేల కోట్లు, ఇతర పథకముల ద్వారా ₹లక్ష 68 వేల కోట్లు బదిలీ చేశాము. ఈ విధంగా గత ఐదేళ్ళలో ₹4 లక్షల 21 వేల కోట్లు ప్రజలకు బదిలీ చేశాము.

70. విజయవంతమైన, సమగ్రమైన ఈ ప్రత్యక్ష మరియు ఇతర పథకాల అమలు కారణంగా, లక్షలాది కుటుంబాలను పేదరికం నుండి తప్పించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచి కొత్త అవకాశాలను కల్పిస్తూ వారి అభివృద్ధి మరియు అభ్యున్నతికి తోడ్పడుతుంది. 2019 సంవత్సరములో స్థిర ధరల సూచి ప్రకారం మన రాష్ట్ర తలసరి ఆదాయం ₹1,54,031లతో దేశంలో 18వ స్థానములో ఉండగా, నేడు మన రాష్ట్ర తలసరి ఆదాయం ₹2,19,518 లతో 9వ ర్యాంక్‌ను సాధించింది.

వై.ఎస్.ఆర్. పెన్షన్ కానుక

71. మా ప్రభుత్వము **వై.ఎస్.ఆర్. పెన్షన్ కానుక** పథకం లబ్ధిదారుల అర్హత వయస్సును 65 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలకు తగ్గించి సంతృప్తి స్థాయిలో అమలుచేస్తుంది. ఈ పథకము క్రింద పెన్షన్ మొత్తంను జనవరి 1, 2024 నుండి నెలకు ₹3 వేలకు మరియు ఆరోగ్య పింఛన్లను నెలకు ₹10 వేలకు పెంచబడ్డాయి. 2019 సంవత్సరములో ఈ పింఛన్లను పంపిణీ మొత్తము నెలకు ₹1,385 కోట్లు ఉండగా 2024 సంవత్సరము జనవరి నెల నాటికి ₹1,968 కోట్లకు పెంచి పంపిణీ చేయబడింది. 2019 సంవత్సరం నుండి మా ప్రభుత్వం 66 లక్షల 35 వేల మంది లబ్ధిదారులకు వై.ఎస్.ఆర్ పెన్షన్ కానుక ద్వారా ₹84,731 కోట్లను పంపిణీ చేసింది.

ప్రజా పంపిణీ వ్యవస్థ

72. మా ప్రభుత్వము ప్రజా పంపిణీ వస్తువులను ప్రజల ఇంటి ముంగిటికే సరఫరా చేయాలనే ఉద్దేశ్యముతో 9,260 సంచార పంపిణీ వాహనాలను ప్రవేశపెట్టింది. ఇది వృద్ధులు, వికలాంగులు మరియు వేతన కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలను తొలగించింది. సంచార పంపిణీ వాహనాల యజమానులైన షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల, బలహీన వర్గాల, మరియు అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన వారికి ఇది లాభదాయకమైన ఉపాధిని కూడా అందించింది.

73. మా ప్రభుత్వము 2019-2023 సంవత్సరాల మధ్య కాలములో చేసిన వ్యయము ₹29,628 కోట్లు కాగా, 2014-2019 సంవత్సరాల మధ్య కాలములో బియ్యం సబ్సిడీ క్రింద చేసే వ్యయము కేవలం ₹14,256 కోట్లు మాత్రమే.

74. కుటుంబంలో సంపాదించే కుటుంబ పెద్ద దురదృష్టవశాత్తు మరణిస్తే, ఆ పేద కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశముతో గౌరవ ముఖ్యమంత్రిగారు **వై.ఎస్.ఆర్. బీమా** పథకాన్ని ప్రారంభించారు. ఈ పథకము క్రింద 2022-23 ఆర్థిక సంవత్సరము నుండి ఇప్పటివరకు సహజ మరణం పొందిన 45,000 కుటుంబాలు, ప్రమాదవశాత్తు మరణించిన 4,000 కంటే ఎక్కువ కుటుంబాలకు ₹650 కోట్ల సహకారం అందింది.

75. కాపు, కమ్మ, రెడ్డి, బ్రాహ్మణ, ఆర్య వైశ్య, క్షత్రియ కులాలలో ఆర్థికముగా వెనుకబడిన వారి సర్వతోముఖాభివృద్ధిపై దృష్టి సారించేందుకు, మా ప్రభుత్వం ఈ వర్గాల వారి సంక్షేమానికి ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేసింది. ఈ శాఖ క్రింద 2019-2024 సంవత్సరాల మధ్య కాలములో 1 కోటి 15 లక్షల మంది లబ్ధిదారులకు ₹36,321 కోట్లు ఖర్చు చేయడం జరిగింది.

76. **వై.ఎస్.ఆర్. కళ్యాణమస్తు** మరియు **వై.ఎస్.ఆర్.షాదీ తోఫా** పథకాల క్రింద పెడ్యూలు కులాల, పెడ్యూలు తెగల, వెనుకబడిన తరగతుల, వికలాంగులు మరియు ముస్లింలకు చెందిన 46,329 మంది లబ్ధిదారులకు ₹350 కోట్లకు పైగా పంపిణీ చేశాము.

77. **వై.ఎస్.ఆర్. ఈ.బీ.సీ. నేస్తం పథకం** క్రింద అగ్ర కులాలలో ఆర్థికముగా వెనుకబడిన రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమ మొదలైన ఓసీ వర్గాలలోని ఆర్థికంగా వెనుకబడిన 4 లక్షల 39 వేల మంది మహిళలకు ₹1,257 కోట్లు పంపిణీ చేయటం జరిగింది.

78. **వై.ఎస్.ఆర్. కాపు నేస్తం** క్రింద కాపు, బలిజ, తెలగ, ఒంటరి సామాజిక వర్గాలకు చెందిన 3 లక్షల 57 వేల మంది మహిళలకు ₹2,029 కోట్లను పంపిణీ చేశాము. కాపు సామాజిక వర్గ సంక్షేమానికి, మా ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రత్యక్ష నగదు బదిలీ మరియు ఇతర పథకాల ద్వారా 77 లక్షల మందికి ₹39,247 కోట్లను బదిలీ చేసింది.

79. **వై.ఎస్.ఆర్.నేతన్న నేస్తం** పథకం క్రింద 81,783 మంది లబ్ధిదారులకు ₹983 కోట్లను పంపిణీ చేశాము.

80. **జగనన్న తోడు** పథకం క్రింద 16 లక్షల 73 వేల మంది వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు మరియు చేతివృత్తుల వారికి ₹3,374 కోట్లను పంపిణీ చేయటం జరిగింది.

81. **జగనన్న చేదోడు** పథకం క్రింద రజకులు, నాయీ బ్రాహ్మణులు, దర్జీ పని వార్లకు చెందిన 3 లక్షల 40 వేల మంది లబ్ధిదారులకు ₹1,268 కోట్లను అందించడం జరిగింది.

82. **వై.ఎస్.ఆర్. వాహన మిత్ర** పథకం క్రింద 2 లక్షల 78 వేల మందికి పైగా టాక్సీ, క్యాబ్ మరియు ఆటో డ్రైవర్లకు ₹1,305 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించాము.

83. **వై.ఎస్.ఆర్.లా నేస్తం** క్రింద 6,069 మంది జూనియర్ న్యాయవాదులకు 3 సంవత్సరాల నుండి నెలకు ₹5 వేల చొప్పున భృతిని అందిస్తున్నాము.

84. **జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం** (NREGA) క్రింద 2023 సంవత్సరము డిసెంబర్ నెల చివరివరకు 2,141 లక్షల పని దినాలు కల్పించాము. దీని క్రింద 45 లక్షల కుటుంబాలలోని 72 లక్షల మందికి వేతన ఉపాధి అవకాశాలు కల్పించబడి 15 రోజులలో చెల్లింపులు చేయబడ్డాయి.

85. గౌరవ ముఖ్యమంత్రిగారు పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితులను ₹883.5 కోట్ల సాయం అందజేసి వారిని ఆదుకున్నారు.

సామాజిక సంక్షేమం

86. షెడ్యూల్ కులాలకు చెందిన యువత సమగ్ర అభివృద్ధికి నేరుగా నగదు బదిలీ మరియు ప్రధానమైన సంక్షేమ పథకాల అమలుతోపాటు, మా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఇందుకు నిదర్శనంగా JEE మరియు NEET వంటి పోటీ పరీక్షలలో మన రాష్ట్ర సాంఘిక సంక్షేమ వసతి గృహ పాఠశాలల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు. 2019 నుండి 2023 సంవత్సరాల మధ్య ఈ వర్గానికి చెందిన దాదాపు 200 మంది విద్యార్థులు IITలు , NITలు మరియు ఇతర ప్రీమియర్ కళాశాలలలో ప్రవేశం పొందారు. ఇంతేకాక, పూర్తి ఆర్థిక సహాయంతో కెన్నెడీ లుగర్-యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం మరియు విద్యా కార్యక్రమాల క్రింద ఎనిమిది మంది విద్యార్థులు అవకాశాన్ని పొందారు. 2023 సంవత్సరం సెప్టెంబర్ నెలలో సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనపై న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్య సమితి సమావేశానికి ఈ వర్గానికి చెందిన ఒక విద్యార్థి ప్రాతినిధ్యం వహించాడు.

గిరిజన సంక్షేమం

87. గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో 2019 సంవత్సరము జూన్ నెల నుండి ఇప్పటివరకు, 2,19,763 ఎకరాలకు గాను 1,29,842 మందికి వ్యక్తిగత పట్టాలు, 67,946 ఎకరాలకు గాను 526 కమ్యూనిటీ పట్టాలు ఇవ్వబడ్డాయి. అంతేగాక, గిరిజన సంఘాలను బలోపేతం చేయడానికి మరియు వారికి భూమిపై ఉన్న హక్కులను నిర్ధారించడానికి 39,272 ఎకరాలకు 26,287 డీ.కే.టీ పట్టాలు పంపిణీ చేయబడ్డాయి.

88. షెడ్యూల్ తెగల వ్యక్తులు నివసించే గృహాలకు వినియోగించే ఉచిత విద్యుత్‌ను నెలకు 100 యూనిట్‌ల నుండి 200 యూనిట్‌లకు మా ప్రభుత్వం పెంచింది. కాఫీ పంట పండించే గిరిజన రైతులకు ఆదాయ భద్రత కల్పించడానికి, మా ప్రభుత్వం ఇప్పటికే ఉన్న కాఫీ తోటల పరిధిని విస్తరింపచేసి, పల్పర్లు అందించడం ద్వారా కాఫీ నాణ్యతను మెరుగుపరచే చర్యలు తీసుకొని గిరిజన సహకార సంఘం ద్వారా మార్కెటింగ్ చేసే అవకాశాన్ని సులభతరం చేసింది.

బీసీ సంక్షేమం

89. మా ప్రభుత్వం వెనుకబడిన కులాల సంక్షేమం కోసం 56 కొత్త కార్పొరేషన్లను ఏర్పాటుచేసింది. వెనుకబడిన కులాల సంక్షేమం కోసం, మా ప్రభుత్వం గత ఐదేళ్ళలో వివిధ కార్యక్రమాలు పథకాల క్రింద 1 కోటి 2 లక్షల మంది లబ్ధిదారులకు ₹71,740 కోట్లను ఖర్చు చేసింది.

అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం

90. అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన విద్యార్థుల సామాజిక-ఆర్థిక మరియు విద్యాపరమైన వెనుకబాటుతనాన్ని తగ్గించడానికి పాఠశాల స్థాయి పరీక్షలు, పోటీ పరీక్షలు మరియు ఉద్యోగ ఆధారిత

పరీక్షల శిక్షణను కల్పించడానికి మా ప్రభుత్వం సహాయం చేసింది. దీని ద్వారా 2023-24 సంవత్సరములో దాదాపు 5 వేల మంది విద్యార్థులు లబ్ధిపొందారు.

91. ఇమామ్‌లకు అందించే సహాయం ₹5 వేల నుండి ₹10 వేలకు పెంచడం ద్వారా 4,983 మందికి ప్రయోజనాన్ని అందించడం జరిగింది. అదేవిధంగా మోజన్‌లకు ఇచ్చే ఆర్థిక ప్రయోజనాన్ని నెలకు ₹3 వేల నుండి ₹5 వేలకు పెంచి 4,983 మందికి మేలు చేయటం జరిగింది. 8,427 మంది పాస్టర్లకు ప్రయోజనం చేకూర్చేందుకు 2021-22 ఆర్థిక సంవత్సరం నుండి నెలకు ₹5 వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాము. 2023 సంవత్సరం నుండి విజయవాడలోని ఎంబార్కేషన్ పాయింట్ నుండి హజ్ యాత్ర చేసే ప్రతి యాత్రికునికి ₹80 వేలు అందజేయడం ద్వారా 1,756 మంది యాత్రికులను ప్రోత్సహించటం జరుగుతోంది. అదేవిధంగా 2019 నుండి 1,178 మంది యాత్రికులకు జెరూసలేం వెళ్ళడానికి ₹60 వేల చొప్పున ఆర్థిక ప్రయోజనాన్ని అందించటం జరిగింది.

(సభలో వీడియో క్లిప్పింగ్స్ చూపించారు)

అధ్యక్షా, తమరి అనుమతితో ఒక విషయం చెప్పదలచాను. సంక్షేమ పథకాల ఔట్‌కంను కొన్ని ఉదాహరణలతో సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియచేయదలచాను. గతంలో అమూల్ ద్వారా పాలవెల్లువలో తీసుకువచ్చామనే విషయం అందరికీ తెలిసినదే. పాలధరలు ₹10 నుండి ₹20లకు పెరిగాయి. ఇంతకుముందు ఐదు రూపాయలనుండి ₹20లు అన్నాను. కానీ ₹10 నుండి ₹20 వరకూ పెరిగాయి. I stand corrected. ప్రభుత్వమే ఆదుకున్న వారి స్వంత భావనలను కొన్ని ఉదాహరణల ద్వారా చెబుతాను. కవుజు బేబి అనే అవ్వ చింతూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఉంటారు. ఆవిడ ఒంటరి దివ్యాంగురాలు. భర్త వదిలేసి వెళ్లిపోయారు. ఒక కూతురు పెళ్లిచేసుకుని వెళ్లగా తాను కూలి పని చేసుకుని బ్రతుకుతున్నది. ఒక ప్రమాదంలో కాలు తీసేయవలసి వచ్చింది. వైఎస్సార్ చేయూత కింద ఏడాదికి ₹18,750 సహాయం రాగా, ₹56,250 ప్రభుత్వ సహాయం అందింది. నెల నెలా ₹3000 పెన్షన్ ద్వారా ప్రశాంతంగా జీవిస్తోంది. ఈ ప్రభుత్వమే లేకుంటే నా జీవితం ఏమయ్యేదో అని ఆవిడ చెబుతున్నారు.

శ్రీ రోబంకి చిరంజీవులు, విశాఖపట్టణంలో ఉంటారు. ముఖ్యమంత్రి కొడుకులా మమ్మల్ని ఆదుకున్నాడని చెప్పారు. వీరి స్వస్థలం శ్రీకాకుళం, తరవాత విశాఖపట్టణానికి వచ్చారు. ఆ భార్యభర్తలకు పిల్లలు లేరు. నెలకు ₹3000లు పెన్షన్ తీసుకుంటున్నారు. వారికి కంటిచూపు తగ్గితే గత నెల 21వ తేదీ జగనన్న కంటివెలుగు శిబిరానికి వెళ్లినప్పుడు పరీక్ష చేయించుకుని రెండు రోజుల తరవాత అంటే, 23వ తేదీన ఇద్దరికీ ఆపరేషన్ చేశారు. భార్యకు వైఎస్సార్ చేయూత కింద సంవత్సరానికి ₹18,750లు వచ్చింది. భార్యకు భరించరాని కడుపు నెప్పి వస్తే ఆరోగ్యశ్రీ కింద ఆపరేషన్ చేశారు. ఈనాడు వారు పిల్లలు లేని మమ్మల్ని సి.ఎం. జగన్ కొడుకులా ఆదుకుంటున్నారని చెబుతున్నారు.

ఇంకా దుర్భరమైన పరిస్థితి మరొక ఉదాహరణ చెబుతాను అధ్యక్షా. విజయనగరం జిల్లాలో బాడంగి మండలం, వాడాడ గ్రామం, బత్తిన అప్పమ్మ అనే దళిత మహిళ నివసిస్తున్నారు. భర్త చనిపోయారు. ఇద్దరు ఆడపిల్లల పెళ్లిళ్లు చేసిన తరవాత తాను ఏ విధంగా బ్రతకాలో తెలియక యాచిస్తూ జీవిస్తున్నది. యాచన చేస్తోందని తెలిస్తే ఆడపిల్లల అత్తవారింట్లో ఇబ్బంది కలుగుతుందని తెలిసీ బ్రతికేందుకు వేరే మార్గం లేక గుళ్లు, గోపురాల దగ్గర యాచన చేసుకునేది. ఇప్పుడు ఆవిడ పెన్షన్ అందుకుంటూ జగన్ బాబు వచ్చాక పెన్షన్ పెంచారు ₹3000లు అందుతోందని సంతోషంగా చెప్పారు. కూతుళ్లకు వైఎస్సార్ ఆసరా, చేయూత ద్వారా వారి జీవనాలు వారు సాగించుకుంటున్నారు, అమ్మఒడి వల్ల మనవరాళ్లు ఇంగ్లీష్ చదువులు చదువుతున్నారు, జగన్‌బాబు ఇచ్చిన పెన్షన్‌తో యాచన మానుకొని గర్వంగా బతుకున్నానని ఆవిడ చెప్పారు.

(సభ్యుల హర్షధ్వానాలు)

ప్రభుత్వ పరిపాలనా విధానం సామాన్యుడికి ఏవిధంగా అందుతున్నదో తెలియచేయాలనేది నా ఉద్దేశం.

VI. సంపన్న ఆంధ్ర

మౌలిక సదుపాయాలు మరియు ఉత్పాదకత – అభ్యున్నతి సంకల్పం

92. ఆర్థికాభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పన పునాది లాంటిది. పారిశ్రామికీకరణను వేగవంతం చేయడానికి మరియు పోటీతత్వాన్ని పెంపొందించడానికి, మా ప్రభుత్వం అనేక మార్గనిర్దేశక కార్యక్రమాలను చేపట్టింది. ఈ కార్యక్రమాల అమలులో భాగముగా **ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక విధానము 2023-27**ను మా ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ విధానం విభిన్న రంగాలలో శక్తివంతమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థను సృష్టించే లక్ష్యంతో పనిచేస్తోంది.

93. సామాజిక ఆస్తులైన గ్రామీణ సచివాలయాలు **వై.ఎస్.ఆర్. క్లినిక్**లతో పాటు ఓడరేవులు, ఫిషింగ్ హార్బర్‌లు, విమానాశ్రయాలు, పారిశ్రామిక కారిడార్‌లు మరియు 17 కొత్త వైద్య కళాశాలలలో కీలక మౌలికసదుపాయాలను అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం వ్యూహాత్మక పెట్టుబడులను పెట్టడం జరుగుతోంది. తద్వారా రాష్ట్ర ప్రజల యొక్క జీవన ప్రమాణాలు మెరుగయ్యాయి.

94. ఆరోగ్యం, విద్య మరియు గృహ రంగము వంటి సామాజిక మౌలిక సదుపాయాలను, నైపుణ్యం కలిగిన మానవశక్తిని, డిజిటల్ పరిజ్ఞానంతో మేళవించటము వలన గరిష్ట స్థాయిలో పెట్టుబడులు మరియు ఉద్యోగ కల్పనను సాధించవచ్చు. ఇది మన రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తూ స్థిరమైన పారిశ్రామిక అభివృద్ధి వైపు నడిపిస్తుంది.

ఓడరేవులు మరియు విమానాశ్రయాలు

సింగపూర్ జాతిపితగా ప్రసిద్ధిగాంచిన లీ క్వాన్ యూ గారి మాటలలో.....

''ఒక దేశం యొక్క గొప్పతనం దాని పరిమాణంతో మాత్రమే కాదు,

ఆ దేశ ప్రజల సంకల్పం, ఐక్యత, సత్తువ, క్రమశిక్షణ మరియు

పటిష్టమైన నాయకత్వం ఆ దేశాన్ని చరిత్రలో

గౌరవనీయమైన స్థానంలో నిలుపుతుంది.''

అధ్యక్షా, ఒక చిన్న బ్రిటీష్ కాలనీ నుండి సింగపూర్ ప్రపంచ దేశాలలో గొప్ప ఆర్థిక కేంద్రంగా మారిందంటే దానికి కారణం సింగపూర్ జాతిపిత లీక్వాన్ యూ గారు. ఎన్నో గొప్ప కార్యక్రమాల్లో ముఖ్యమైనది most massive Public Housing Programme. ప్రపంచ చరిత్రలో సింగపూర్‌లో అతి గొప్ప పబ్లిక్ హౌసింగ్ ప్రోగ్రాంను టేకప్ చేసినందుకు వారికి ఆ క్రెడిట్ దక్కింది.

95. మా ప్రభుత్వం ₹20 వేల కోట్ల వ్యయంతో నాలుగు పర్యావరణహిత ఓడరేవులను, రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట, కాకినాడలలో నిర్మించటం జరిగింది. వీటి ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికి 110 MTPA అదనపు సామర్థ్యం సృష్టించటం ద్వారా, దాదాపు 75 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

96. మా ప్రభుత్వం ₹3,800 కోట్ల వ్యయంతో పది ఫిషింగ్ హార్బర్‌లను జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ, బుడగట్లపాలెం, కొత్తపట్నం, ఓడరేవు, బియ్యపుతిప్ప మరియు మచిలీపట్నంలలో నిర్మిస్తోంది. వీటి ద్వారా ₹9 వేల కోట్ల స్థూల విలువ గల 4 లక్షల 50 వేల టన్నుల చేపలు మరియు రొయ్యల వేట ద్వారా లక్ష మందికి ఉపాధి అవకాశాలు కల్పించబడ్డాయి.

97. అదనంగా, ₹127కోట్ల పెట్టుబడితో 6 ఫిష్ ల్యాండింగ్ కేంద్రాలను చింతపల్లి, భీమిలి, రాజయ్యపేట, దొండవాక, ఉప్పలంక మరియు రాయదరువులలో అభివృద్ధి చేయడం జరిగింది.

98. అంతర్గత జలరవాణా అభివృద్ధి కోసం **ఆంధ్రప్రదేశ్ ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ**ని 2023 జూన్‌లో స్థాపించడం జరిగింది. మన రాష్ట్రములో కృష్ణానదిపై ముక్త్యాల-మద్దిపాడు మధ్య తొలి నదీప్రవాహ ప్రాజెక్టు ఐదు నెలల రికార్డు స్థాయిలో రూపొందించబడింది.

99. మా ప్రభ్వుతం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ అభివృద్ధి పనులను చేపట్టింది. గన్నవరం, కడప, రాజమండ్రి, తిరుపతి, కర్నూలు మరియు విశాఖపట్నం విమానాశ్రయాల అభివృద్ధి పనులను పునరుద్ధరించింది. ఇప్పటికే కర్నూల్‌లో విమాన సర్వీసులు ప్రారంభించబడ్డాయి.

రహదారులు

100. మా ప్రభుత్వం గత 5 సంవత్సరాలలో రాష్ట్ర రహదారుల అభివృద్ధికి ₹2,626కోట్లు ప్రధాన జిల్లా రహదారులకు ₹1,955కోట్లు మరియు LWE ప్రభావిత ప్రాంతాలకు రహదారుల అనుసంధాన పథకం క్రింద ₹272కోట్లు ఖర్చు చేసింది. NDB ప్రాజెక్టు మొదటి దశ క్రింద ₹3,014కోట్లతో 1,243కి.మీ రోడ్లు అభివృద్ధి చేయబడుతున్నాయి. NIDA- మొదశ దశ క్రింద ₹1,158 కోట్ల వ్యయంతో 98 రాష్ట్ర రహదారుల పనులు, 132 MDRలు పూర్తయ్యాయి. APRDC ద్వారా ₹2,205కోట్ల ఖర్చుతో 8,286 కిలోమీటర్ల రహదారుల నాణ్యత మెరుగుపడింది. సేతు బంధన్ మరియు ఇతర గ్రాంట్ల కింద ₹992కోట్లతో 19 ROBలను అభివృద్ధి చేస్తున్నారు. ₹7,182కోట్లతో సుమారు 350కి.మీ జాతీయ రహదారులు రెండు/నాలుగు వరుసలలో అభివృద్ధి చేస్తున్నారు. MORTH ద్వారా 872.52 కి.మీ పొడవున్న 10 రహదారులను నూతన జాతీయ రహదారులుగా ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్ ఫైబర్ గ్రిడ్ – ప్రతి గ్రామం అనుసంధానం

101. నవంబర్ 2023లో "భారత్ నెట్" రెండవ దశ ప్రాజెక్టు అమలును మా ప్రభుత్వం విజయవంతంగా పూర్తి చేసింది. 613 మండలాలలోని 11,254 గ్రామ పంచాయతీలను కలుపుతూ మొత్తం 55,000కి.మీ. ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ ఏర్పాటుచేయబడింది. కేంద్ర ప్రభుత్వం ప్రతీ గ్రామ పంచాయితీకి కనీసం 1Gbpsను కల్పించాలనే లక్ష్యంతో ఉండగా, మా ప్రభుత్వం ప్రతీ గ్రామ పంచాయితీకి 30Gbpsను అందిస్తోంది. అన్ని గ్రామ మరియు వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, పాఠశాలలు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇంటర్నెట్ సేవలు ప్రారంభించబడ్డాయి.

నూతన వైద్య సంస్థలు

102. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి, రాష్ట్రంలో కేవలం 11 ప్రభుత్వ వైద్య కళాశాలలు మాత్రమే స్థాపించబడగా, మా ప్రభుత్వం 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలను మంజూరు చేసింది. వీటితోపాటు ఇప్పటివరకు 10 కొత్త వైద్య కళాశాలలు, 10 బోధనా ఆసుపత్రులు, 4 ఇతర ఆసుపత్రులు మరియు 3 నర్సింగ్ కళాశాలలు స్థాపించబడ్డాయి. పలాసలో మూత్ర పిండాల వ్యాధుల పరిశోధనా కేంద్రాలు, తిరుపతిలో చిన్నపిల్లల గుండె జబ్బుల నివారణా కేంద్రం వంటి విభిన్న ప్రత్యేకతలు కలిగిన మూడు అత్యున్నత ఆసుపత్రులు మరియు 6 క్యాన్సర్ సెంటర్‌లు స్థాపించబడ్డాయి.

103. గిరిజనులు అధికంగా ఉండే సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, బుట్టాయిగూడెం మరియు డోర్నాలలలో ఆరోగ్య సేవలను పొందడంలో వున్న అంతరాన్ని తగ్గించడానికి బహుళ సదుపాయాలు గల ఆసుపత్రులను స్థాపించడానికి ప్రత్యేక శ్రద్ధ చూపటం జరిగింది.

నూతన విజ్ఞాన కేంద్రాలు

104. మా ప్రభుత్వం కురుపాంలో గిరిజన ఇంజనీరింగ్ కళాశాల, విజయనగరంలో సెంట్రల్ గిరిజనుల విశ్వవిద్యాలయం, గురజాడ, విజయనగరంలో జవహర్‌లాల్ నెహ్రు సాంకేతిక విశ్వవిద్యాలయం, ఒంగోలులో ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం, వై.ఎస్.ఆర్ కడపలో డా.వైఎస్.ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం, మహిళల కోసం న్యూ మోడల్ డిగ్రీ కళాశాలలను కూడా స్థాపించింది. సమాజంలోని అన్ని వర్గాలకు అందుబాటులో ఉండేవిధంగా సమగ్రమైన ఉన్నత విద్యను అందించడానికి కర్నూలులో క్లస్టర్ యూనివర్సిటీని స్థాపించడం జరిగింది. అంతేకాకుండా రెండవ జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటు చేయుటకు మా ప్రభుత్వం మంజూరు చేసింది.

నీటి వనరులు

105. ఆంధ్రుల జీవనాడి అయిన పోలవరం జాతీయ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. నిర్మాణ కార్యకలాపాలను వేగవంతం చేయటంతోపాటు ప్రాజెక్టు యొక్క సవరించిన వ్యయ అంచనాలను కేంద్ర ప్రభుత్వం ఆమోదించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. ఈ పనులన్నీ చాలా చురుకుగా సాగుతున్నాయి. మే 2019లో 42 శాతంగా ఉన్న హెడ్ వర్క్‌ల పురోగతి ఇప్పుడు 70శాతంగా ఉంది. గోదావరి నది చరిత్రలో తొలిసారిగా రేడియల్ గేట్లను సక్రమంగా ఏర్పాటు చేసి స్పిల్‌వే ద్వారా వరద నీటిని మళ్ళించటం జరిగింది.

106. గౌరవ ముఖ్యమంత్రిగారి చేతుల మీదుగా నవంబర్ 30, 2023న రెండవ అవుకు టన్నెల్ ప్రారంభించబడింది. దీని ద్వారా అదనంగా 10,000 క్యూసెక్కుల నీటిని గండికోట రిజర్వాయర్‌కు తీసుకువెళతారు. అవుకు మొదటి టన్నెల్ మరియు రెండవ టన్నెల్‌లు పూర్తిచేయడం జరిగింది. అయితే మూడవ టన్నెల్ నిర్మాణం పూర్తికానుంది. ₹1,079కోట్ల అంచనా వ్యయంతో నిర్మించబడుతున్న ఈ టన్నెల్ ద్వారా కడప, చిత్తూరు మరియు నెల్లూరు జిల్లాలలోని 2.06 లక్షల ఎకరాలకు సాగునీరు, 640 గ్రామాల పరిధిలోని 20 లక్షల మందికి త్రాగునీరు అందుతుంది.

107. గౌరవ ముఖ్యమంత్రిగారు 77 చెరువుల అనుసంధాన ప్రాజెక్టును సెప్టెంబర్ 19, 2023న ప్రారంభించారు. అప్పటి నుంచి పత్తికొండ, డోన్, ఆలూరు మరియు పాణ్యం నియోజకవర్గాలలో 1.24 టీ.ఎం.సీ.ల నీటిని ఎత్తిపోయడం ద్వారా సుమారు 10వేల ఎకరాల సాగు నీరు అందించటంతోపాటు, ఆ చుట్టు ప్రక్కల గ్రామాలలో భూగర్భ జలాలు పెరిగి త్రాగునీటి స్థిరీకరణ జరిగింది. దీని ఫలితంగా స్థానిక కరవు పీడిత ప్రాంతాలలో కేవలం వర్షాలపైనే ఆధారపడిన రైతులకు ఎంతో మేలు జరిగింది.

108. శ్రీ మేకపాటి గౌతమ్‌రెడ్డి సంగం బ్యారేజీ మరియు నెల్లూరు బ్యారేజీని గౌరవ ముఖ్యమంత్రిగారు సెప్టెంబర్ 6, 2022న ప్రారంభించారు. నీటి వలన కావలి కాలువ మరియు

కనుపూరు కాలువ క్రింద 2.85 లక్షల ఎకరాలు, మరియు పెన్నార్ డెల్టా వ్యవస్థ క్రింద 99,525 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతోంది.

109. ప్రకాశం, నెల్లూరు మరియు కడప జిల్లాలలోని 30 కరవు పీడిత మరియు ఫ్లోరైడ్ ప్రభావిత మండలాలలోని 15.25 లక్షల మందికి త్రాగునీటి సౌకర్యాన్ని అందించడానికి పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు అమలు చేయబడుతోంది.

110. హెచ్.ఎన్.ఎస్.ఎస్ రెండవ దశలో భాగంగా ఉన్న కుప్పం బ్రాంచ్ కాలువ నిర్మాణం పూర్తయింది. దీనిని ఈ నెలలో ప్రారంభోత్సవం చేయాలి అని మా ఆలోచన. కుప్పం నియోజకవర్గంలోని 110 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులకు దీనివలన నీరు లభ్యమవుతుంది. పోషించనుంది.

111. ప్రాధాన్యతా ప్రాజెక్టులన్నింటినీ సకాలంలో పూర్తి చేసేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఉత్తరాంధ్ర సృజల స్రవంతి ప్రాజెక్టు, తారక రామతీర్థసాగర్, వంశధార నాగావళి లింక్, హీర మండలం రిజర్వాయర్, గొట్టా ఎల్.ఐ.ఎస్, తోటపల్లి రిజర్వాయర్, మహేంద్ర తనయ ఆఫ్‌షోర్ రిజర్వాయర్, తాండవ ఎల్.ఐ.ఎస్., రాయలసీమ కరవు నివారణ పథకాలకు సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయి.

త్రాగు నీరు

112. తొమ్మిది జిల్లాలలో త్రాగు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలలో ₹10,137 కోట్ల వ్యయంతో 9 త్రాగునీటి పథకాలు మంజూరు చేయబడ్డాయి. దశాబ్దాల తరబడి దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధులు ప్రబలుతున్న ఉద్దానం ప్రాంతంలోని 7 మండలాలలోని 807 గ్రామాల సమస్యలను పరిష్కరిస్తూ 1.12 టీ.ఎం.సీ.ల శుద్ధి చేసిన సురక్షిత మంచినీటిని సరఫరా చేసేందుకు వై.ఎస్.ఆర్. సుజలధార ప్రాజెక్టును డిసెంబరు 14, 2023న గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రారంభించి అక్కడి ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చారు.

ఇంధన శక్తి

113. ఆర్థికాభివృద్ధికి కీలక సూచిక అయిన విద్యుత్ తలసరి వినియోగం 2019-20 ఆర్థిక సంవత్సరంలో 1,203 యూనిట్లుగా ఉండగా, డిసెంబర్ 2023 నాటికి 1,400కు పెరిగింది. విద్యుత్ ప్రసార మరియు పంపిణీ నష్టాలు 13శాతం నుండి 9.27శాతానికి తగ్గాయి. మన రాష్ట్రంలో విద్యుత్ గ్రిడ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు మా ప్రభుత్వం వినియోగదారులకు ఎలాంటి అదనపు ఖర్చు లేకండా స్మార్ట్ మీటర్‌లను ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టింది.

114. యూనిట్‌కు కేవలం ₹2.49 ఆకర్షణీయమైన రేటుతో సంవత్సరానికి 7 వేల మెగావాట్‌ల విద్యుత్ తయారీ కోసం సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాతో మన రాష్ట్రం ఒప్పందం కుదుర్చుకుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు కృష్ణపట్నంలోని శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్‌లోని 800 మెగావాట్‌ల 2వ దశ యూనిట్‌ని, అదేవిధంగా, ఇబ్రహీంపట్నంలోని నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్‌లోని 800 మెగావాట్‌ల 5వ దశ యూనిట్‌ని రాష్ట్రానికి అంకితం చేయడం జరిగింది.

115. సుస్థిర భవిష్యత్తు కోసం హరిత శక్తి ఉత్పత్తిని ప్రోత్సహించడం కోసం మా ప్రభుత్వం **ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన ఎగుమతి విధానం – 2020, ఆంధ్రప్రదేశ్ పంప్డ్ స్టోరేజీ ప్రమోషన్ పాలసీ – 2022** మరియు **ఆంధ్రప్రదేశ్ హరిత శక్తి మరియు హరిత అమ్మోనియా ప్రమోషన్ పాలసీ–2023**లను ప్రకటించింది. పంప్డ్ స్టోరేజీ హైడ్రో పవర్ ప్రాజెక్టు అభివృద్ధి కోసం అనుకూల ప్రదేశాలను గుర్తించడంలో, మన రాష్ట్రం దేశంలోనే ముందంజలో ఉంది.

నూతన పరిశ్రమలు

116. 2019 నుండి నేటికి 311కి పైగా భారీ మరియు మెగా పరిశ్రమలు స్థాపించబడగా, 1 లక్ష 30వేల మందికి పైగా ఇవి ఉపాధిని కల్పిస్తున్నాయి. వీటితోపాటు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ₹5,995 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తులను మొదలు పెట్టడం ద్వారా 13,67,618 మందికి ఉపాధి లభించింది.

117. మార్చి 2023లో జరిగిన ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు ఫలితంగా ₹13 లక్షల 11వేల కోట్ల విలువైన పెట్టుబడులతో 386 ఒప్పందాలు కుదిరాయి. తద్వారా 6 లక్షల 7వేల మందికి అదనపు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

118. 2019 నుండి 2023 వరకు **ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ఏకగవాక్ష విధానం** ద్వారా 56,645 దరఖాస్తులు స్వీకరించబడగా వాటిలో 54,292 దరఖాస్తులు అంటే 98.83శాతం నిర్ణీత సమయంలో ఆమోదించబడ్డాయి.

MSMEలకు పారిశ్రామిక ప్రోత్సాహకాలు

119. **పారిశ్రామిక అభివృద్ధి విధానం 2023–27 ప్రకారం వై.ఎస్.ఆర్.జగనన్న బడుగు వికాసం** క్రింద మహిళలతో సహా షెడ్యూలు కులాలు మరియు తెగల పారిశ్రామిక వేత్తలకు ప్రత్యేక పారిశ్రామిక ప్రోత్సాహకాల ప్యాకేజీని పొడిగించటం జరిగింది.

120. సూక్ష్మ, చిన్న పారిశ్రామిక వేత్తల క్లస్టర్‌ల అభివృద్ధి కార్యక్రమం క్రింద 55 కొత్త క్లస్టర్‌లు గుర్తించబడ్డాయి. ఈ పథకం ద్వారా 37,400 మందికి ఉపాధి అవకాశాలతోపాటు, 6 సాధారణ సౌకర్య కేంద్రాలకు (కామన్ ఫెసిలిటీస్ సెంటర్) కేంద్ర ప్రభుత్వం యొక్క తుది ఆమోదం లభించింది. మూడు

మౌలికసదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులు పూర్తయ్యాయి. 15,144 మందికి ఉపాధికల్పనా సామర్థ్యాన్ని కలిగిన మరో 18 ప్రాజెక్టులు ప్రస్తుతం అమలు దశలో ఉన్నాయి.

121. సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలతో సహా పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించడం కోసం విశాఖపట్నం-చెన్నై పారిశ్రామిక కారిడార్, చెన్నై- బెంగళూరు పారిశ్రామిక కారిడార్ మరియు హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ల వంటి ప్రధాన పారిశ్రామిక కారిడార్ ప్రాజెక్టులను త్వరితగతిన అభివృద్ధి చేయడానికి మా ప్రభుత్వం పనిచేస్తోంది.

122. పెట్టుబడులను ప్రోత్సహించడానికి **ఆంధ్రప్రదేశ్ సమాచార సాంకేతికత పాలసీ 2021-2024** మరియు **ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ పాలసీ 2021-2024** అమలుచేయబడుతున్నాయి. 2019 నుండి, 65 కొత్త ఐ.టి కంపెనీలు స్థాపించబడగా, ఇవి 47,908 మందికి ఉపాధి కల్పిస్తున్నాయి. అదానీ డేటా సెంటర్ పార్క్ WNS, Pulses, Ranstad మరియు ఇన్ఫోసిస్ వంటి ఐ.టి. దిగ్గజ సంస్థలు తమ కార్యాలయాలను మన రాష్ట్రంలో ఏర్పాటు చేసుకుంటున్నాయి. మన గౌరవ ముఖ్యమంత్రిగారు విశాఖపట్నంలో ఇన్ఫోసిస్ అభివృద్ధి కేంద్రాన్ని అక్టోబర్16, 2023న ప్రారంభించడంతో, మన రాష్ట్రము ఒక సుస్థిర ఐటి హబ్‌గా అభివృద్ధి చెందుతోంది.

123. 2023లో జరిగిన ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సులో ఎలక్ట్రానిక్స్ రంగంలోని పెట్టుబడిదారుల నుండి అధిక స్పందన లభించింది. ఈ సదస్సులో ₹15,711 కోట్ల పెట్టుబడులతో 55,140 మందికి ఉపాధిఅవకాశాలు కల్పించేందుకు 23 అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. 2019 నుండి గమనిస్తే, మన రాష్ట్రంలో అదనంగా 17 ఎలక్ట్రానిక్ తయారీ కంపెనీల స్థాపన ద్వారా ₹7,832 కోట్ల పెట్టుబడితో 34,750 మందికి ఉపాధి అవకాశాలను కల్పించటం జరుగుతోంది.

124. గౌరవ ముఖ్యమంత్రిగారు AIL Dixon టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ని ప్రారంభించడంతోపాటు మరో రెండు కంపెనీలకు శంకుస్థాపనలు చేశారు. అదేవిధంగా కడపలోని వై.ఎస్.ఆర్.ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ (YSR-EMC)లో జూలై 2023 లో ₹450కోట్ల పెట్టుబడితో మొత్తం 6,350మందికి పైగా ఉద్యోగాలు సృష్టించబడతాయనే అంచనాతో మరో రెండు అవగాహనా ఒప్పందాలను చేసుకోవడం జరిగింది.

125. సుస్థిర పర్యావరణ ప్రమాణాలను పాటిస్తూ, ప్రజల రవాణా అవసరాలను తీర్చడానికి, తిరుపతిలో మా ప్రభుత్వం వంద ఏసీ ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశ పెట్టడం జరిగింది. వీటితోపాటు 1,500 కొత్త డీజిల్ బి.ఎస్.- VI బస్సులకు మా ప్రభుత్వం అనుమతులను ఇవ్వటం జరిగింది.

126. **న్యాయ వ్యవస్థలో మౌలిక సదుపాయాల** అభివృద్ధిని చేపట్టడంలో భాగంగా, మా ప్రభుత్వం 32 న్యాయ భవనాలను పూర్తిచేయగా, మరో 13 న్యాయ భవనాల నిర్మాణం పురోగతిలో ఉన్నాయి.

పట్టణ అభివృద్ధి

127. జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌ల కింద 1,426 ఎకరాలలో 12,042 ప్లాట్‌లతో ఎంఐజీ లేఅవుట్‌లను అభివృద్ధి చేస్తున్నాము. అమృత్ 2.0 క్రింద, 5,000 ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉన్న 101 పట్టణ నీటివనరుల పునరుజ్జీవనం ప్రాజెక్టు వ్యయం ₹189 కోట్లు అలాగే 481 నగర ఆరోగ్య కేంద్రాలు కొత్తగా ఏర్పాటుచేశారు.

128. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమం కింద, ఇంటింటికీ చెత్త సేకరణ మరియు వేరుచేయడం కోసం ULBలకు 3000 వాహనాలు అందించబడ్డాయి. గుంటూరు మరియు విశాఖపట్నంలో రెండు వేస్ట్-టు ఎనర్జీ ప్లాంట్లు ప్రారంభించబడ్డాయి. మొత్తం 123 ULB లలో లెగసీ వ్యర్థాల శుద్ధి ప్రారంభమైంది. జాతీయ స్వచ్ఛ అవార్డులలో మూడు ULBలు టాప్ 10లో ఉన్నాయి.

ఇతర గ్రామీణ మౌలిక సదుపాయాలు

129. గ్రామీణ మౌలిక సదుపాయాల కింద 10,893 గ్రామ పంచాయతీ భవనాలు, 10,216 వ్యవసాయ ఉత్పత్తుల గోదాముల నిర్మాణాలు, 8,299 భారత్ నిర్మాణ్ సేవా కేంద్రాలు మరియు 3,734 భారీ పాల శీతలీకరణ కేంద్రాలు నిర్మించబడ్డాయి.

యువజనాభివృద్ధి, పర్యాటకం మరియు సంస్కృతి

దివ్యాంగ ఒలంపిక్ క్రీడాకారిణి దీపామాలిక్ మాటలలో...

"మహిళా సాధికారతకు క్రీడలు అత్యున్నత మాధ్యమం,

ఎందుకంటే ఇవి మిమ్మల్ని మానసికంగా మరియు శారీరకంగా ధృఢంగా చేస్తాయి.

అది సవాళ్ళను ఎదుర్కొని లక్ష్యాన్ని ఛేదించే సామర్థ్యాన్ని ఇస్తుంది"

Deepa Malik is one of the great persons this country has produced. 30 సంవత్సరాల వయసులో క్రీడాకారిణిగా తన కెరీర్‌ను ప్రారంభించారు. ఆవిడ ఆర్మీ అధికారి కూతురు. అన్నగారు ఆర్మీలో బ్రిగేడియర్‌గా పనిచేస్తున్నారు. ఆవిడ పట్టుదల ఎంతో గొప్పది. 29సంవత్సరాల వయసులో నడుమునుండి కింద భాగం స్పైనల్ ట్యూమర్ కారణంగా పెరాలసిస్ వచ్చింది. మూడు సర్జరీలు చేసిన తరవాత క్రీడల్లో పాల్గొనాలనే ఉత్సాహంతో సమ్మర్ పారా ఒలంపిక్స్‌లో 2016లో షాట్‌పుట్‌లో సిల్వర్ మెడల్ సాధించి, దుబాయ్‌లో జరిగిన పారా అథ్లెటిక్ గ్రాండ్ ప్రిక్స్ జావెలిన్‌త్రోలో ఎఫ్.53/54 కేటగిరీలో బంగారుపతకం సాధించారు. ప్రస్తుతం ఎఫ్.53 కేటగిరీలో జావెలిన్‌త్రోలో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉన్నారు. అర్జున అవార్డు, పద్మశ్రీ అవార్డు గ్రహీత. ఇప్పటివరకూ 58 జాతీయ, 23 అంతర్జాతీయ పతకాలను గెలుచుకున్నారు.

130. యువత అభివృద్ధిలో శారీరక విద్య మరియు క్రీడలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే మన ప్రభుత్వం రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ₹119కోట్ల వ్యయంతో, 38 లక్షల మంది క్రీడాకారులతో సహా 90 లక్షల మంది ప్రేక్షకుల భాగస్వామ్యంతో, 5 అంచెలలో **ఆడుదాం ఆంధ్రా** అనే బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ మెగా ఈవెంట్‌లో విజేతలకు ₹12కోట్ల 21 లక్షల విలువైన బహుమతులను అందించడం జరిగింది.

131. జాతీయ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, **వై.ఎస్.ఆర్.క్రీడా ప్రోత్సాహకాల** కార్యక్రమాల ద్వారా ప్రోత్సాహకాలు అందిస్తున్నాము. క్రీడా మౌలిక సదుపాయాలను అందించడానికి, 41 క్రీడా వికాస కేంద్రాలు ఇప్పటివరకు స్థాపించబడగా, మరొక 65 క్రీడా వికాస కేంద్రాలు పురోగతిలో ఉన్నాయి.

పర్యాటక రంగం

132. మన రాష్ట్రం గొప్ప సాంస్కృతిక వారసత్వం, అద్భుతమైన సహజ ప్రకృతి దృశ్యాలు మరియు పురాతన చారిత్రక ప్రదేశాలతో అపారమైన పర్యాటక సామర్థ్యాన్ని కలిగిఉంది. విశాఖపట్నంలోని ప్రశాంతమైన బీచ్‌ల నుండి తిరుపతిలోని పవిత్ర దేవాలయాల వరకు మరియు తూర్పు కనుమలలోని జీవవైవిధ్య ప్రకృతి దృశ్యాలు, ప్రతి పర్యాటకుడికి అద్భుత అనుభవాలను అందించే గమ్యస్థానం.

133. **ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు -2023**లో ఒబెరాయ్ గ్రూప్, నోవోటెల్, మేఫెయిర్ హోటల్స్ మరియు రిసార్ట్స్, హయత్ రిసార్ట్స్ వంటి బృహత్తర పెట్టుబడిదారులను ఆకర్షించి, ₹19,345 కోట్ల పెట్టుబడులకు, 117అవగాహన ఒప్పందాలను మా ప్రభుత్వం కుదుర్చుకోవడం జరిగింది. వీటి ద్వారా 51,083 మందికి ఉపాధి అవకాశాలు దొరుకుతాయి. ప్రస్తుతం ₹3,685 కోట్ల పెట్టుబడితో, 17 ప్రాజెక్టులు అమలవుతూ 7,290 మందికి ఉపాధి అవకాశాలు కల్పించాయి.

పర్యావరణం మరియు అడవులు

134. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వివిధ వర్గాల భాగస్వామ్యంతో కలిసి 5 కోట్ల 11 లక్షల మొక్కలను నాటడం ద్వారా **జగనన్న పచ్చతోరణం** క్రింద భారీ మొక్కల పెంపకం అనే ప్రచారం చేపట్టడం జరిగింది. అదనంగా, **నగరవనం పథకం** క్రింద, పట్టణ మరియు పట్టణ శివార్లలో పచ్చదనాన్ని పెంపొందించటం మరియు పార్కులను నిర్వహించడం మరియు విస్తరించడం ద్వారా వాతావరణ మార్పులను తట్టుకునే పచ్చని నగరాలను అభివృద్ధి చేయటం జరుగుతోంది.

VII. భూ భద్ర ఆంధ్ర

పరివర్తనాత్మక భూ పరిపాలన – మీ ఆస్తికి ప్రభుత్వ భరోసా

భూభద్ర ఆంధ్ర చాలా ముఖ్యమైనది. ఎప్పుడో వంద సంవత్సరాల క్రితం రీసర్వే అండ్ సెటిల్‌మెంట్ జరిగింది. ఇది చాలా కాంప్లికేటెడ్ ప్రోగ్రామ్. అయినా ఎంతో సమర్థవంతంగా, ఓపికగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.

భూ సంస్కరణల ప్రాముఖ్యత గురించి నెల్సన్ మండేలా మాటలలో...

"మా భూ సంస్కరణ కార్యక్రమం వర్ణ వివక్ష యొక్క అన్యాయాలను పరిష్కరించడానికి సహాయపడుతుంది. ఇది జాతీయ సయోధ్య మరియు స్థిరత్వాన్ని పెంపొందిస్తుంది. ఇది కుటుంబ సంక్షేమం మరియు ఆహార భద్రతను మెరుగుపరిచి, ఆర్థిక వృద్ధికి కూడా తోడ్పడుతుంది."

నెల్సన్ మండేలా గురించి ఎవరికీ చెప్పవలసిన అవసరం లేదు. దక్షిణాఫ్రికాకు స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఆయన మొట్టమొదటి ప్రెసిడెంట్. స్వాతంత్ర్య పోరాటంలో వరుసగా 27 సంవత్సరాలు జైలులో ఉన్నారు. ఆయనకు దక్షిణాఫ్రికా జాతిపితగా వారిని భావిస్తారు. వారికి నోబెల్ శాంతి బహుమతి లభించింది.

135. భూమిపై ఆధారపడి జీవిస్తున్న వారికి భూమి ఒక అత్యంత ముఖ్యమైన ఆస్తి. అయితే, గత ఎన్నో సంవత్సరాలుగా భూమి మరియు సర్వే రికార్డుల అస్పష్టత వంటి సమస్యలతోపాటు వివాదాలు మరియు వ్యాజ్యాల కారణంగా ఈ భూముల యొక్క నిజమైన ఆర్థిక విలువను నిర్ధారించటంలో పెద్ద అడ్డంకులుగా ఉన్నాయి.

136. సంవత్సరాలుగా పాతుకుపోయిన ఈ సమస్యలను పరిష్కరించటానికి మా ప్రభుత్వం అనేక మార్గదర్శకాలను విడుదల చేయటమే కాకుండా అనేక పరివర్తనాత్మక చర్యలను చేపట్టింది. ఈ ఐదేళ్లలో, అనేక మార్గనిర్దేశక కార్యక్రమాలతో మన రాష్ట్రము అనేక భూ సంబంధిత సమస్యలను పరిష్కరించటంలో భూపరిపాలనలో అగ్రగామిగా నిలిచింది. దీనివలన ఈ రంగంలో ఉన్న అనేక మంది ఇప్పుడు ఊపిరి పీల్చుకోగలుగుతున్నారు.

137. 100 సంవత్సరాల విరామం తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఉన్న భూములను పునఃపరిశీలించడం కోసం **వై.ఎస్.ఆర్.జగనన్న శాశ్వత భూహక్కు** మరియు **భూ రక్ష** పథకాలను డిసెంబరు 21, 2020న మా ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పునఃపరిశీలనలో కొత్తగా 11,118 గ్రామ సర్వేయర్‌లను నియమించడం వలన మరియు నిరంతరాయంగా పనిచేసే సరికొత్త రిఫరెన్స్ స్టేషన్‌ల (CORS) సాంకేతికతను ప్రవేశపెట్టడం వలన ఈ సర్వే ఎంతో శాస్త్రీయంగా జరుగుతున్నది.

138. ఆస్తి యొక్క నిజమైన హక్కుదారులకు భద్రతను కల్పించడానికి **ఆంధ్రప్రదేశ్ భూహక్కుల చట్టం-2022** రూపొందించబడింది. ఇప్పటివరకు 17లక్షల 53వేల మంది రైతులకు శాశ్వత హక్కు పత్రాలు ఇవ్వడం జరిగింది. మరియు 4లక్షల 80వేల మ్యుటేషన్‌లను పరిష్కరించటం జరిగింది. అంతేకాకుండా 45వేల భూ సరిహద్దు వివాదాలు పరిష్కరించబడ్డాయి. స్పష్టమైన భూ హక్కులను నిర్ధారించటం వలన భూముల యొక్క మార్కెట్ ధరలు నిర్ణయించబడ్డాయి. మరియు భూమి తగాదాలు తగ్గించబడ్డాయి. దీనివలన ఆర్థికవృద్ధిని వేగవంతం చేయగలుగుతున్నాము. ఇవన్నీ ఈ చట్టం చేయడంవలనే సాధ్యం అయినది.

139. మా ప్రభుత్వం లక్ష 37వేల ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అన్ని విలేజ్ సర్వీస్ ఇనామ్ భూములు, లక్ష 13వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చడంతోపాటు, రిజిస్ట్రేషన్ చట్టం-1908లోని నిషేధిత ఆస్తులు u/s 22(A) నుండి భూములను తొలగించింది. పరతు గల పట్టా భూములు 33,428.64 సెంట్లు 2 లక్షల 6 వేల ఎకరాల చుక్కల భూములు, లక్ష 7 వేల మంది రైతులకు శాశ్వత హక్కులు కల్పించడం, 1982 నుంచి 2014 వరకు భూమి కొనుగోలు పథకం క్రింద 22,837 సెంట్లు 22,346 మంది భూమిలేని పేద షెడ్యూలు కులాలకు చెందిన లబ్ధిదారులకు లబ్ధి చేకూరింది. దీనితోపాటు భూమిలేని నిరుపేద లబ్ధిదారులకు 46,463 ఎకరాల డీకేటీ పట్టాలను, 17,768 మంది భూమిలేని పేద లబ్ధిదారులకు 9,064 ఎకరాల లంక భూములను మా ప్రభుత్వం అసైన్ చేసింది.

140. పైన పేర్కొన్న వివిధ భూ సంబంధిత కార్యక్రమాలను గమనిస్తే, భూ యాజమాన్యాన్ని విస్తరించడం, సురక్షితమైన మరియు సమర్థవంతమైన భూ నిర్వహణను చేపట్టడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరచడం వంటి దూరదృష్టితో కూడిన లక్ష్యాలు, మా ప్రభుత్వం యొక్క ఎజెండాను ప్రతిబింబిస్తున్నాయి.

This requires a big round of applause. ఇది సామాన్యమైన పని కాదు. వంద సంవత్సరాల క్రితం సర్వే, ఎన్నో వివాదాలు దాటుకుని ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. ఒక వ్యక్తికి మనమిచ్చే ధైర్యం ఇదే. ప్రభుత్వమే గ్యారెంటార్‌గా ఉంటున్నది. భారతదేశంలో ఏ రాష్ట్రం ఈ సాహసం చేయలేదు, ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయలేదు.

ఉద్యోగుల సంక్షేమం

141. ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ విధానాల అమలులో, ప్రజా సేవల అందజేతలో మరియు రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపించడంలో కీలక పాత్రను పోషిస్తున్నారు. పనిలో వీరి నిబద్ధత మరియు నైపుణ్యం, ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా మరియు సుస్థిరంగా అమలుచేయడానికి ఎంతో అవసరమని గుర్తించింది.

142. మా ప్రభుత్వం గత ఐదేళ్ళలో 4 లక్షల 93 వేల కొత్త ఉద్యోగాలు కల్పించింది. వీటిలో 2,13,662 ఉద్యోగాలు శాశ్వత నియామకాలు. ఇవి 2014-19 మధ్య కాలంలో కల్పించిన 34,108 ఉద్యోగాల కంటే ఎన్నో రెట్లు ఎక్కువ. సుమారు 10 వేల మంది ఒప్పంద ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తున్నాము. 51,387 మంది రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులను ప్రభుత్వంలోకి విలీనం చేశాము. 6,100 ఉపాధ్యాయ ఖాళీలను డీఎస్సీ (DSC) ద్వారా భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేస్తున్నాము. ఒప్పంద ఉద్యోగులకు కనీస వేతన స్కేళ్ళు-2022 క్రింద కనీస వేతన స్కేళ్ళను ఇచ్చాము. పొరుగు సేవల ఉద్యోగులకై APCOS (ఆప్కాస్)సంస్థను ఏర్పాటుచేశాం. 27శాతం మధ్యంతర భృతిని ఉద్యోగుల సంక్షేమం కోసం మంజూరు చేశాం. 11వ వేతన సవరణ సంఘం సిఫార్సులను అమలుచేశాం. ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరముల నుండి 62 సంవత్సరాలకు పెంచాం.

143. ఆశా వర్కర్‌లకు, గిరిజన సామాజిక ఆరోగ్య కార్యకర్తలకు, పురపాలక పొరుగుసేవల ప్రజారోగ్య కార్మికులకు, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ -(సెర్ప్)కు చెందిన విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్‌లకు, పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమం (మెప్మా)కు చెందిన రిసోర్స్ పర్సన్‌లకు హోమ్‌గార్డులకు మధ్యాహ్న భోజన పథకం క్రింద పనిచేస్తున్న వంట సహాయకులకు, అంగన్‌వాడీ వర్కర్‌లు మరియు సహాయకులకు మా ప్రభుత్వం వేతనం పెంచింది.

144. పోలీస్ వ్యవస్థలో 3,920పోస్టులతో నాలుగు బెటాలియన్లు మంజూరు చేయబడగా, వారి నియామక ప్రక్రియ కొనసాగుతుంది. మన రాష్ట్ర పోలీస్ శాఖలో పనిచేస్తున్న అధికారులు మరియు ఇతర ఉద్యోగులందరికీ మెరుగైన ప్రమాద బీమాతో కూడిన **కాంపోజిట్ గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్యూరెన్స్ పాలసీ** అమలు చేయబడుతోంది.

145. నూతన పింఛను పథకం క్రింద ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం ఎదుర్కొనే సమస్యలను పరిష్కరించడానికి, మా ప్రభుత్వం మరింత లాభదాయకమైన, స్థిరమైన ప్రత్యామ్నాయంగా ఆంధ్రప్రదేశ్ హామీ పింఛను పథకం(జి.పీ.ఎస్)ను అమలుచేయడానికి ముందడుగు వేసింది. దీని ద్వారా, మన రాష్ట్రం కేంద్ర ప్రభుత్వంతో సహా ఇతర రాష్ట్రాలకు ప్రత్యామ్నాయ పరిష్కారాన్ని అందించగలిగింది.

అధ్యక్షా, ఈ చివరి భాగం గత ఐదు సంవత్సరాలుగా మా ప్రభుత్వం సాధించిన విజయాలు. సభ్యులందరూ గర్వంగా స్వీకరించాలని కోరుతున్నాను.

(సభ్యుల హర్షధ్వానాలు)

గత 5 సంవత్సరాలలో మన ప్రభుత్వం సాధించిన విజయాలు

- 2018-19 సంవత్సరంలో 11శాతం రాష్ట్ర స్థూలఉత్పత్తి రేటుతో 14వ స్థానంలో ఉండగా, 2023 సంవత్సరంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి రేటు 16.2శాతానికి పెరగటం వలన 4వస్థానానికి పురోగమించాం.
- 2020-21 ఆర్థిక సంవత్సరంలో జరిపిన వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, సులభతర వాణిజ్యంలో మన రాష్ట్రం 'అగ్రస్థానం' కైవసం చేసుకున్నది.
- 2018-19 సంవత్సరంలో మన రాష్ట్ర **వ్యవసాయ రంగ సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు** 8.3 శాతంతో 12వ స్థానంలో ఉండగా, ఈరోజు, మన రాష్ట్రం 13శాతం వ్యవసాయ రంగ సమ్మిళిత వార్షిక వృద్ధి రేటుతో 6వ స్థానంలో ఉంది.
- **డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉచిత పంటల బీమా** పథకాన్ని రైతులందరికీ వర్తింపచేసిన మొదటి మరియు ఏకైక రాష్ట్రం మన రాష్ట్రమే.
- 13లక్షల 5వేల మంది రైతులకు సేవలను అందిస్తూ, మన రైతు భరోసా కేంద్రాలు ప్రపంచ బ్యాంకుచే ప్రశంసలు అందుకున్నాయి. ఇథియోపియా, బంగ్లాదేశ్ మరియు వియత్నాం దేశాల నుండి వచ్చిన ప్రతినిధులు మన రాష్ట్రంలో రైతులకు 'విత్తనం నుండి అమ్మకం వరకు' అందిస్తున్న భరోసాను చూసి తమ తమ దేశాలలో అనుకరించాలనుకుంటున్నారు.
- సూక్ష్మ నీటిపారుదల పద్ధతి అమలులో మన రాష్ట్రం రెండవ స్థానంలో ఉంది. అంతేకాకుండా, దేశంలోని మొదటి 15 జిల్లాలలో, 6 జిల్లాలు మన రాష్ట్రం నుంచే ఉన్నాయి.
- భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐ.సి.ఏ.ఆర్)-జాతీయ అరటి పరిశోధన సంస్థల నుండి ఎగుమతి కార్యకలాపాలకు గాను **ఉత్తమ రాష్ట్ర అవార్డును** మన రాష్ట్రం గెలుచుకుంది. 2019 సంవత్సరానికి ముందు 387 మెట్రిక్ టన్నుల అరటిని మాత్రమే ఎగుమతి చేయగా, నేడు లక్ష 67వేల మెట్రిక్ టన్నుల అరటిని ఎగుమతి చేస్తున్నాం.
- మన రాష్ట్రం మొత్తం చేపల ఉత్పత్తిలో 30శాతం వాటాతో మరియు మొత్తం సముద్ర ఆహార ఎగుమతులలో 31శాతంతో దేశంలోనే ముందంజలో ఉంది. అందుకు ఫలితంగా 2023 సంవత్సరంలో కేంద్రప్రభుత్వంచే ఉత్తమ సముద్ర తీర రాష్ట్రంగా అవార్డు పొందటం జరిగింది.
- పుంగనూరు పశువులను సంరక్షిస్తున్నందుకుగాను, శ్రీ వెంకటేశ్వర పశు విశ్వవిద్యాలయం, తిరుపతి భారతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ (ఐ.సి.ఏ.ఆర్) నుండి **బ్రీడ్ కన్జర్వేషన్ అవార్డును** అందుకుంది.

- వ్యవసాయ మార్కెట్ కమిటీలలో పెడ్యూలు కులాల, పెడ్యూలు తెగల, వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించిన ఏకైక రాష్ట్రం మన రాష్ట్రమే.
- జాతీయ ఆహార భద్రతా చట్టం అమలులో మన రాష్ట్రం 3వస్థానంలో ఉంది.
- మన రాష్ట్రం నేడు అంకుర సంస్థల అభివృద్ధికి దోహదపడే వాతావరణాన్ని కలిగి ఉంది. కొత్త సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థల రిజిస్ట్రేషన్లు 2020 సంవత్సరంలో 65,174 నమోదు కాగా నేడు 2023 సంవత్సరంలో ఈ రిజిస్ట్రేషన్లు 7 లక్షల 20వేలకు పెరిగాయి.
- దేశంలో 5శాతం వాటాతో మహిళల యాజమాన్యంలోని సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా సంస్థల అభివృద్ధి పరంగా మన రాష్ట్రం 7వ స్థానంలో ఉంది.
- 2017 సంవత్సరానికి లక్ష 17వేల మంది సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా సంస్థలలో ఉపాధి పొందుతుండగా, ఉద్యమ్ పోర్టల్ క్రింద ఈ ఉపాధి కల్పన 2023 సంవత్సరం నాటికి గణనీయంగా పెరిగి, ఈ తరహా సంస్థలలో 27 లక్షల 45 వేల మంది ఉద్యోగులు ఉపాధిని పొందుతున్నారు.
- మన రాష్ట్రం 'ఒక జిల్లా-ఒక ఉత్పత్తి' క్రింద **ఉప్పాడ జమ్దానీ** చీరలకు బంగారు బహుమతిని పొందటమే కాకుండా, చేనేత ఉత్పత్తుల క్రింద మరో నాలుగు అవార్డులను అందుకుంది.
- ప్రధానమంత్రి పట్టణ ఆవాస యోజన క్రింద ఉత్తమ పనితీరు అవార్డును మన రాష్ట్రం అందుకుంది. అదేవిధంగా, మన రాష్ట్రానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులు గౌరవనీయులైన ప్రధానమంత్రిగారి నుండి ఉత్తమ గృహ నిర్మాణ అవార్డును అందుకున్నారు
- మైక్రోసాఫ్ట్, జిందాల్, రిలయన్స్, అదానీ, లారస్ సింథసిస్, TCS, Infosys, Hero Motocorp,Yokohama,Grasim Industries, Greenko Energy వంటి అనేక దిగ్గజ పరిశ్రమలు గత 4సంవత్సరాలలో మన రాష్ట్రంలో గణనీయంగా పెట్టుబడులు పెట్టాయి.
- మన రాష్ట్రం 2022 సంవత్సరానికి గాను, అత్యంత ప్రసిద్ధ పర్యాటక ప్రదేశాల జాబితాలో 3వస్థానాన్ని పొందింది.
- విశాఖ పట్టణంలోని రుషికొండ బీచ్ అత్యంత పర్యావరణ అనుకూలమైన బీచ్‌గా 'బ్లూ ఫ్లాగ్' లేబుల్‌ను పొందింది.
- 2023 సంవత్సరానికిగాను ఉత్తమ పర్యాటక గ్రామంగా **లేపాక్షి గ్రామం** కేంద్ర ప్రభుత్వ అవార్డు పొందింది.

- మన రాష్ట్రం క్లీన్ మరియు గ్రీన్ పునరుత్పాదక ఇంధనం ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను ప్రోతహించడం, పునరుత్పాదక విద్యుత్ కొనుగోలు బాధ్యతలను నెరవేర్చటం, ఇంధనం మరియు మౌలిక సదుపాయాల వినియోగం అనే మూడు అంశాలకుగాను, మన రాష్ట్రం **15వ ఎనర్షియా అవార్డు-2023** క్రింద మూడు అవార్డులను అందుకుంది.
- పాలసముద్రంలో అత్యాధునిక వసతులతో నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ (NACIN)కి ప్రాంగణాన్ని స్థాపించడంలో మా ప్రభుత్వం మద్దతును ఇచ్చింది. 500ఎకరాల విస్తీర్ణంలో, ఈ ప్రధాన కార్యాలయంలో కేంద్ర, రాష్ట్ర మరియు భాగస్వామ్య దేశాలలోని రెవెన్యూ సర్వీస్ ఆఫీసర్‌ల సామర్థ్య పెంపుకై శిక్షణను అందించటం జరుగుతుంది.
- గ్రామ పంచాయతీలలో థీమాటిక్ అప్రోచెస్-హెల్తీ విలేజ్ ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణ కోసం పంచాయితీరాజ్ మంత్రిత్వశాఖ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 2024 జనవరిలో 3 రోజుల జాతీయ శిక్షణా శిబిరాలను తిరుపతిలో నిర్వహించింది.
- 2023 ఫిబ్రవరిలో తిరుపతిలో ఇండియా ఎలక్ట్రానిక్స్ అండ్ సెమీకండక్టర్ అసోసియేషన్ భాగస్వామ్యంతో డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ మరియు సెమీకండక్టర్ ఇన్నోవేషన్ సమావేశాలను నిర్వహించటం జరిగింది.

కేంద్ర రాష్ట్ర సంబంధాలు-విభజన సమస్యల పరిష్కారం

అధ్యక్షా, గత ప్రభుత్వం సంకీర్ణ ప్రభుత్వం. కానీ, సాధించినదేమీ లేదు. మా ప్రభుత్వం రాష్ట్రపరిస్థితిని అంచనా వేస్తూ సిస్టమాటిక్‌గా, చిత్తశుద్ధితో కేంద్రానికి ఎప్పటికప్పుడు అన్ని విషయాలపై రెప్రజెంట్ చేస్తూ సాధించుకున్న అంశాలను నేను ప్రస్తావిస్తాను.

146. 2014 సంవత్సరంలో మన రాష్ట్రం విపత్కర పరిస్థితులను చవిచూసింది. అయితే, గత ప్రభుత్వం అవసరమైన సమయంలో సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించడానికి, అదేవిధంగా రాష్ట్రానికి సంబంధించిన హక్కులు పొందేందుకు ఎటువంటి ముఖ్యమైన చర్యలు తీసుకోలేదు. రాష్ట్ర విభజన తరవాత అపరిష్కృతంగా ఉన్న ఎన్నో సమస్యలు వారసత్వంగా రావడం మరియు పొరుగు రాష్ట్రంతో ఉన్న విభేదాల వలన మేము మన రాష్ట్ర ప్రజల హక్కుల కోసం అవిశ్రాంతంగా పోరాడవలసి వచ్చింది. 2014-15 రెవెన్యూ లోటు గ్రాంటు క్రింద ₹10,460కోట్లను కేంద్ర ప్రభుత్వం నుండి విడుదల చేయించడంలో విజయం సాధించాం. కేంద్ర ప్రభుత్వం ద్వారా తెలంగాణ రాష్ట్రం నుండి మన రాష్ట్రానికి ₹6,756 కోట్ల విద్యుత్ బకాయిలు చెల్లించాలని ఆదేశాలు జారీ అయ్యేలా కృషి చేశాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థకు సంబంధించి మన రాష్ట్రం మరియు తెలంగాణ రాష్ట్రాల మధ్య అపరిష్కృతంగా

ఉన్న సమస్యలను పరిష్కరించడం జరిగింది. వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి రావలసిన ₹1,050 కోట్లు గ్రాంటును రాబట్టగలిగాం. 15వ ఆర్థిక సంఘంను ఒప్పించడం ద్వారా ₹30,497 కోట్ల గరిష్ట రెవెన్యూ లోటు గ్రాంటును సాధించుకోగలిగాం. అంతేకాకుండా, మా అలుపెరగని పోరాటం ద్వారా, పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనాలను కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. మన కృషి మరియు కేంద్ర ప్రభుత్వ సహకారంతో మిగిలిన ఇతర సమస్యలకు కూడా త్వరలో పరిష్కారం లభించబోతోంది.

2024-25కి కేటాయింపులు

ఖాతాలు 2022-23

147. ఆంధ్రప్రదేశ్ అకౌంటెంట్ జనరల్ ఖరారు చేసిన ఫైనాన్స్ ఖాతాలు రెవెన్యూ లోటు ₹44,487.49కోట్లు మరియు ద్రవ్య లోటు ₹52,508.34కోట్లు, ఇది ఆర్థిక సంవత్సరానికి 2022-23కి GSDPలో వరుసగా 3.30శాతం మరియు 3.98శాతం.

సవరించిన అంచనాలు 2023-24

148. 2023-24 ఆర్థిక సంవత్సరం కోసం రెవెన్యూ వ్యయం కోసం సవరించిన అంచనా ₹2,28,237.77కోట్లు అయితే మూలధన వ్యయం కోసం ఇది ₹27,308.12కోట్లు. 2023-24లో రెవెన్యూ లోటు దాదాపు ₹31,534.94కోట్లు అదే కాలానికి ద్రవ్య లోటు దాదాపు ₹60,153.59కోట్లు, ఇది GSDPలో వరుసగా 2.19శాతం మరియు 4.18శాతం.

2024-25 బడ్జెట్ అంచనాలు

149. 2024-25 ఆర్థిక సంవత్సరానికి, నేను ₹2,86,389.27కోట్లు, ఆదాయ వ్యయం అంచనా ₹2,30,110.41కోట్లు మరియు మూలధన వ్యయం ₹30,530.18కోట్లు. అంచనా రెవెన్యూ లోటు దాదాపు ₹24,758.22కోట్లు మరియు ద్రవ్య లోటు సుమారు ₹55,817.50కోట్లు. ద్రవ్య లోటు GSDPలో దాదాపు 3.51శాతం ఉంటుంది, అయితే రెవెన్యూ లోటు GSDPలో దాదాపు 1.56శాతం ఉంటుంది.

ముగింపు

అబ్రహం లింకన్‌గారి మాటలలో.....

"భవిష్యత్తును అంచనా వెయ్యడానికి అత్యంత నమ్మదగిన మార్గం,
ఆ భవిష్యత్తుని సృష్టించడం"

150. మన గౌరవ ముఖ్యమంత్రిగారి తిరుగులేని నాయకత్వంలో, ఈ ఐదేళ్ళలో మా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ-ఆధారిత పాలన వలన మన రాష్ట్రంలో అర్థికాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, శ్రేయో రాజ్య స్థాపన జరిగింది. విభిన్న కార్యక్రమాలు, స్ఫూర్తిదాయక పథకాలు మరియు విస్తృత విధివిధానాలు సమ్మిళితమై మన రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తును స్వయంగా ఎవరికి వారే లిఖించుకునే విధంగా స్వయం సాధికారత పొందే దిశలో వారిని నడిపిస్తున్నాయి. మన ముందున్నది మన రాష్ట్రం యొక్క ధృడమైన, ఉజ్వల భవిష్యత్తు.

ఈ సందర్భంగా స్వామి వివేకానంద స్ఫూర్తిదాయకమైన మాటలను గుర్తు చేస్తున్నాం...

"మనం ప్రస్తుతం ఉన్న స్థితికి మనమే బాధ్యులం.
మనం భవిష్యత్తులో ఎలా ఉండాలి అనుకుంటున్నామో,
అది నిర్ణయించే శక్తి మన చేతుల్లోనే ఉంది.
మనం ఇప్పుడు ఉన్న స్థితి గత చర్యల ఫలితం అయితే,
భవిష్యత్తులో మనం ఉండబోయేది
మన ప్రస్తుత చర్యల మీద ఆధారపడి ఉంటుంది.
కాబట్టి మనం ఎలా వ్యవహరించాలో తెలుసుకోవాలి"

ఈ మాటలతో, బడ్జెట్‌ను గౌరవ సభ ఆమోదం కోసం నేను సమర్పిస్తున్నాను.

జై ఆంధ్రప్రదేశ్
జై హింద్

MR.SPEAKER: The House is adjourned to meet again at 9.00AM on Thursday.

(The House then adjourned at 01.05PM to meet again at 9.00 a.m. on Thursday, the 8th February, 2024)

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”